ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY





తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కాస్త వాలికి మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674



ఆదివారం, 22 నవంబర్ 2026 | Sunday 22 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 211 | Vol.No 28 Issue No .211 | Hyderabad | www.visionandhra.in




## కాళోజీ కళాక్షేత్రం కళాకారులదే

### ప్రభుత్వ ఆఫీసులకు నో ఎంట్రీ!

- కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కాళోజీ కళాక్షేత్రం అంటూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం
- హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కు ఫోన్ చేసి మరీ చెప్పిన ముఖ్యమంత్రి
- కాళోజీ ఫౌండేషన్‌తో చర్చించి కార్యక్రమాల క్యాలెండర్ ఖరారు చేయాలని సూచన - కళాకారుల్లో హర్షం

*ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరు మీద నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ కళాక్షేత్రాన్ని కేవలం కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను ఆదేశించారు.*

**తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:**

కాళోజీ కళాక్షేత్రంలోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తున్నారనే వార్తలు వచ్చిన నేపథ్యంలో సీఎం వెంటనే స్పందించారు. కళాక్షేత్రంలోకి ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని తరలించవద్దని, ఆ భవనం దాని కోసం నిర్మించింది కాదని స్పష్టం చేశారు.

**ఏం జరిగింది? ఎందుకు సీఎం స్పందించాల్సి వచ్చింది?**

హనుమకొండలో ప్రజా కవి కాళోజీ స్మారకార్థం అత్యాధునిక సౌకర్యాలతో కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించారు. కళాకారులు, సాహిత్యవేత్తలు, సాంస్కృతిక కార్యకర్తలు తమ ప్రదర్శనలు, సమావేశాలు, సాహిత్య గోష్ఠులు, నాటకాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇది ఒక గొప్ప వేదికగా ఉండాలని దీనిని నిర్మించారు. అయితే ఇటీవల కాళోజీ కళాక్షేత్ర భవనంలోకి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు వచ్చాయి. దీనిపై కళాకారులు, సాహిత్య ప్రేమికులు, కాళోజీ అభిమానులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కళాక్షేత్రం ఉద్దేశ్యం దెబ్బతింటుందని, కళాకారులకు వేదిక లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి రావడంతో ఆయన వెంటనే హనుమకొండ కలెక్టర్‌కు ఆదేశాలు

02



## రేవంత్ సీఎం కుర్చీకి ఎసరు?

## కాంగ్రెస్‌లో భారీ కుదుపు

**ఖమ్మం + వరంగల్ + నల్గొండ = రేవంత్‌కు ముప్పు?**

**తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఒక్కటే చర్చ. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి ఎసరు వచ్చిందా? సొంత పార్టీలోనే ఆయనపై అసమ్మతి స్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయా? కాంగ్రెస్‌లో ఏదో పెద్ద కుదుపు జరగబోతోందా? గత కొన్ని రోజులుగా గాంధీ భవన్ వర్గాల్లో, ఢిల్లీ అధిష్టానం దగ్గర జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. ఏదో పెద్దదే జరగబోతోందనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలు ఒక్కటైతే సీఎం మార్పు తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.**

- 30 మంది ఎమ్మెల్యేలు కలిస్తే చాలు.. సీఎం మారిపోతారా?
- 20 మంది ఎమ్మెల్యేల మద్దతుతో పొంగులేటి
- తెరవెనుక సీక్రెట్ మీటింగ్‌లు
- కర్ణాటక ఫార్ములా తెలంగాణలో రిపీట్ అవుతుందా?

**తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:**

**సొంత పార్టీలోనే రేవంత్‌పై అసమ్మతి - ఎందుకు?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటింది. మొదట్లో రేవంత్ రెడ్డి దూకుడు, నిర్ణయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కానీ ఇప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేల్లోనే ఆయనపై అసంతృప్తి పెరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రధాన కారణాలు ఇవేనని చెబుతున్నారు.**

నిధులు ఇవ్వట్లేదు:లి తమ నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు ఇవ్వట్లేదని చాలా మంది ఎమ్మెల్యేలు వాపోతున్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలు చెబితే పట్టించుకోవడం లేదని, పైళ్లు ముందుకు కదలడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినప్పుడు తాము సమాధానం చెప్పుకోలేకపోతున్నామని ఎమ్మెల్యేలు అధిష్టానానికి చెబుతున్నట్లు సమాచారం. మంత్రి పదవులు లేవు: మంత్రి పదవి ఆశించి, రాకపోవడంతో చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తమకు మంత్రి పదవి ఇవ్వకుండా రేవంత్ తనకు నచ్చిన వారికే పెద్ద పదవులు ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**పొంగులేటి చుట్టూ 20 మంది ఎమ్మెల్యేలు?**

ఈ అసమ్మతి మొత్తానికి కేంద్రబిందువుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో 20 మంది ఎమ్మెల్యేల మద్దతును పొంగులేటి కూడగట్టుకున్నారని పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో పొంగులేటికి ఉన్న పట్టు అందరికీ తెలిసిందే. వరంగల్‌లో కూడా ఆయనకు అనుకూలంగా ఉన్న ఎమ్మెల్యేలు చాలా మందే ఉన్నారని చెబుతున్నారు. ఈ రెండు జిల్లాల ఎమ్మెల్యేలు కలిస్తేనే 20 సంఖ్య దాటుతుందని లెక్కలు వేస్తున్నారు. ఇక నల్గొండలో చక్రం తిప్పగలిగితే ఆట మొత్తం మారిపోతుందని అంటున్నారు. నల్గొండ జిల్లాలో

02

## పాతబస్తీలో డ్రగ్స్ దందాకు చెక్ పెట్టేసిన సీపీ!

- పురానీ హవేలీలో మహేష్ భగవత్ మాస్ వార్నింగ్
- "ఫిర్యాదు చేస్తే మీ పేరు బయటకు రాదు
- 112కు ఫోన్ చేయండి చాలు"
- సాక్షులకు రక్షణ, రౌడీలకు ఉచ్చు
- పాతబస్తీపై పోలీసుల స్పెషల్ ఫోకస్



**తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:**

పాతబస్తీ అంటేనే భయం.. పాతబస్తీ అంటేనే గొడవలు.. అనే పాత అపోహను పక్కన పెట్టండి. అసలు సమస్య ఇప్పుడు వేరే ఉందని హైదరాబాద్ సీపీ మహేష్ భగవత్ సూటిగా చెప్పేశారు. హత్యలు కాదు.. డ్రగ్స్, మొబైల్ స్నాచింగ్‌లే ఇప్పుడు పాతబస్తీకి పెద్ద తలనొప్పిగా మారాయని ఆయన కుండబద్దలు కొట్టారు. శనివారం పురానీ హవేలీలో జరిగిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. పాతబస్తీలో శాంతిభద్రతలపై స్పష్టమైన చిత్రాన్ని ప్రజల ముందు ఉంచారు. మాటల్లో మృదుత్వం ఉంది.. కానీ హెచ్చరికలో మాత్రం కఠినత్వం కనిపించింది. "డ్రగ్స్‌పై ఇక ఉపేక్ష లేదు.. స్నాచర్లను వదిలేది లేదు.. రౌడీలను కదలనివ్వం" అని ఆయన తేల్చి చెప్పారు.

06


**ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు**

**కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందన్న కేటీఆర్**

**తెలంగాణలో గ్రామ పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గాయని విమర్శ**

హైదరాబాద్ నవంబర్ 21 : కేసీఆర్ హయాంలో అభివృద్ధి బాటలో సాగిన తెలంగాణ గ్రామాలు,

02




## ఆంధ్ర జలదోపిడీపై బీజేపీ సైలెంట్!


### - తెలంగాణ నీళ్లు దోచుకుంటుంటే ఎందుకు మాట్లాడట్లేదు?

**తెలంగాణ నీళ్లను ఆంధ్ర దోచుకుంటుంటే.. తెలంగాణ బీజేపీ ఎందుకు మౌనంగా ఉంది? నాగార్జునసాగర్‌లో ఆంధ్ర ప్రభుత్వం జలదోపిడీ చేస్తుంటే.. పేరుకే 8 మంది ఎంపీలు ఉన్న తెలంగాణ బీజేపీ ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడట్లేదు? ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్. కృష్ణా, గోదావరి నీళ్ల వాటాల్లో ఏనాడు ఆంధ్ర ప్రభుత్వ దౌర్జన్యాలపై తెలంగాణ బీజేపీ నోరు మెదపలేదని, చంద్రబాబు, మోదీ డైరెక్షన్‌లోనే తెలంగాణ బీజేపీ నడుస్తోందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

- చంద్రబాబు, మోదీ డైరెక్షన్‌లో నడుస్తున్న తెలంగాణ బీజేపీ?
- నాగార్జునసాగర్‌లో దోపిడీ జరుగుతున్నా నోరు మెదపని 8 మంది ఎంపీలు
- సెటిలర్ల ఓట్ల కోసం తెలంగాణకు నమ్మకద్రోహమా?

**తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:**

నాగార్జునసాగర్‌లో ఏం జరుగుతోంది? నాగార్జునసాగర్‌లో ఆంధ్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన నీళ్లను దోచుకుంటోందని, తెలంగాణ వాటాను కూడా ఆంధ్రకు తరలిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. కృష్ణా నదిపై ఉన్న సాగర్‌లో




తెలంగాణ హక్కులను కాలరాసి, ఆంధ్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా నీళ్లు వదులుకుంటోందని తెలంగాణ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌నినో కరువుతో ఇప్పటికే తెలంగాణ రైతులు అల్లాడుతున్నారు. వానలు లేక, భూగర్భ జలాలు అడుగంటి, పంటలు ఎండిపోతున్న పరిస్థితిలో తెలంగాణ నీళ్లను ఆంధ్ర దోచుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకోవాల్సిన బీజేపీ మాత్రం చోద్యం చూస్తోందని విమర్శలు వస్తున్నాయి.

**కేటీఆర్ వ్యాఖ్యలపై కూడా సైలెంట్!**

ఆంధ్ర జలదోపిడీకి మోదీ ప్రభుత్వం సహకరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో పెద్ద దుమారం రేపాయి.

02



## మోగిన పెళ్లి బాజాలు..

### కళకళలాడుతున్న తెలుగు రాష్ట్రాలు!

- డిసెంబర్ 15 లోపు 11 రోజులు శుభ ముహూర్తాలు
- దేశవ్యాప్తంగా 52 లక్షల పెళ్లిళ్లు, రూ.7.5 లక్షల కోట్ల భారీ వ్యాపారం
- ఫంక్షన్ హాళ్లు ఫుల్, బంగారం షాపుల్లో క్యూ!

**తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:**

ఎట్టకేలకు ఎదురుచూపులు ఫలించాయి. నెలల తరబడి ముహూర్తాలు లేక ఆగిపోయిన పెళ్లిళ్లకు ఇక తెర లేచింది. నేటి శనివారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. వీధి వీధినా మండపాలు, ఇంటింటా పసుపు కుంకుమల సందడి, బంధువుల రాకపోకలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కళకళలాడబోతున్నాయి.
కొంతకాలంగా శుభ ముహూర్తాలు లేకపోవడంతో ఎంతో మంది జంటలు పెళ్లి కోసం ఎదురుచూశారు. తల్లిదండ్రులు క్యాలెండర్లు చూస్తూ, పంతుళ్లను అడుగుతూ, ఫంక్షన్ .

02

## వైసీపీ కుట్రలను తిప్పికొట్టిన ఓటర్లకు హ్యాట్సాఫ్..



- ముగ్గురు నేతలు అలగడం నాకు నచ్చలేదు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలిచారన్న సీఎం చంద్రబాబు
- జిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్ సాధించినట్లు వెల్లడి
- సామాన్య కార్యకర్తలు మరియు మహిళలకు పదవుల్లో అధిక ప్రాధాన్యం
- వైసీపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారన్న ముఖ్యమంత్రి
- ప్రజాప్రతినిధుల పనితీరు ఆధారంగా తగిన చర్యలు ఉంటాయని స్పష్టీకరణ

అమరావతి నవంబర్ 21 : స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ పన్నిన

02

## పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు..

**రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ స్పందన**

**పార్టీలో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైందంటూ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య**

హైదరాబాద్ నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు

02

## పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు..

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఇటీవల సొంత పార్టీపై చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీ లైన్ దాటి మాట్లాడే నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. “కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైంది. పార్టీ లైన్ దాటి మాట్లాడే వారిపై క్రమశిక్షణ చర్యల గురించి ఏఐసీసీ చూసుకుంటుంది. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోంది” అని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ బలంగా ఉందంటూ చేసిన వ్యాఖ్యలు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ స్థిరత్వం, పనితీరుపై మాట్లాడిన అంశాలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో పీసీసీ చీఫ్ ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన గత ఉదంతాన్ని గుర్తుచేశారు. “గతంలో కొండా సురేఖ విషయంలోనూ మొదటిసారే చర్యలు తీసుకోలేదు. పలుమార్లు హెచ్చరించాం. తీరు మారకపోవడంతోనే చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. క్రమశిక్షణ ముందు అందరూ సమానమే. దేనికైనా సరైన సమయం ఉంటుంది” అని స్పష్టం చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని, ఎవరైనా పరిధి దాటి ప్రవర్తిస్తే అధిష్ఠానం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గిపోయాయని పేర్కొంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన ‘ఫైనాన్సెస్ ఆఫ్ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్’ నివేదికను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఈ వివరాలను వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు సగటున ఒక్కొక్కటి రూ. 16.59 లక్షలు ఖర్చు చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 2024-25 నాటికి ఆ మొత్తం రూ. 6.24 లక్షలకు పడిపోయిందని ఆయన తెలిపారు. ప్రజలు కట్టిన పన్నులు, ప్రభుత్వం తెస్తున్న అప్పులు అభివృద్ధి పనులకు చేరడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో పల్లె నుంచి పట్నం వరకు ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదని, జరుగుతున్నదంతా విధ్వంసమేనని కేటీఆర్ పేర్కొన్నారు.

# వైసీపీ కుట్రలను తిప్పికొట్టిన ఓటర్లకు హ్యాట్సాఫ్..

కుట్రలు, కుతంత్రాలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టిన రాష్ట్ర ఓటర్లకు హ్యాట్సాఫ్ చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందని స్పష్టం చేశారు. ఎన్నికలు జరగకుండా ఆపేందుకు కోర్టుల్లో 63 పిటిషన్లు వేసి, బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట అడ్డంకులు సృష్టించారని, హింసకు పాల్పడుతూ ఎదురు ఫిర్యాదులు చేసిన వైసీపీ డ్రామాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదని సీఎం మండిపడ్డారు.

**ముగ్గురు టీడీపీ నేతలు అలిగారు.. అలా అలగడం నాకు నచ్చలేదు!**

రాజకీయాల్లో డబ్బిస్తే ఓటేస్తారనే భావన పోయిందని, ఇటీవల ఒక ఓటరు అభ్యర్థి ఇచ్చిన డబ్బును ఏకంగా బ్యాలెట్ బాక్సులోనే వేసి తిరస్కరించడం ప్రజల చైతన్యానికి నిదర్శనమని చంద్రబాబు కొనియాడారు. ఇదే సమయంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల పనితీరుపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు ఎమ్మెల్యేల పనితీరు పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉందని, అలాంటి వారు వెంటనే తమ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. టికెట్ల సర్దుబాటు సమయంలో టీడీపీలోని ముగ్గురు నేతలు అలిగారని, ఇంత శ్రమించి పనిచేస్తుంటే అలా అలగడం తనకు ఏమాత్రం నచ్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లాంటి ప్రాంతాల్లో ఆశించిన ఫలితాలు రాలేదని, అక్కడ జరుగుతున్న బలవంతపు మతమార్పిడులు, ఇతర అంశాలపై క్షేత్రస్థాయి సమీక్ష జరుపుతామన్నారు. వచ్చే పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారని సీఎం గుర్తుచేశారు. ప్రజలు ఇచ్చిన ఈ ఘనమైన తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా మరింత అంకితభావంతో ముందుకు సాగుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కూటమికి తిరుగులేని ప్రజాదరణ**

**- ట్రిపుల్ ఇంజిన్ సర్కార్**

ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా ప్రజల తీర్పు కూటమికే అనుకూలంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక పోరులో కూటమి అపూర్వ విజయం సాధించిందని గణాంకాలతో వివరించారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో 96.42 శాతం స్ట్రయిక్ రేట్, మండల పరిషత్‌లలో 93.15 శాతం, మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం స్ట్రయిక్ రేట్‌ను కూటమి దక్కించుకుందని వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 39.81 శాతంగా ఉన్న వైసీపీ ఓటు బ్యాంకు, ప్రస్తుత స్థానిక ఎన్నికల్లో 33.56 శాతానికి పడిపోయిందని, ఏకంగా 6.25 శాతం ఓట్లు ఆ పార్టీకి తగ్గాయని తెలిపారు. కూటమికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆదరణ మరింత పెరిగిందని, ఈ ఘనవిజయంతో రాష్ట్రంలో ‘ట్రిపుల్ ఇంజిన్ సర్కార్’ ఏర్పాటైందని సీఎం పేర్కొన్నారు.

**సామాన్య కార్యకర్తలు, విద్యావంతులకే జెడ్పీ పీఠాలు**

రాజకీయాల్లో కుటుంబ పాలన, ధన ప్రభావానికి తావులేకుండా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలను, విద్యావంతులను ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టామని సీఎం వివరించారు. జనాభా దామాషా పద్ధతిన అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో సమన్యాయం కల్పించామన్నారు. కర్నూలు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా 25 ఏళ్లకే ఎంబీబీఎస్ పూర్తి చేసిన షేక్ షాదికను, గంపలగూడెం జెడ్పీటీసీగా ఎంటెక్ చదివిన ఎస్సీ యువతి కోట పుల్లమ్మను గెలిపించుకున్నామని చెప్పారు. మొత్తం 22 జెడ్పీ చైర్‌పర్సన్ స్థానాల్లో 12 మహిళలకే ఇచ్చామని, వీరిలో 14 మంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని తెలిపారు. అలాగే 20 జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ స్థానాల్లో 11 మహిళలకు కేటాయించగా అందులో 17 మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లేనని వివరించారు. పల్నాడు జెడ్పీ చైర్‌పర్సన్‌గా యాదవ వర్గానికి చెందిన సామాన్య కార్యకర్త పుచ్చకాయల రమాదేవి, తూర్పుగోదావరిలో శెట్టిబలిజ వర్గానికి చెందిన కాడ పద్మ, కడప జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా ముస్లిం మహిళ హబీబున్నీసా, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జి కొక్కిలిగడ్డ ప్రభాకర్ రావు, నంద్యాల జెడ్పీ చైర్మన్‌గా క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్ బురహానుద్దీన్, పశ్చిమ గోదావరి వైస్ చైర్మన్‌గా బూత్ కన్వీనర్ నాగేశ్వరరావు, అన్నమయ్య జిల్లాలో బోయ సామాజిక వర్గానికి చెందిన తలారి శరణ్యలకు అవకాశం ఇచ్చి ‘కార్యకర్తే అధినేత’ అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపించామని చంద్రబాబు పేర్కొన్నారు.

**సంక్షేమం, అభివృద్ధికి ప్రజల ఆమోదం**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని సీఎం తెలిపారు. తీవ్ర ఎల్‌నినో ప్రభావం, వరుసగా రెండు తుఫాన్లు రాష్ట్రాన్ని తాకిన సమయంలో తమ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించి ఆదుకుందన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలను రూ.1.30 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, ప్రజలపై రూ.32 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో కరెంటు ఛార్జీలు పైసా కూడా పెంచలేదని స్పష్టం చేశారు. పోలవరం ద్వారా గోదావరి జలాలను విశాఖపట్నం, కృష్ణా డెల్టాకు తరలించే దిశగా పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.

# మోగిన పెళ్లి బాజాలు..



హాళ్లు బుక్ చేసుకోవడానికి తిప్పలు పడ్డారు. ఇప్పుడు ఆ నిరీక్షణకు తెరపడింది. పండితులు ప్రకటించిన ముహూర్తాలతో తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ అధికారికంగా మొదలైంది.

***ఏయే రోజులు పెళ్లిళ్లకు మంచి రోజులు?***

పండితుల ప్రకారం.. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు పెళ్లిళ్లకు అనుకూలమైన 11 రోజులు ఉన్నాయి. అందులోనూ నవంబర్ 21, 24, 25, 26 తేదీలు పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, వ్యాపార ప్రారంభోత్సవాలకు అత్యంత శుభప్రదమైనవిగా చెబుతున్నారు. ఆ తర్వాత డిసెంబర్ 2 నుంచి 6 వరకు వరుసగా ఐదు రోజులు మంచి ముహూర్తాలు ఉన్నాయి. మళ్లీ డిసెంబర్ 11, 12 తేదీల్లోనూ పెళ్లిళ్లకు శుభ ముహూర్తాలు ఉన్నాయి. అంటే దాదాపు మూడు వారాల పాటు తెలుగు రాష్ట్రాల్లో ప్రతి రోజూ ఎక్కడో ఒక చోట పెళ్లి బాజాలు మోగుతూనే ఉంటాయి. పెళ్లి చేసుకోవాలనుకునే జంటలకు ఇది నిజంగా కలిసి వచ్చే సీజన్. ఎందుకంటే డిసెంబర్ 16 నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుంది. ధనుర్మాసం మొదలైతే సంక్రాంతి వరకు వివాహాలకు విరామం ఏర్పడుతుంది. మళ్లీ మాఘమాసం వరకు పెద్దగా ముహూర్తాలు ఉండవు. అందుకే ఈలోపే పెళ్లి చేసుకోవాలని చాలా కుటుంబాలు ముందు నుంచే ప్లాన్ చేసుకున్నాయి.

***దేశవ్యాప్తంగా 52 లక్షల పెళ్లిళ్లు!***

ఇది కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితమైన సందడి కాదు. దేశవ్యాప్తంగా ఈ సీజన్‌లో ఏకంగా 52 లక్షల వివాహాలు జరగనున్నాయని అంచనా. కేవలం 25 రోజుల వ్యవధిలోనే ఇన్ని లక్షల పెళ్లిళ్లు జరగడం అంటే మామూలు విషయం కాదు. వీటి ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో ఏకంగా రూ. 7.5 లక్షల కోట్ల విలువైన వ్యాపార లావాదేవీలు నమోదవుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ – సీఏఐటీ అంచనా వేసింది. పెళ్లిళ్ల సీజన్ అంటే కేవలం రెండు కుటుంబాలు కలవడం మాత్రమే కాదు, కోట్లాది మందికి ఉపాధి కల్పించే భారీ ఆర్థిక వ్యవస్థ అని సీఏఐటీ చెబుతోంది.

**పెళ్లి అంటేనే పెద్ద ఎకానమీ**

ఒకప్పుడు పెళ్లి అంటే కేవలం శుభకార్యం. ఇప్పుడు పెళ్లి అంటే ఒక పరిశ్రమ. బట్టలు, బంగారం, క్యాటరింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డెకరేషన్, ఫంక్షన్ హాళ్లు, వాహనాలు, బ్యూటీ పార్లర్లు, మేకప్ ఆర్టిస్టులు, మెహందీ, పూలు, పండ్లు, మిఠాయిలు.. ఇలా చెప్పుకుంటూ పోతే పందలాది రంగాలకు పెళ్లి సీజన్ జీవనాధారం. రిటైల్, తయారీ, ఆతిథ్యం, రవాణా రంగాలకు ఈ సీజన్‌లో మంచి ఆదాయం రానుంది. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల కళాకారులు, సేవా రంగాలకు ఈ పెళ్లిళ్ల సీజన్ పెద్ద అండగా నిలుస్తుంది. చేనేత చీరలు నేసే చేతివృత్తుల కార్మికుల నుంచి మొదలుకొని పెద్ద హోటళ్ల వరకు అందరికీ ఈ సీజన్ కలిసి వస్తుంది.

***తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉంది?***

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, గుంటూరు, కరీంనగర్, రాజమండ్రి.. ఇలా ప్రతి పెద్ద నగరంలోనూ ఫంక్షన్ హాళ్లు ఇప్పటికే ఫుల్ బుక్ అయిపోయాయి. మంచి ముహూర్తం ఉన్న రోజున హాల్ దొరకడం అంటే గగనమైపోయింది. కొందరు నెలల ముందే అడ్వాన్స్ ఇచ్చి బుక్ చేసుకున్నారు. బంగారం షాపుల్లో కూడా రద్దీ మామూలుగా లేదు. పెళ్లి కోసం బంగారం కొనాలనుకునే వారితో షాపులన్నీ కిటకిటలాడుతున్నాయి. బట్టల షాపులు, బ్యూటీ పార్లర్లు, ఫోటోగ్రాఫర్లు అందరూ ఫుల్ బిజీ అయిపోయారు. పెళ్లి ఫోటోగ్రఫీ కోసం డ్రోన్ కెమెరాలు, ప్రీ వెడ్డింగ్ షూట్లు, సినిమాటిక్ వీడియోలు అంటూ యువత కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతోంది.

***యువతలో కొత్త ట్రెండ్***

ఇప్పటి పెళ్లిళ్లు కేవలం సంప్రదాయానికి మాత్రమే పరిమితం కావడం లేదు. సంగీత్, హల్దీ, మెహందీ, కాక్‌టెయిల్ పార్టీ.. ఇలా ఉత్తర భారతదేశ సంప్రదాయాలు కూడా తెలుగు పెళ్లిళ్లలో భాగమైపోయాయి. పెళ్లికి ముందే ప్రీ వెడ్డింగ్ షూట్, డెస్టినేషన్ వెడ్డింగ్ అంటూ కొత్తగా పెళ్లి చేసుకునే జంటలు సందడి చేస్తున్నాయి. అయితే ఎన్ని కొత్త ట్రెండ్లు వచ్చినా తెలుగు పెళ్లిళ్లలో పసుపు, కుంకుమ, తాళిబొట్టు, జీలకర్ర బెల్లం, సప్తపది.. వీటికి ఉన్న ప్రాధాన్యం మాత్రం తగ్గలేదు. పెద్దల ఆశీర్వాదంతో, బంధువుల సమక్షంలో జరిగే తెలుగు పెళ్లి అంటేనే ఒక పండుగ.

***వ్యాపారులకు పండగే పండగ***

పెళ్లిళ్ల సీజన్ వల్ల హోటళ్లు, లాడ్జిలు కూడా ఫుల్ అయిపోతున్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే బంధువుల కోసం రూములు బుక్ చేసుకోవడం కష్టంగా మారింది. క్యాబ్‌లు, ట్రావెల్స్, ఆర్టీసీ బస్సులు, రైళ్లు అన్నీ రద్దీగా మారనున్నాయి. క్యాటరింగ్ వ్యాపారులకు కూడా ఇది పీక్ సీజన్. ఒక్కో పెళ్లికి వందలాది మందికి భోజనాలు పెట్టాలంటే పెద్ద ఎత్తున సిబ్బంది, సామాగ్రి అవసరం. దీంతో వేలాది మందికి తాత్కాలిక ఉపాధి కూడా లభిస్తుంది.

***చివరగా..***

పెళ్లి అంటే రెండు మనసుల కలయిక మాత్రమే కాదు. రెండు కుటుంబాల కలయిక. రెండు సంస్కృతుల కలయిక. ఈ పెళ్లిళ్ల సీజన్‌లో కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్న అన్ని జంటలకు శుభాకాంక్షలు



మీర్ పేట్ హెచ్. బి కాలనీ డివిజన్ కి చెందిన బెలిదే. ఉమారాణి ని మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా కార్మిక విభాగం కార్యదర్శిగా నియమించి నియామక పత్రంను ఉప్పల్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ డి. బాలచందర్ ఉప్పల్ నియోజకవర్గం వివిధ కమిటీల పర్యవేక్షకులు శ్రీనివాస్ ముదిరాజు రైల్వే, ఎస్.ఎస్. సి. మెంబర్. ఎం.లక్ష్మణ్ గౌడ్, డి నాదం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా రాణి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు అందే శ్రీనివాస్ కి ఉప్పల్ మాజీ శాసనసభ్యులుఎన్.వి. ఎస్. ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసల బ్రహ్మచారి,, జిల్లా కౌన్సిల్ మెంబర్ తిమ్మారెడ్డి కి, ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు నా శాయశక్తుల పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అలాగే అసంఘటిత కార్మికులకు వారికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను వారికి అందేటట్లు చూస్తానని హమిచ్చారు.
కాప్రా /ఓ.యు. నవంబర్ -21(విజన్ ఆంధ్ర ప్రతినిధి )

# ఆంధ్ర జలదోపిడీపై బీజేపీ సైలెంట్!

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని, ఆంధ్రకు అనుకూలంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.
అయితే ఇంత పెద్ద ఆరోపణపై కూడా తెలంగాణ బీజేపీ నాయకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కనీసం ఖండించడం కూడా చేయలేదు. దీంతో వారి మౌనమే వారి అంగీకారమా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిజంగా తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ ఆరోపణలపై సమాధానం చెప్పాలి కదా? ఎందుకు తప్పించుకు తిరుగుతున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చంద్రబాబు ఇంటికి వెళ్లి భేటీలు - సెటిలర్ల ఓట్ల కోసమేనా?**

తెలంగాణ బీజేపీ నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లి భేటీలు పెట్టడంపై కూడా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేవలం సెటిలర్ల ఓట్లు పోతాయనే భయంతోనే వారు చంద్రబాబు దగ్గర సాగిలపడుతున్నారని, తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.
హైదరాబాద్‌లో ఉన్న సెటిలర్ల ఓట్లు తమకు కావాలనే.. తెలంగాణ నీళ్ల విషయంలో చంద్రబాబును ప్రశ్నించలేకపోతున్నారని, ఆయనకు ఎదురు చెప్పలేకపోతున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఓట్ల కోసం తెలంగాణ తల్లి నీళ్లను కూడా అమ్మేస్తారా? అని ప్రజలు నిలదీస్తున్నారు.

**ఆంధ్ర ప్రభుత్వానికి ఊడిగం - ఉమ్మడి ఆంధ్ర రోజులు గుర్తు చేస్తున్న బీజేపీ**

తెలంగాణ బీజేపీ తీరు చూస్తుంటే ఉమ్మడి ఆంధ్ర రోజులు గుర్తుకు వస్తున్నాయని చాలా మంది అంటున్నారు. అప్పుడు కూడా తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు అన్నీ ఆంధ్రకు దోచుకెళ్లేవారు. తెలంగాణ నాయకులు నోరు మెదపలేకపోయేవారు. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి వచ్చిందని, తెలంగాణ బీజేపీ ఆంధ్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తోందని విమర్శలు వస్తున్నాయి.
తెలంగాణ వచ్చి 10 ఏళ్లు దాటినా.. ఇంకా నీళ్ల కోసం తెలంగాణ పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని, అందులోనూ తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలే తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.

**పేరుకే 8 మంది ఎంపీలు - ఢిల్లీ బాసులు చెప్పిందే వేదం!**

తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నారు. వారు తలుచుకుంటే ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏపీ జలదోపిడీని అడ్డుకోవచ్చు. ప్రధాని మోదీని, కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పవచ్చు. కానీ వారు అలా చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.
ఢిల్లీ బాసులు చెప్పిందే వేదం అన్నట్లుగా వారు వ్యవహరిస్తున్నారని, సొంతగడ్డ తెలంగాణకు మాత్రం నమ్మకద్రోహం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో మాత్రం “తెలంగాణ కోసం ప్రాణం ఇస్తాం” అని చెప్పే ఎంపీలు.. నీళ్ల విషయంలో మాత్రం ఎందుకు నోరు మూసుకున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కృష్ణా, గోదావరి నీళ్లలో ఏనాడూ మాట్లాడని బీజేపీ**

కృష్ణా, గోదావరి నీళ్ల వాటాల విషయంలో ఏనాడూ ఆంధ్ర ప్రభుత్వ దౌర్జన్యాలపై తెలంగాణ బీజేపీ మాట్లాడలేదని చరిత్ర చెబుతోందని విమర్శకులు అంటున్నారు. ట్రిబ్యునల్‌లో, కేంద్రం ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించాల్సిన సమయంలో బీజేపీ నాయకులు ఎప్పుడూ ముందుకు రాలేదని, కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం అయ్యారని అంటున్నారు.
గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్నా.. కృష్ణా నీళ్ల కోసం తెలంగాణ, ఆంధ్ర కొట్టుకుంటున్నా.. కేంద్రం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని బీజేపీ ఎంపీలు ఎప్పుడైనా డిమాండ్ చేశారా? అని ప్రశ్నిస్తున్నారు.

**తెలంగాణ ప్రజలపై నిజంగా ప్రేమ ఉందా?**

ఇప్పుడు తెలంగాణ ప్రజలు బీజేపీని ఒక్కటే ప్రశ్నిస్తున్నారు. నీటి హక్కులపై ఒక్క మాట కూడా మాట్లాడని బీజేపీకి నిజంగా తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉందా? ఎన్నికలప్పుడు మాత్రం తెలంగాణ ఆత్మగౌరవం అని చెప్పి.. నీళ్ల విషయంలో మాత్రం ఆంధ్రకు సాగిలపడటం ఏంటి? తెలంగాణ రైతులకు నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే.. బీజేపీ నాయకులు చంద్రబాబు ఇంట్లో టీ తాగుతూ కూర్చోవడం ఏంటి? అని రైతు సంఘాలు మండిపడుతున్నాయి.

**బీజేపీ ఏమంటోంది?**

అయితే బీజేపీ వర్గాలు మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తున్నాయి. తాము తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నామని, నీళ్ల విషయంలో కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెబుతున్నాయి. చంద్రబాబుతో భేటీలు రాజకీయ మర్యాదలో భాగమే తప్ప.. తెలంగాణను తాకట్టు పెట్టడం కాదని అంటున్నాయి.
కానీ ఆ మాటలు చేతల్లో కనిపించడం లేదని, నాగార్జునసాగర్‌లో జరుగుతున్న దోపిడీపై ఒక్క ప్రకటన కూడా ఇవ్వకపోవడమే బీజేపీ నిజస్వరూపాన్ని బయటపెడుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి.

**ఇక ముందు ఏం జరగబోతోంది?**

నీటి విషయంలో తెలంగాణ బీజేపీ మౌనం రాబోయే ఎన్నికల్లో వారికి పెద్ద నష్టం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను బీజేపీ అర్థం చేసుకోకపోతే.. ప్రజలు వారిని నమ్మరని అంటున్నారు.
తెలంగాణ నీళ్లు.. తెలంగాణ హక్కు. దాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ పార్టీలు, నాయకులు అందరూ ఒక్కటి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. బీజేపీ కూడా ఢిల్లీ బాసుల మాట కాదు.. తెలంగాణ గడ్డ మాట వినాలని, ఆంధ్ర జలదోపిడీని అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ ఇకనైనా మౌనం వీడుతుందా? లేక చంద్రబాబు, మోదీ డైరెక్షన్‌లోనే నడుస్తూ తెలంగాణకు నమ్మకద్రోహం చేస్తూనే ఉంటుందా? అనేది రాబోయే రోజుల్లో తేలిపోతుంది.

## రేవంత్ సీఎం కుర్చీకి ఎసరు?

మరో 10 నుంచి 15 మంది ఎమ్మెల్యేలను ఒప్పించగలిగితే.. రేవంత్ సీఎం పదవికి నిజంగానే ఎసరు వస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. కనీసం 30 మంది ఎమ్మెల్యేలు కలిసి అధిష్ఠానాన్ని కలిస్తే.. సీఎం మార్పు తప్పదని, అధిష్ఠానం కూడా వారి మాటను కాదనలేదని చెబుతున్నారు.

***పొంగులేటి లేదా ఉత్తమ్ రెడ్డికి సీఎం ఛాన్స్?***

ఒకవేళ సీఎం మార్పు జరిగితే.. ఆ స్థానంలో ఎవరు వస్తారు? అనే ప్రశ్నకు ఇప్పుడు రెండు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఒకటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెండు ఉత్తమ్ కుమార్ రెడ్డి. పొంగులేటి అయితే ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లో బలమైన నేత. ఆర్థికంగా, రాజకీయంగా అధిష్ఠానంతో మంచి సంబంధాలు ఉన్న నేత. ఉత్తమ్ రెడ్డి అయితే నల్గొండలో చక్రం తిప్పగలిగే సీనియర్ నేత. నల్గొండ కాంగ్రెస్‌లో ఆయనకు ఉన్న పట్టు వేరు. నల్గొండ ఎమ్మెల్యేలు ఆయన మాటకు విలువ ఇస్తారని అంటున్నారు. నల్గొండలో పొంగులేటి – ఉత్తమ్ కలిసి పనిచేస్తే.. రేవంత్‌కు చెక్ పెట్టడం పెద్ద కష్టం కాదని పార్టీలో చర్చ జరుగుతోంది.

***బహిరంగంగా విమర్శిస్తున్న ఎమ్మెల్యేలు - రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి***

ఇప్పటికే సొంత పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి బహిరంగంగానే రేవంత్‌ను విమర్శిస్తున్నారు. నిధులు ఇవ్వట్లేదని, నియోజకవర్గాలను పట్టించుకోవట్లేదని వారు నూటిగా ప్రశ్నిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డితో 10 మంది ఎమ్మెల్యేలు సీక్రెట్ మీటింగ్‌లు పెట్టినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఆ మీటింగ్‌లో సీఎం మార్పు గురించే చర్చ జరిగిందని అంటున్నారు. నిధుల విషయంలో తమ గోడును అధిష్ఠానానికి ఎలా చేరవేయాలి, సీఎంపై ఒత్తిడి ఎలా పెంచాలి అనే దానిపై వారు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. అలాగే మంత్రి పదవి ఇవ్వట్లేదని సీఎం మార్పుకు అనుకూలంగా ఉన్న మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని చెబుతున్నారు. వారు తెరవెనుక ఉండి, సమయం క

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# అసంపూర్తి చరిత్రతో ఎ జర్నీ ఆఫ్ లవ్

ఒక వ్యక్తి ఆత్మకథ కేవలం వారి వ్యక్తిగత జ్ఞాపకాల సేకరణ కాదు. అది వారి అంతరాత్మకు అద్దం పట్టే పత్రం. కానీ, కొందరి జ్ఞాపకాలు సానుభూతి కోరుకునే నాటకాలుగా మారినప్పుడు, చరిత్ర వాటిని ప్రశ్నించక తప్పదు."భారత రాజకీయాల్లో అగ్రనాయకుల ఆత్మకథలు కేవలం వారి గతాన్ని నెమరువేసుకోవడానికి మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో కోల్పోయిన ప్రజాదరణను తిరిగి సంపాదించుకునే భావోద్వేగ అస్త్రాలుగా మారుతుంటాయి. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తాజాగా విడుదల చేసిన తన ఆత్మకథ బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్ అక్షరాలా ఇదే కోవకు చెందుతుంది. తన జీవితంలోని వ్యక్తిగత కష్టాలు, విషాదాలు, భావోద్వేగాలను ముందుపెట్టి దేశం మొత్తానికి తనను తాను ఒక నిస్సహాయ బాధితురాలిగా, త్యాగమూర్తిగా చిత్రీకరించుకునే ప్రయత్నం ఈ పుస్తకంలో అడుగడుగునా కనిపిస్తుంది. తన జీవిత ప్రయాణాన్ని భారతీయతకు ఆపాదించడం ద్వారా, సామాన్య ప్రజల కష్టాలతో తన రాజవంశపు అనుభవాలను ముడిపెట్టే ఒక కృత్రిమ ప్రయత్నం చేశారు. అయితే, క్షేత్రస్థాయి వాస్తవాల కోణంలో ఆలోచిస్తే? పూట గడవక కష్టపడే శ్రమజీవులు, నిత్యం కన్నీళ్లతో పోరాడే కోట్లాది సామాన్య కుటుంబాల జీవితాలకు, ఢిల్లీ అధికార కోటల్లో సర్వసౌకర్యాల మధ్య సాగిన గాంధీ కుటుంబపు ప్రయాణానికి అసలు పొంతన ఎక్కడుంది? ప్రతి కుటుంబం ఎదుర్కొనే సాధారణ కష్టాలను, త్యాగాలను తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ,అలాంటి కష్టాలు తాను పడినట్లుగాచెప్పుకుని మరోసారి సింపతీ కార్డ్ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్న ఇక్కడ బలంగా ఉదయిస్తోంది. దశాబ్దాల పాటు దేశాన్ని, పార్టీని తమ గుప్పిట్లో పెట్టుకుని శాసించిన నాయకత్వం, నేడు రాజకీయంగా ఉనికి కోల్పోతున్న తరుణంలో ప్రజల సానుభూతిని ఓట్లుగా మలుచుకునేందుకే ఈ భావోద్వేగ నాటకానికి తెరలేపిందని చెప్పక తప్పదు. అంతకుమించి, ఈ 544 పేజీల పుస్తకం ద్వారా సోనియా గాంధీ కేవలం తన వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకోవడమే కాకుండా,కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మాయని మచ్చలుగా మిగిలిపోయిన నిరంకుశ విధానాలను, అప్రజాస్వామిక కుటుంబ పాలనను,ప్రజాబలం లేని హైకమాండ్ సంస్కృతి ని సమర్థించుకునే ఒక విఫలయత్నం చేశారు. నాటి ఎమర్జెన్సీ వంటి చీకటి అధ్యాయాలను సైతం తప్పిదం అంటూనే ఇందిరా గాంధీని ప్రజాస్వామ్యవాదిగా వెనకేసుకురావడం, దశాబ్ద కాలం పాటు రాజ్యాంగేతర శక్తిగా తాను నడిపిన పాలనను గొప్ప సమన్వయంగా చిత్రీకరించుకోవడం ఇందుకు నిదర్శనం. చరిత్ర చేసిన తప్పులకు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి, భావోద్వేగాల ముసుగులో ఆ నిరంకుశ పోకడలకు పవిత్రత ఆపాదించాలని చూడటం నేటి చైతన్యవంతమైన భారతీయ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు!సోనియా గాంధీ తన ఆత్మకథలో మాజీ రాష్ట్రపతి, అత్యంత మేధావి, కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా సేవ చేసిన అనుభవజ్ఞుడు ప్రణబ్ ముఖర్జీ ప్రధాని పదవిని ఆశించినట్లుగా అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. ఇది కేవలం చరిత్రను వక్రీకరించడమే కాకుండా, పార్టీలో ప్రతిభను అణచివేసే గాంధీ కుటుంబ నైజాన్ని మరోసారి బయటపెట్టింది. నిజానికి, ప్రణబ్ ముఖర్జీ లాంటి ఉద్దండుడైన నాయకుడిని ప్రధాని పదవికి ఎంపిక చేస్తే, ఆయన పార్టీలో ఏకు మేకు అవుతారని.. తన అధిపత్యానికి, హైకమాండ్ కనుసన్నల్లో జరిగే రాజకీయాలకు గండి కొడతారనే భయంతోనే సోనియా ఆ పదవిని దక్కకుండా చేశారనేది అందరికీ తెలిసిన వాస్తవం. పార్టీపై కుటుంబ పట్టు సడలిపోతుందనే ఏకైక కారణంగానే దేశానికి సేవ చేసే అత్యున్నత అవకాశాన్ని ప్రణబ్ దాకా రానివ్వకుండా అడ్డుకున్నారు. నేడు అదే విషయాన్ని తన పుస్తకంలో తిరగేసి, ప్రణబ్ ముఖర్జీనే పదవి కోసం ఆరాటపడ్డారని రుద్దేయడం సోనియా రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఒక సీనియర్ నాయకుడిని రాజకీయ స్వార్థం కోసం ఎలా బలి చేశారనే దానికి ఈ ఆత్మకథే ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.దేశాన్ని దివాళా స్థితి నుంచి గట్టెక్కించి ఆధునిక భారతానికి ఆర్థిక పునాదులు వేసిన మహానాయకుడి పేరును తమ చరిత్ర పుటల నుంచి తుడిచేయగలరేమో కానీ.. కోట్లాది భారతీయుల హృదయాల నుంచి మాత్రం చెరపలేరు!.

భారతదేశం అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన దుస్థితిలో ఉన్న వేళ..సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు. కేవలం దేశ ఆర్థిక వ్యవస్థనే కాకుండా, రాజీవ్ గాంధీ మరణానంతరం సంక్షోభంలో పడ్డ కాంగ్రెస్ పార్టీని సైతం సుదీర్ఘకాలం అధికారంలో నిలబెట్టడంలో పీవీ పాత్ర అనన్యసామాన్యం. కానీ, సోనియా గాంధీ ఆత్మకథలో పీవీ నరసింహారావు ప్రస్తావన కనీవినీ రీతిలో విస్మరించబడటం యాదృచ్ఛికం కాదు. గాంధీ కుటుంబ కనుసన్నల్లో కాకుండా, తన సొంత మేధస్సుతో, స్వయంకృషితో దేశాన్ని నడిపిన పీవీ అంటే సోనియా గాంధీకి మొదటి నుంచీ తీవ్రమైన విభేదాలు ఉండేవి. తమ కుటుంబం వెలుపల ఏ నేత కూడా పార్టీకి, దేశానికి గొప్ప నాయకత్వం వహించకూడదనే సంకుచిత మనస్తత్వమే నాటి విభేదాలకు అసలు కారణం. ఆ కక్ష , అసూయ ఎంత తీవ్రంగా ఉందేదంటే పీవీ జీవించి ఉన్నప్పుడే కాకుండా, ఆయన మరణించిన తర్వాత కూడా కాంగ్రెస్ హైకమాండ్ అత్యంత అవమానకరంగా వ్యవహరించింది. 2004లో పీవీ కన్నుమూసినప్పుడు, దేశానికి ఐదేళ్ల పాటు ప్రధానిగా సేవలందించిన ఒక మహానాయకుడి పార్థివ దేహాన్ని కనీసం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం లోపలికి కూడా రానివ్వకుండా గేటు బయటే ఉంచి అవమానించిన చీకటి చరిత్ర సోనియా నాయకత్వానిది. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలకు కనీసం స్థలం కేటాయించేందుకు కూడా మనసు రాని కఠిన వైఖరిని నాడు ప్రపంచం మొత్తం చూసింది.

గాంధీ-నెహ్రూ కుటుంబానికి చెందని ఒక దక్షిణాది మేధావి దేశానికి ఆర్థిక విముక్తి కల్పించాడనే అక్కసుతో, ఆయన పేరును, కీర్తిని తొక్కేయడానికి నాడు అధికార పీఠంపై ఉండి అన్ని రకాల అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రెండు దశాబ్దాల తర్వాత కూడా ఆ ద్వేషం ఏమాత్రం తగ్గలేదని సోనియా తన ఆత్మకథ ద్వారా మరోసారి నిరూపించుకున్నారు. సొంత పార్టీ సీనియర్లు, పీవీ కుటుంబ సభ్యులు సైతం తప్పుబట్టే విధంగా, దేశ చరిత్రను మలుపుతిప్పిన పీవీ ప్రస్థానాన్ని తన పుస్తకంలో ఉద్దేశపూర్వకంగానే చెరిపివేయడం చరిత్రకు చేసిన ఘోర ద్రోహం. అప్పుడు పార్థివ దేహాన్ని పార్టీ ఆఫీసులోకి రానివ్వకుండా అవమానిస్తే, ఇప్పుడు అక్షరాల రూపంలోనూ ఆయన ఉనికి లేకుండా చేసి రెండోసారి అవమానించారు. తమ కుటుంబానికి భజన చేసేవారిని మాత్రమే ఆకాశానికెత్తుతూ, దేశం కోసం పనిచేసిన పీవీ లాంటి అసలైన దేశభక్తులను విస్మరించడం ద్వారా? కాంగ్రెస్ అంటే కేవలం ఒకే కుటుంబం, మిగతావారంతా అక్కడ కేవలం పనివారు మాత్రమేననే కఠిన సత్యాన్ని సోనియా గాంధీ తన కలంతోనే లోకానికి చాటిచెప్పారు ఒకప్పుడు భావోద్వేగ ప్రసంగాలతో, కన్నీటి గాథలతో ప్రజలను ఆకర్షించిన రోజులు ఎప్పుడో గతించిపోయాయి. నేటి సమాజం ఈ మొసలి కన్నీళ్లను నమ్మే స్థితిలో ఏమాత్రం లేదు. దేశ ప్రజానీకం ఎప్పుడూ మోసపోరని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచిన చీకటి రోజులను, ఎమర్జెన్సీ నాటి అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు.అంతిమంగా ఒక్క విషయం స్పష్టం గాంధీ కుటుంబానికి ఈ దేశం ఏమాత్రం రుణపడి లేదు. ఈ దేశ సంపద కానీ,రాజ్యాధికారం కానీ ఏ ఒక్క కుటుంబానికో దఖలు పడిన వారసత్వ హక్కు అంతకన్నా కాదు. సార్వభౌమాధికారం కలిగిన ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడూ ప్రజలే సర్వోన్నతులు. పడిపోయిన తమ కుటుంబ కీర్తిని తిరిగి పునరుద్ధరించుకోవడానికి,వాస్తవాలను మరుగున పరిచి రాసుకున్న ఈ కట్టుకథల పుస్తకం బిలాంగింగ్ రేపటి చరిత్ర ముందు ఒక దోషిగా నిలబడక తప్పదు!

## తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి..

**- ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలి**

***సిద్ధిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.***



హైదరాబాద్: నవంబర్ 21; ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి, ఎన్నో అవమానాలు, నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజలను ఏకం చేసిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను విమర్శించే ముందు తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలుసుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఐటీ, పరిశ్రమలు, పెట్టుబడులు, పట్టణాభివృద్ధి వంటి రంగాల్లో కేటీఆర్ చేసిన కృషి ప్రజలకు తెలుసని అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు ఆకర్షణీయమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన ప్రయత్నాలను ప్రజలు గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. విమర్శలు చేయడం మానుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించిన అభివృద్ధి ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. హరీశ్ రావుపై అగ్గిపెట్టె వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఆయన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. విద్యార్థులు, యువకులు తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నప్పుడు ఆయన పాత్ర ఏమిటో చెప్పాలని నిలదీశారు. ఉద్యమంలో హరీశ్ రావు పోషించిన పాత్ర, ఉద్యమకారులతో కలిసి చేసిన పోరాటాలు తెలంగాణ ప్రజలకు తెలుసని, ఉద్యమకారుల త్యాగాలను తక్కువ చేసి మాట్లాడటం సరికాదన్నారు.

***ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి***

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఎర్రబోలు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, ఆరు గ్యారెంటీల పూర్తి అమలు, మల్లన్నసాగర్ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. సిద్దిపేట సభలో మహిళలపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన ముఖ్యమంత్రి మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై వ్యక్తిగత విమర్శలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయతోనో ఏర్పడలేదని, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులను విమర్శించడానికి చూపిస్తున్న ఉత్సాహంలో కొంతైనా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై చూపించాలని, సభల్లో మాటలు చెప్పడం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఎర్రబోలు నరసింహారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై విమర్శలు చేసినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, తెలంగాణ ప్రజల పక్షాన, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం..

**- ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం!**

**- పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**- డా. జి. హరిచరణ్..**



హైదరాబాద్ : నవంబర్ 21; హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు (పీఎం2.5, పీఎం10), దుమ్ము, పొగ శ్వాసకోశ సమస్యలకు కారణమవుతున్నాయని, ముఖ్యంగా ఆస్తమా, COPD, క్రానిక్ బ్రాంకైటిస్ వంటి వ్యాధులతో బాధపడేవారిలో సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని సీనియర్ వైద్యులు డా. జి. హరిచరణ్ హెచ్చరించారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులతో బాధపడుతున్నవారు కాలుష్య ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరంతర దగ్గు, ఆయాసం, ఛాతీలో బిగుతు, గురక, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం, బహిరంగ వ్యాయామాలు తగ్గించాలని, బయటకు వెళ్లాల్సి వస్తే పీ95 మాస్క్ ధరించాలని, ఇంట్లో దుమ్ము, పొగ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించిన మందులు, ఇన్హేలర్లను క్రమం తప్పకుండా వాడాలని, వైద్యుల సలహా లేకుండా మందులు ఆపకూడదన్నారు. తీవ్రమైన ఆయాసం, ఛాతీనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో గుర్తింపు, సరైన చికిత్సతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. డా. జి. హరిచరణ్ అపాయింట్‌మెంట్: 9177492357 । 7207482227

## వెట్‌ల్యాండ్ లను పరిరక్షించాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,



మెదక్, నవంబర్ 21:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ): మెదక్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెట్‌ల్యాండ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జిల్లాలోని తడి భూముల (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధి, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,వెట్‌ల్యాండ్స్ యొక్క పర్యావరణ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వాటిని కాలుష్యం బారిన పడకుండా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. తడి భూముల ఆక్రమణలను అరికట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వెట్‌ల్యాండ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశానికి హాజరుకాని ఇరిగేషన్ శాఖ అధికారికి మెమో ఇవ్వాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు రిపోర్ట్ పంపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీ అధికారి జోజి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మాట ఒక్కటే కారణమా?

**- హయత్‌నగర్‌లో 25 ఏళ్ల వివాహిత విషాద మరణం, ఇద్దరు చిన్నారులు అనాథలు**

**- ఫోన్ చూడొద్దన్న తల్లి మందలింపుతో మనస్తాపం**

**- కల్వకుర్తి మండలం ఎల్లమ్మ రంగాపురం గ్రామంలో విషాద ఛాయలు**

**- ఏడేళ్ల క్రితం పెళ్లి, ఈఎంఐపై భర్త కొనిచ్చిన ఫోనే కలకలం**

***తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:***

హయత్‌నగర్‌లో చోటుచేసుకున్న ఓ విషాద ఘటన స్థానికంగా అందరినీ కలిచివేసింది. చిన్న మాట, చిన్న మందలింపు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుందా అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతోంది. తల్లి మందలింపుతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ప్రాణం తీసుకున్న ఘటన కుటుంబ సభ్యులను, బంధువులను, గ్రామస్తులను తీవ్ర దుఃఖంలో ముంచివేసింది.

మృతురాలిని లక్ష్మీదేవి (25) గా గుర్తించారు. ఆమె స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లమ్మ రంగాపురం. ప్రస్తుతం ఆమె హయత్‌నగర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు.

***ఏడేళ్ల క్రితం పెళ్లి, ఇద్దరు పిల్లలు***

లక్ష్మీదేవికి నల్గొండ జిల్లా టీపీగౌరారం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌తో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహం తర్వాత వారు సంతోషంగానే జీవితం గడుపుతున్నారని బంధువులు చెబుతున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం, కుటుంబం కోసం ఇద్దరూ కష్టపడుతూ జీవనం సాగిస్తున్నారు.

కుటుంబానికి అండగా ఉండాల్సిన లక్ష్మీదేవి ఇప్పుడు లేకపోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. తల్లి లేని ఇద్దరు చిన్నారుల పరిస్థితిని తలచుకుని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

***ఈఎంఐపై భర్త కొనిచ్చిన ఫోన్ - అస్తమానం ఫోన్ చూస్తున్నావంటూ మందలింపు***

ఇటీవల భర్త లక్ష్మణ్ భార్యకు ఈఎంఐపై సెల్‌ఫోన్ కొనిచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్త ఫోన్ వచ్చినప్పటి నుంచి ఆమె అస్తమానం ఫోన్ చూస్తున్నారని, ఇంటి పనులపై దృష్టి పెట్టడం లేదని కుటుంబ సభ్యులు భావించినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో ఫోన్ పక్కనపెట్టి ఏదైనా పని చేసుకోవాలని తల్లి హితవు పలికిందని, అస్తమానం ఫోన్ చూస్తున్నావంటూ మందలించిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తల్లి అన్నది కేవలం మంచి కోసమే అయినా, ఆ మాటలు లక్ష్మీదేవిని తీవ్రంగా బాధించినట్లు తెలుస్తోంది.

తల్లి మాటలతో తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మీదేవి ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక్క క్షణంలో తీసుకున్న నిర్ణయం ఒక కుటుంబాన్ని శాశ్వతంగా విషాదంలో ముంచివేసింది.

***పోలీసుల దర్యాప్తు, గ్రామంలో విషాదం***


ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

ఈ ఘటనతో ఎల్లమ్మ రంగాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పుట్టి పెరిగిన ఊరి ఆడబిడ్డ ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. హయత్‌నగర్‌లోని బంధువులు, పొరుగువారు కూడా ఈ ఘటనతో షాక్‌కు గురయ్యారు.

***ఒక్క క్షణం ఆవేశం - జీవితకాల విషాదం***

ఈ ఘటన మరోసారి ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తోంది. కుటుంబంలో చిన్న చిన్న మాటలు, మందలింపులు సహజమే. కానీ మనసులో బాధను ఎవరితోనూ చెప్పుకోలేక, ఒంటరిగా మదనపడి తీసుకునే నిర్ణయాలు కుటుంబాన్ని శాశ్వతంగా బాధపెడతాయి.

ఫోన్ వాడకం ఈ రోజుల్లో ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ఎక్కువగా చూడటం, సోషల్ మీడియాలో మునిగిపోవడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య దూరం పెరుగుతోందని చాలా మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దానిని ప్రేమతో, అర్థం చేసుకుని చెప్పాల్సిన అవసరం ఉందని, మందలింపు కంటే మాట్లాడుకోవడం ముఖ్యమని పెద్దలు చెబుతున్నారు.



అలాగే ఏ చిన్న బాధ వచ్చినా, మనస్తాపం కలిగినా ఒంటరిగా నిర్ణయం తీసుకోకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో మాట్లాడాలని మానసిక నివుణులు సూచిస్తున్నారు. ఒక్క నిమిషం మాట్లాడితే, ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఎన్నో ప్రాణాలు నిలబడతాయని వారు చెబుతున్నారు.

***మాట్లాడండి, సాయం కోరండి - సాయం కోరడం బలహీనత కాదు***

మీకు లేదా మీకు తెలిసిన వారికి ఒత్తిడి, మనస్తాపం, బాధ అనిపిస్తే వెంటనే సాయం కోరండి. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో మాట్లాడండి. మీ బాధను పంచుకోండి.

మీకు లేదా మీకు తెలిసిన వారికి ఇలాంటి ఆలోచనలు వస్తే వెంటనే సాయం కోరండి:

- టెలి మానస్ - 14416 (24ఞ7, ఉచితం)
- అత్యవసర సాయం కోసం - 112

మీ ఒక్క ఫోన్ కాల్ ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. మీరు ఒంటరి కాదు, మీ కోసం సాయం చేయడానికి ఎంతో మంది ఉన్నారు.

# పాత బండ్లకు 7 రోజులే గడువు - HSRP లేకపోతే రోడ్డెక్కడం కష్టమే!

**7 రోజుల్లో మార్చుకోకపోతే జరిమానా భాయం**

**- పాత వాహనాలపై రవాణా శాఖ సంచలన నిర్ణయం**

**- రాష్ట్రంలో 6,10,330 వాహనాలకు రిజిస్ట్రేషన్**

**- 4,56,298 వాహనాలకు HSRP పూర్తి**

**- మిగిలిన 1,54,032 వాహనాలకు 7 రోజులే గడువు**

**- HSRP లేకపోతే RC కార్డు కూడా రాదు, రోడ్డెక్కితే చర్యలు తప్పవు**

**- డీలర్లకు షోకాజ్ నోటీసుల హెచ్చరిక**



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 21, విజన్ ఆంధ్ర:

మీ ఇంట్లో బైక్ ఉందా? కారు ఉందా? ఆటో ఉందా? అయితే ఒక్కసారి మీ వాహనం ముందు, వెనుక ఉన్న నంబర్ ప్లేట్‌ను గమనించండి. అది పాత మోడల్ ప్లేటా? ఫ్యాన్సీ ఫాంట్‌లో రాసిన ప్లేటా? లోకల్ షాపులో చేయించిన ప్లేటా? అయితే జాగ్రత్త! ఇక అలాంటి ప్లేట్లు చెల్లవు. పాత వాహనదారులకు రవాణా శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ప్రతి వాహనానికి HSRP ప్లేట్ తప్పనిసరి.

1989 మోటారు వాహనాల చట్టంలోని రూల్ 50 ప్రకారం పాత వాహనాలకు కూడా నూక్రా ప్లేట్లు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో ఇక ఎలాంటి నిర్లక్ష్యం, సాకులు చెల్లవని తేల్చి చెప్పింది.

లెక్కలు ఏం చెబుతున్నాయి?

రాష్ట్రంలో ఇప్పటివరకు 6,10,330 వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తయింది. అందులో 4,56,298 వాహనాలకు నూక్రా ప్లేట్ల ఏర్పాటు పూర్తయింది. అంటే దాదాపు 75 శాతం వాహనాలకు HSRP వచ్చేసింది. కానీ ఇంకా 1,54,032 వాహనాలకు HSRP ప్లేట్లు అమర్చాల్సి ఉంది. అదే ఇప్పుడు రవాణా శాఖకు పెద్ద తలనొప్పిగా మారింది.

అందుకే మిగిలిన 1,54,032 వాహనాలకు ఏడు రోజుల్లో HSRP ప్లేట్లు అమర్చాలని డీలర్లకు కఠిన ఆదేశాలు ఇచ్చారు. ఏడు రోజుల్లో ఈ పని పూర్తి కావాల్సిందేనని, రోజువారీగా పురోగతిని పరిశీలిస్తామని అధికారులు చెప్పారు.

HSRP అంటే ఏమిటి? సాధారణ ప్లేట్‌కు దీనికి తేడా ఏమిటి?

చాలా మందికి HSRP అంటే ఏమిటో తెలియదు. HSRP అంటే High Security Registration Plate. ఇది చూడటానికి సాధారణ నంబర్ ప్లేట్ లాగానే ఉంటుంది. కానీ దీనిలో ఎన్నో సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయి.

HSRP ప్లేట్‌పై క్రోమియం ఆధారిత హోలోగ్రామ్ ఉంటుంది. దానిపై లేజర్‌తో చెక్కిన ప్రత్యేక కోడ్ ఉంటుంది. ప్లేట్‌ను రివెట్‌తో బిగిస్తారు. దానిని విప్పితే మళ

## ప్రారంభోత్సవ రోజే ఏఎస్‌బీఎల్ లెగసీ రికార్డు స్థాయి అమ్మకాలు




హైదరాబాద్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఏఎస్‌బీఎల్ సంస్థ నిర్మిస్తున్న తొలి నివాస ప్రాజెక్టు 'ఏఎస్‌బీఎల్ లెగసీ' ప్రారంభోత్సవ రోజే రూ.800 కోట్ల విలువైన అమ్మకాలు సాధించిందని ఏఎస్‌బీఎల్ సీఈవో, వ్యవస్థాపకుడు అజితేష్ కొరుపోలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 7.97 ఎకరాల్లో జీ ప్లస్ 50 అంతస్తులతో మూడు టవర్లలో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు ఆ ప్రాంతంలోనే అత్యంత ఎత్తైన నివాస సముదాయంగా, తొలి పూర్తి గేటెడ్ కమ్యూనిటీగా నిలవనుందని తెలిపారు. ఇందులో 3, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్ల ధరలు రూ.1.99 కోట్ల నుంచి ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. కొనుగోలుదారుల కోసం హ్యాండోవర్ వరకు జీరో ఈఎంఐ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలిపారు. 73.25 శాతం ఖాళీ స్థలం, 74 వేల చదరపు అడుగుల క్లబ్‌హౌస్, 50కి పైగా ఆధునిక సదుపాయాలు ఈ ప్రాజెక్టులో కల్పిస్తున్నట్లు చెప్పారు. సెంట్రల్ హైదరాబాద్‌లో పెద్ద గేటెడ్ కమ్యూనిటీలకు డిమాండ్ ఉన్నప్పటికీ, భూముల కొరత కారణంగా అలాంటి ప్రాజెక్టులు పరిమితమయ్యాయని పేర్కొన్నారు.

## షాద్‌నగర్‌లో కార్తీక కోటి దీపోత్సవానికి మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డికి ఆహ్వానం



షాద్‌నగర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర ): షాద్‌నగర్ పట్టణంలోని గౌరీ గార్డెన్ ఎదురుగా ఉన్న ఆకుల మనయ్య గ్రౌండ్‌లో నవంబర్ 26, 27, 28 తేదీలలో నిర్వహించనున్న కార్తీక దీపోత్సవ కార్యక్రమాలకు మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. అలాగే నవంబర్ 29న నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమానికి కూడా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు కోటి దీపోత్సవ కమిటీ సభ్యులు సింగారం శ్రీనివాస్, సింగారం నివాస్, బర్మలి జంగయ్య, ప్యాట అశోక్, కొండోజు వంశీకృష్ణ, ప్యాట జయ, శ్రీకాంత్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, ఎదిర రాజేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, సన్నిధానం నరేందర్, గంధం శ్రీనివాస్, శ్రీనివాస్ ఆచారి తదితరులు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నవంబర్ 26, 27, 28 తేదీలలో కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు, 29వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం వైభవంగా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, కార్తీక మాసంలో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావాలను పెంపొందిస్తాయని అన్నారు. షాద్‌నగర్ పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్తీక దీపోత్సవం, శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. నిర్వాహకులు చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్తీక దీపాల వెలుగులతో, అయ్యప్ప స్వామి భక్తి పారవశ్యంతో నిర్వహించనున్న ఈ వేడుకలు షాద్‌నగర్‌లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనున్నాయి.

## మహమ్మదాపురం మూలమలుపు వద్ద కూల్ డ్రింక్స్ వ్యాన్ బోల్తా



నాంపల్లి, నవంబర్, 21(విజన్ ఆంధ్ర):మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మీదుగా గుర్రంపోడు వెళ్లే మార్గంలో మహమ్మదాపురం గ్రామంలోని ప్రమాదకరమైన మూలమలుపు వద్ద కూల్‌డ్రింక్స్ సరఫరా చేసే వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో వ్యాన్ నడుపుతున్న డ్రైవర్‌కు గాయాలయ్యాయి.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి డ్రైవర్‌ను వ్యాన్ నుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఆందోళనకు గురయ్యారు.మహమ్మదాపురం గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో అధికారులు స్పందించి రహదారి మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

**ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై సత్వర స్పందన, ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి,**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో): కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులపై సత్వరమే స్పందిస్తామని పేర్కొన్నారు. రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెత్త సేకరణ తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను మై క్యూర్ యాప్, ఎక్స్ (ట్విట్టర్), సర్కిల్ కార్యాలయంలోని ఇన్‌వార్డ్ విభాగం ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ సమయంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఈ నెల చివరి నుంచి ప్రతిరోజూ ఒక్కో వార్డులో పర్యటించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార చర్యలు చేపడతామని చెప్పారు. అనుమతులు లేని నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలు, రహదారులు, ప్రజా స్థలాల ఆక్రమణలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు.

## ఉత్తమ ఫోటోజర్నలిస్టుగా శ్రవణ్ కుమార్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ వార్తా ఛాయాచిత్రాల పోటీ - 2026లో నమస్తే తెలంగాణ ఫోటోజర్నలిస్ట్ గడ్డం శ్రవణ్ కుమార్ అవార్డు అందుకున్నారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ అవార్డును ప్రదానం చేశారు.సమాజంలో చోటుచేసుకునే మార్పులు, ప్రజా సమస్యలను ఛాయాచిత్రాల ద్వారా కళ్లకు కట్టినట్లు చూపిస్తూ.. వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయగల వృత్తిలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు శ్రవణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, సీనియర్ ఫోటోజర్నలిస్టులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలను ప్రతిబింబించే ఉత్తమ ఛాయాచిత్రాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## పీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ జన్మదిన వేడుకలు ఘనంగా

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :21(విజన్ ఆంధ్ర ) పీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ జన్మదిన వేడుకలు శనివారం సంగారెడ్డి ఐబీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రుడు తోపాజి అనంత కిషన్ నా కష్టనష్టాల్లో ఎల్లప్పుడూ నాతోనే ఉన్న మిత్రుడని ఆయన కొనియాడారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంత కిషన్‌ను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అభిమానులు, కార్యకర్తల నినాదాలు, పటాసుల కాల్చడంతో ఐబీ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్నారుల ఆటబొమ్మలను సహితం వదలరా..!

**- ఒకే చోట నిల్వ.! ఇతర స్కూళ్లకు తరలిస్తున్నామంటూ పక్కదారి.!!**

**- విద్యా సామగ్రి తరలిస్తుండగా పట్టివేత**





హాజీపూర్ (మంచిర్యాల) నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు, కొందరు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అందిస్తున్న ఆటబొమ్మలు, విద్యా పరికరాలు (టి. ఎల్. ఎం) పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలకు బలం చేకూర్చేలా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జవహర్ నగర్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సంచలన సంఘటన వెలుగుచూసింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ప్రభుత్వ పాఠశాల తాళం తీసి, బొలెరో వాహనంలో విద్యా సామగ్రిని అక్రమంగా తరలిస్తుండగా స్థానిక యువకులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**అర్ధరాత్రి అసలేం జరిగిందంటే..**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు, అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఉర్దూ మీడియం) వద్ద శుక్రవారం అర్ధరాత్రి అనుమానాస్పద కదలికలు కనిపించాయి. టెండరర్ కమ్ సప్లయర్ అయిన మల్లేష్ అనే వ్యక్తి, మరో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులతో కలిసి పాఠశాల గేటు తాళం తీసి లోపలికి ప్రవేశించారు. పాఠశాల గదుల్లో ఉన్న విద్యా పరికరాలు, ఆటబొమ్మలను బొలెరో వాహనంలోకి ఎక్కించి తరలించేందుకు సిద్ధమయ్యారు. దీనిని గమనించిన స్థానిక యువకులు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని అడ్డుకుని, పోలీసులకు సమాచారం అందించారు.

ప్రభుత్వ పాఠశాల తాళం ప్రైవేట్ వ్యక్తి చేతికి ఎలా వచ్చిందని ప్రశ్నించగా సప్లయర్ మల్లేష్ పొంతన లేని సమాధానాలు చెప్పాడు. "ఆ ఉర్దూ మీడియం పాఠశాల మేడమే స్వయంగా నాకు తాళం ఇచ్చారు. 40 రోజుల క్రితమే ఈ స్టాక్ తీసుకొచ్చి ఇక్కడ భద్రపరిచాను. ఇక్కడి నుండి మరో తొమ్మిది పాఠశాలలకు ఈ సామగ్రిని తరలించే బాధ్యత నాదే, అందుకే తీసుకెళ్తున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు. అయితే, నిబంధనల ప్రకారం సప్లయర్ నేరుగా ఆయా పాఠశాలలకు సామగ్రిని అందించి రసీదులు పొందాలి. కానీ ఒక ప్రభుత్వ పాఠశాలను 40 రోజుల పాటు ప్రైవేట్ గోదాముగా వాడుకోవడం, పైగా పట్టపగలు కాకుండా అర్ధరాత్రి వేళ తరలించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే చోట స్టాక్ చూపించి బిల్లులు క్లెయిమ్ చేసుకుని, ఆ తర్వాత వాటిని మాయం చేసే కుట్ర ఇందులో దాగి ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**శనివారం సాయంత్రం వరకు తెగని పంచాయతీ**

ఫిర్యాదు అందుకున్న మంచిర్యాల ఎస్ఐ మజారుద్దీన్ శుక్రవారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకుని, సప్లయర్ వద్ద ఉన్న పాఠశాల తాళాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యా సామగ్రితో ఉన్న బొలెరో వాహనాన్ని పాఠశాల ముందే నిలిపివేశారు. అయితే, ఈ వ్యవహారంలో ఎలాంటి అనధికార దందా, అక్రమాలు లేకున్నట్లయితే శుక్రవారం రాత్రి నుండి శనివారం సాయంత్రం వరకు సప్లయర్ పోలీస్ స్టేషన్ వద్దే ఉండి పంచాయతీ నడపాల్సిన అవసరం ఏమొచ్చిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు? మరోవైపు, ప్రైవేట్ వ్యక్తులకు పాఠశాల తాళాలు అప్పగించారన్న ఆరోపణలపై వివరణ కోరేందుకు సదరు ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి (మేడమ్) ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. పేద విద్యార్థుల 'విద్యా కళ' అనే సుందర స్వప్నాన్ని నీరుగారుస్తున్న ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖాధికారులు (డీఈఓ) తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. పాఠశాల స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, బాధ్యులైన సప్లయర్‌తో పాటు నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్న ప్రభుత్వ ఆశయానికి కాంట్రాక్టర్లు, కొందరు అధికారుల నిర్లక్ష్యం తూట్లు పొడుస్తోంది. ప్రాథమిక పాఠశాలల చిన్నారుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పంపిణీ చేస్తున్న ఆటబొమ్మలు, విద్యా పరికరాలు ( టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ) గుట్టుచప్పుడు కాకుండా మాయమవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లే కంచె చేను మేసిన చందంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


**అసలేం జరుగుతోంది? గోల్‌మాల్ సాగుతోందిలా..**

**ఒకే చోట మోహరింపు.. ఆపై మాయం**

నిబంధనల ప్రకారం టెండర్ దక్కించుకున్న సంస్థ నేరుగా ఆయా పాఠశాలలకు సామగ్రిని సరఫరా చేసి, ప్రధానోపాధ్యాయుల నుండి రసీదులు పొందాలి. కానీ కాంట్రాక్టర్లు మండల స్థాయిలో లేదా ఏదైనా ఒక పెద్ద పాఠశాలలో సామగ్రి మొత్తాన్ని ఒకే దగ్గర మోహరిస్తున్నారు. ఆ తర్వాత 'మిగతా పాఠశాలలకు సప్లై చేయాల్సి ఉంది' అన్న నెపంతో వాటిని అక్కడి నుండి తరలిస్తూ, సగం సామగ్రిని పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాగితాలపైనే సరఫరా లెక్కలు పక్కాగా ఉన్న క్షేత్రస్థాయిలో పాఠశాలలకు అరకొర పరికరాలే చేరుతున్నాయి, రికార్డుల్లో మాత్రం వంద శాతం సరఫరా జరిగినట్లు లెక్కలు చూపిస్తున్నారు. మిగిలిన సామగ్రిని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం లేదా తిరిగి అవే పరికరాలను మరో చోట చూపించి బిల్లులు క్లెయిమ్ చేసుకునే దందా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

**నాసిరకం వస్తువులు నాలుగు నెలలకే..**

ప్రభుత్వం 'సమగ్ర శిక్షా అభియాన్', 'నిపుణ్ భారత్' (ఫౌండేషన్ లీటరసీ అండ్ న్యూమరసీ ) మరియు ప్రీ-ప్రైమరీ విద్యా బలోపేతం కింద ఒక్కో పాఠశాలకు వేల రూపాయల విలువైన సైన్స్ కిట్లు, గణిత పరికరాలు, పజిల్స్, క్రీడా సామగ్రిని మంజూరు చేస్తోంది. కానీ నాణ్యమైన బ్రాండెడ్ పరికరాలకు బదులుగా అత్యంత నాసిరకం ప్లాస్టిక్ బొమ్మలను అంటగట్టి కాంట్రాక్టర్లు భారీగా లాభపడుతున్నారు.




నిబంధనలు ఏం చెబుతున్నాయి అంటే అందిన ప్రతి వస్తువును 'స్టాక్ రిజిస్టర్'లో నమోదు చేయాలి. మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఎప్పటికప్పుడు వీటిని భౌతికంగా తనిఖీ చేయాలి కానీ అధికారుల పర్యవేక్షణ కొరవడటం, క్రమం తప్పకుండ స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేయడం పై దృష్టి సారించకపోవడం తో పేద పిల్లల విద్య విధానానికి ప్రభుత్వ కమిట్మెంట్ కు మధ్య తీవ్ర వ్యాత్యాసం ఏర్పడుతున్నది

ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి

పూర్తి స్థాయిలో సామగ్రి అందకపోయినా, పైస్థాయి ఒత్తిళ్ల కారణంగా లేదా కాంట్రాక్టర్ల మాయమాటలు నమ్మి కొందరు హెచ్ఎంలు రసీదులపై సంతకాలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తీరా ఆ సామగ్రి పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థులు ఆటబొమ్మలకు దూరమవుతున్నారు.

విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించాలి

ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మన ఊరు - మన బడి' (లేదా పాఠశాలల అభివృద్ధి పథకాలు) వంటి కార్యక్రమాల లక్ష్యం నీరుగారిపోతోంది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న విద్యా పరికరాలు, స్టాక్ రిజిస్టర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు. చేతివాటం ప్రదర్శించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి అంశంపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి21 నవంబర్ (విజన్ ఆంధ్ర)(: శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశంలో మందిరంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల పైన ఎంపిడిఓ, ఎంపీఓ, ఏపిఓ, ఏపిఏం, హౌసింగ్ ఏఈ లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, హౌసింగ్ పి డి భగవంత్ రావు, డిపిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ (ప్రపీ-+) పథకానికి సంబంధించి జాబ్ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పురోగతిని పరిశీలించిన, వెరిఫికేషన్‌లోవెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సకాలంలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న జాబ్ కార్డుల వెరిఫికేషన్‌ను ప్రాధాన్యతగా తీసుకొని నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నీరు పేద ప్రజలకు స్వంత ఇంటి కల నెరవేర్చడం కోసం ఈ పథకం అమలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసహనం వ్యక్తం చేశారు. మంజూరైన ప్రతి ఇల్లు మార్కింగ్ చెయ్యాలని, రోజు వారిగా ఒక టార్గెట్ పెట్టుకుని పూర్తి చెయ్యాలని, అలాగే జిల్లాలో లబ్ధిదారులు గృహాలు బేస్ మెంట్, గోడలు, స్లాబ్, ప్లాస్టింగ్, ఫినిషింగ్ స్థాయి ఎన్ని, ఎంత మందికి ఏ ఏ స్థాయిలో పే మెంట్ పచ్చింది. ఎన్ని పెండింగ్ లో ఉన్నాయనీ సమీక్షిస్తూ 100 శాతం గ్రౌండింగ్ చేసి ప్రతి ఒక్క లబ్ధిదారుడు మంచి నాణ్యతతో వేగంగా ఇళ్లు నిర్మించుకునేలా పని చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ గృహాల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, ఇందిరమ్మ గృహాల నిర్మాణాల్లో రాష్ట్రంలో జిల్లాను ముందు వరుసలో నిలిచేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 50ఎస్ఫ్ సిమెంట్ బస్తా 230 రూపాయలకే అందించాలని నిర్ణయించిందని, గ్రామాల్లో అధికారులు లబ్ధిదారులు వివరాలను యాప్ లో నమోదు చేస్తే సిమెంట్ బస్తాను 230 రూపాయలకే లభిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇందిరమ్మ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో విబిజి రామ్ జి పథకం కింద చేపడుతున్న పనులు, కూలీల హాజరు మరియు రోజువారీ పనుల పురోగతిపై సమీక్షించారు. నేటికి జిల్లాలోని 26 మండలాల పరిధిలో గ్రామ పంచాయతీలలో 1,88,054 మంది యాక్టివ్ వేజ్ సీకర్స్ ఉన్నారు. వీరిలో 39,702 మంది కూలీలు పనుల కోసం డిమాండ్ నమోదు చేసుకున్నారు. చీవీమీ ద్వారా 21,580 మంది కూలీల హాజరు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విబిజి రామ్ జి పనుల అమలులో మరింత పురోగతి సాధించాలని, గ్రామ పంచాయతీల వారీగా కూలీలకు పని కల్పన, హాజరు నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో విబిజి రామ్ జి పనులు సక్రమంగా నిర్వహించేలా, కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వివిజి-రామ్ జి పథకం ద్వారా "జలసిరి" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం ముగిసిందని ఎవ్వరు కూడా అలసత్వం ప్రదర్శించవద్దని, మీకు ఇచ్చిన టార్గెట్ ప్రణాళిక ప్రకారం పూర్తి చెయ్యాలి. ఎల్ నీ నో ప్రభావం వల్ల పంటలు పండించడానికి నీరు లేనటువంటి రైతులు, కూలీలకు ఈ జలసిరి లో చేపట్టిన పనుల ద్వారా వారికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. నీటి సంరక్షణ పనులను మండలం వారిగా ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులను, ప్రజాప్రతినిధులను, అధికారులందరూ సమన్వయ పరిచి ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు.

# తిట్ల దండకంతో కాంగ్రెస్ పతనానికి పునాదులు

**-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,**



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :21( విజన్ ఆంధ్ర ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు కాంగ్రెస్ పార్టీ పతనానికి సంకేతంగా మారుతోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో సౌండ్ ఎక్కువ సొల్యూషన్ తక్కువగా ఉందని, ఫ్రస్ట్రేషన్‌లో ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కాని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. తుపాకీ రాముడి కంటే ఎక్కువగా, పిట్టల దొర కంటే తక్కువ కాకుండా ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బహిరంగ సభపై సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వస్తున్నారంటే ప్రజలు ఏదో ఒక వరం ప్రకటిస్తారని, నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తారని ఆశగా ఎదురుచూస్తారని అన్నారు. కానీ సిద్దిపేట సభలో 26 నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలను తరలించి, ప్రభుత్వ ఖర్చుతో పార్టీ ప్లీనరీ నిర్వహించినట్లుగా వ్యవహరించారని విమర్శించారు. సభ ఆద్యంతం ప్రజా సమస్యలు, అభివృద్ధి, నిధుల కేటాయింపుల ప్రస్తావన లేకుండా తిట్ల దండకంతోనే కొనసాగించి చివరకు తోకముడిచారని ఎద్దేవా చేశారు. తన చేతగానితనాన్ని, పాలనలోని వైఫల్యాలను మాజీ మంత్రి హరీష్ రావు ప్రజల ముందు ఎండగడుతున్నారనే కసి, రాజకీయ ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవ

## చౌట్పల్లి పీ.హెచ్.సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**- డిప్యూటేషన్లు రద్దు చేయాలని డీఎంహెచ్ఓకు ఆదేశం**



నిజామాబాద్, నవంబర్ 21 :( విజన్ ఆంధ్ర ) కమ్మర్పల్లి మండలం చౌట్పల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, పీ.హెచ్.సీ నిర్వహణ తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. స్టాఫ్ నర్సు, స్వీపర్ మినహా ఇతర వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ వారి గురించి ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్, మరికొందరు సిబ్బంది డిప్యూటేషన్ పై ఇతర చోట్ల పని చేస్తున్నారని చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ కి ఫోన్ చేసి రౌండ్ ది క్లాక్ పీ.హెచ్.సీలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే డిప్యూటేషన్ లను రద్దు చేయాలని ఆదేశించారు. పీ.హెచ్.సీ లోని రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్,, జనరల్ వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సినేషన్ గది తదితర విభాగాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. మందులను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్ రూం అస్తవ్యస్తంగా ఉండడం పట్ల స్టాఫ్ నర్సును మందలించారు. మధుమేహం, మలేరియా, డెంగీ వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి స్టాఫ్ నర్సును ప్రశ్నిస్తూ సమాధానాలు రాబట్టారు. కొన్ని రకాల ఔషధాల కాల పరిమితి ముగియనున్నట్లు గమనించిన కలెక్టర్, తక్షణమే ఇండెంట్ పంపించి అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. శీతలీకరణలో ఉంచాల్సిన ఔషధాలను ఫ్రిడ్జ్ లలోనే భద్రపరచాలని అన్నారు. గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, హై రిస్క్ కేసులను ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయాలని, ఈ.డీ.డీ క్యాలెండర్ ను పక్కాగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని సూచించారు. తాను మళ్లీ ఆకస్మిక తనిఖీకి వస్తానని, పరిస్థితిలో మార్పు కనిపించకపోతే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.

## బాలాజీ లేఔట్‌లో రహదారి ఆక్రమణల తొలగింపు

**- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు**

**- పోలీసుల బందోబస్తుతో ప్రత్యేక డ్రైవ్**

**- ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: డిప్యూటీ కమిషనర్ వెంకట్రాములు**







కుత్బుల్లాపూర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాలాజీ లేఔట్‌లో రహదారులను ఆక్రమించిన వారిపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. రహదారులపై ఉన్న ఆక్రమణలను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసుల సహకారంతో ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారులు ప్రజల రాకపోకలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గాజులరామారం ఉప కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ప్రభుత్వ రహదారులను ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రహదారులను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఆర్. సుమిత్ర, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) సంతోష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి పాల్గొని ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించారు. రహదారులపై ఆక్రమణలకు పాల్పడకుండా ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు.

## ఓటు విలువపై ప్రజలకు యువత అవగాహన కల్పించాలి

**- వనపర్తి జిల్లా స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీల్లో డీఆర్వో రాంరెడ్డి పిలుపు**





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువను గుర్తించడమే కాకుండా, దానిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందని వనపర్తి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) రాంరెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేసి ఓటరు నమోదు విధానం, ఈవీఎంల పనితీరు, ఎన్నికల ప్రక్రియపై 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 13న నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, తమ కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి ఓటు ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని, అక్కడ కూడా ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా నోడల్ ఆఫీసర్ పి. సీతారాం, నోడల్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ ఐలయ్య, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. కళార్చన**




వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. కళార్చన సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాక్‌వుడ్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి కళార్చన మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్ప్రభావాలను, వాటి అక్రమ రవాణాకు విధించే కఠిన శిక్షలను విద్యార్థులకు వివరించారు. అనంతరం బాల్యవివాహాల అనర్థాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కులు, మోటారు వాహన చట్టం మరియు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కేవలం చట్టాలు తెలుసుకోవడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులకు, సమాజంలోని ఇతరులకు వాటిపై అవగాహన కల్పించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్ష

**- పెద్దగూడెం వేదికగా జిల్లావ్యాప్తంగా 'ఇందిరా కుటుంబ జీవిత బీమా' షురూ**


**- ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి**

**- 18--59 ఏళ్ల వయసున్న కుటుంబ పెద్దలంతా అర్హులు**

**- నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు.. 35 వేల కొత్త రేషన్ కార్డులు**

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) కుటుంబానికి ఆధారమైన యజమాని అకాల మరణం చెందితే ఆ కుటుంబం రోడ్డున పడకూడదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకొచ్చిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డితో కలిసి ఆయన జిల్లావ్యాప్తంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించగా, నేటి నుంచి వనపర్తి జిల్లాలోని 268 గ్రామపంచాయతీలు, 80 మున్సిపల్ వార్డులలో నమోదు ప్రక్రియ మొదలైందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఒక్క పెద్దగూడెం గ్రామానికే 62 ఇళ్లు కేటాయించామన్నారు. నియోజకవర్గంలో 35 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. కరవుపై విపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఏడాదికి సరిపడా ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

***రోజుకు 50 కుటుంబాల చొప్పున నమోదు: కలెక్టర్***

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి ఒక్కరూ ఈ బీమాకు అర్హులన్నారు. ఆన్‌లైన్ ద్వారా జరిగే ఈ ప్రక్రియలో కుటుంబ పెద్దతో పాటు నామినీ వివరాలు నమోదు చేయాలని, నమోదు పూర్తికాగానే ఫోన్‌కు సందేశం వస్తుందని తెలిపారు. దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద మరణిస్తే నామినీ ఖాతాలో రూ.5 లక్షల పరిహారం జమ అవుతుందన్నారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో రోజుకు 50 కుటుంబాల చొప్పున నమోదు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

***భూమిలేని పేదలకు వరం: సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి***

సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేవలం భూమి ఉన్న రైతులకు మాత్రమే బీమా అందేదని, భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో సీఎం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. పెద్దగూడెం గ్రామంలోని సుమారు 950 కుటుంబాలన్నీ ఇందులో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇప్పటికే 55 మందికి కొత్త పెన్షన్లు ఇచ్చామని, డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు పూర్తి చేసి పెద్దగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

***పత్రాల పంపిణీ.. మస్కట్ ఆవిష్కరణ***

కార్యక్రమంలో భాగంగా ఐదుగురు లబ్ధిదారులకు అతిథుల చేతుల మీదుగా బీమా నమోదు పత్రాలను అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ప్రచార పత్రంతో పాటు 'ఖేలో ఇండియా' పోటీలకు సంబంధించిన గోడపత్రిక, మస్కట్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, వనపర్తి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్లు మాధవి, శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్, జడ్పీ సీఈఓ యాదయ్య, డీపీవో రామ మహేశ్వర్, సర్పంచ్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా: మంత్రి సీతక్క

**- కుటుంబ పెద్దను కోల్పోతే ప్రభుత్వమే అండగా నిలుస్తుంది**




ములుగు నవంబర్ 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. పథకం పోస్టర్‌ను ఆవిష్కరించి, తొలి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టి, నమోదు పత్రాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల వారిలో ప్రతి కుటుంబం నుంచి ఒకరి పేరును నమోదు చేసుకోవచ్చని, నామినీ వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం ఏదైనా నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందుతుందని వివరించారు. ఇప్పటికే ఇతర బీమా పథకాల్లో ఉన్నవారు కూడా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, ప్రస్తుత ప్రయోజనాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షల బీమా సౌకర్యం కూడా కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం గ్రామస్థాయిలోనే నమోదు చేసుకోవాలని, వివరాల కోసం ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని కోరారు. మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, పిల్లలను బాగా చదివించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్ కుటుంబానికి జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శ



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల పరిధిలోని ఉమ్మడి రావూరు గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ హేమ్లా నాయక్ సతీమణి మృతి చెందిగా కాంటెస్ట్ జెడ్పీటీసీ జాటోత్ శ్రీనివాస్ నాయక్ వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా హేమ్లా నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హేమ్లా నాయక్ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, పలుమార్లు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై ఉమ్మడి రావూరు గ్రామ ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. భార్య మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న హేమ్లా నాయక్‌ను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోతె తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ సేవ్య నాయక్, గ్రామ మాజీ అధ్యక్షుడు మోగావత్ రవి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లునావత్ మంగ్య నాయక్, బొట్ల కనకరాజు, రామావత్ దీప్లా నాయక్, బొట్ల వెంకటేశ్వర్లు, చీకటి శ్రీధర్, బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

***ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు రావుల రాజు.***



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : ముదిరాజులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల అధ్యక్షుడు రావుల రాజు పిలుపునిచ్చారు. శనివారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రావుల రాజు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు పిట్టల రాజు, పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు నీరటి వెంకన్న, ఉపాధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన చైతన్య సభను విజయవంతం చేయాలి.

**- ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు**




వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21(విజన్ ఆంధ్ర) ; ఈ నెల 22వ తేదీన హన్మకొండలోని కేడీసీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ జన చైతన్య బహిరంగ సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు ఆయన శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ సభకు పర్వతగిరి మండలంలోని మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి సభకు భారీగా హాజరై జన చైతన్య సభను విజయవంతం చేయాలని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో సమన్వయం ప్రజలు పోలీసులకు సహకరించాలి - గ్రామ ప్రజాప్రతినిధులు



కాగజ్‌నగర్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో సమన్వయం ఎంతో అవసరమని స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో వంజిరి గ్రామాన్ని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్ఐ జి. సంధ్యారాణి సందర్శించారు. గ్రామానికి వచ్చిన ఎస్ఐ సంధ్యారాణికి గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ భారత్, వార్డు సభ్యులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలు ఉండటం వల్ల గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసులకు సమాచారం అందించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాభివృద్ధికి మరింత దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. నూతన ఎస్ఐ సంధ్యారాణి గ్రామాన్ని సందర్శించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసుల సహకారం అందించాలని కోరారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా పరస్పర సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ భారత్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపూర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఎస్సై చంద్రశేఖర్



ములుగు నవంబర్ 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో శనివారం ములుగు ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సైబర్, యాంటీ డ్రగ్, సీసీ టీవీ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, తెలియని లింక్‌లు, కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఓటీపీ, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులు, యువతకు సూచించారు. గ్రామంలో డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి ఇంట్లో, దుకాణంలో, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు.



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21(విజన్ ఆంధ్ర) ; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా శనివారం పర్వతగిరి మండలం, గోపనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో మాలోతు శంకర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాషా పాల్గొన్నారు. అర్హులైన కుటుంబాలకు బీమా పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

## బాధిత కుటుంబాలను పర

# ఎయిడ్స్ నియంత్రణలో నిజామాబాద్ జిల్లాకు సురక్షిత్ గుర్తింపు అభినందనీయం



నిజామాబాద్ నవంబర్ 21:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లాలో హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్ధారణ నియంత్రణ నివారణ కార్యక్రమాల అమలులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాప్యూ సిబ్బంది, కనబరిచిన పనితీరు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన95-95-95 లక్ష్యాల సాధనలో గణనీయమైన ప్రగతి కనబరిచి నిజామాబాద్ జిల్లా సురక్షిత కేటగిరిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో డిప్యూటీడైరెక్టర్ నరేష్ రెడ్డి , డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి రాజశ్రీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నాకు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సురక్షితగిరికి నిజామాబాద్ జిల్లా ఎంపికవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సురక్షిత గుర్తింపు జిల్లా యంత్రాంగం వైద్యానికి శాఖ ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు సిబ్బంది ఐ సి టి సి ఏ ఆర్ టి సి ఎస్ సి కేంద్రాలు స్వచ్ఛంద సేవా సంస్థలు సంబంధిత సిబ్బంది సమిష్టి కృషి సమన్వయంతో సాధ్యమైందని తెలిపారు. ఇంతటితో సంతృప్తి చెందకుండా ఇదే స్ఫూర్తితో హెచ్ఐవి నిర్ధారణ, నివారణ ,విస్తృత స్థాయిలో పరీక్షలు, సకాలంలో చికిత్స అందించడం, హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి నిరంతర వైద్య సేవలు కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజలను అవగాహన పెంపొందిస్తూ ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నరేష్ రెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఫనీ రేఖ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ భార్గవి, ఏఆర్టి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డిపిఎం సుధాకర్, డి హెచ్ ఈ ఘన్శ్యార్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఓ నవీన్ , సిపిఓ మోహిజ్ ,వై ఆర్ జి సుధాకర్ , సహాయోగి సమత, స్నేహ సొసైటీ శివ, సిఎస్సి కోఆర్డినేటర్ అఖిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుడుంబా తయారీపై పోలీసుల ఉక్కుపాదం.. కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణ

**- చెరువుముంతు తండా, బోడమాచ తండాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు**

**- 4,000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.. 50 లీటర్ల నాటుసారా స్వాధీనం**







మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 21(విజన్ ఆంధ్ర ) : మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 05:30 గంటల నుంచి 07:30 గంటల వరకు కేసముద్రం మండల పరిధిలోని చెరువుముంతు తండా, బోడమాచ తండాల్లో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సర్కిల్ పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో అక్రమంగా నాటుసారా తయారీ, నిల్వ, రవాణా చేస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా 4,000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు, 50 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.లి అదేవిధంగా 50 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి వాటి రికార్డులు, ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం తండావాసులకు గంజాయి వినియోగం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధం తదితర అంశాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని కేసముద్రం సీఐ సత్యనారాయణ తెలిపారు.

## ధర్మపురి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సామూహిక ఉచిత వివాహాలు





నిజామాబాద్ నవంబర్ 21:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ తొలి నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలను నిర్వహించారు. నగరంలోని ప్రగతినగర్ లో ఉచితంగా పేద జంటలకు సంజయ్ వివాహాలు జరిపించారు. నగరంలోని పేద కుటుంబాలకు చెందిన కులాలకు, మతాలకు అతీతంగా 9 జంటలకు వివాహాల క్రతువును నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా గత 20 సంవత్సరాలుగా దాదాపు 250కి పైగా జంటలకు ఉచిత వివాహాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అప్పటి పీసీసీ చీఫ్, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ ఆశయాల మేరకు తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో గుర్తుండిపోవాలని సామూహిక ఉచిత వివాహాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం జరిగిన సామూహిక ఉచిత వివాహ వేడుకలకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జంటలను ఆశీర్వదించారు. సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, సీనియర్ నాయకులు మానాల మోహన్ రెడ్డి, కౌశవు శరత్, బలరాం, వేణురాజ్, కులాచారి వెంకటేష్, అపర్ణ, పుప్పాల విజయ తదితరులున్నారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ వార్డులో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ లతో కలిసి ఇందిరమ్మ భీమా యోజన ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తుందని, రేషన్ కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో నామినీకి 5 లక్షల రూపాయల భీమా పరిహారం అందించే అవకాశం ఉంటుందని, పథకానికి సంబంధించిన ఇతర ప్రయోజనాలు అర్హత నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ శిబిరానికి హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో డ్రగ్స్ దందాకు
# చెక్ పెట్టేసిన సీపీ!



***డ్రగ్స్‌పై వరదలా ఫిర్యాదులు..***

పాతబస్తీ నుంచి డ్రగ్స్ వినియోగంపై పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని సీపీ స్వయంగా వెల్లడించడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. కొన్ని వీధుల్లో, కొన్ని మూలల్లో డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం బహిరంగ రహస్యంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. స్కూలుకు వెళ్లే పిల్లలు, కాలేజీ యువతే టార్గెట్ అవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. “ఒక్కో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుంటున్నాం. ఏ ప్రాంతం నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో మ్యాప్ చేస్తున్నాం. ఆ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాం” అని సీపీ చెప్పారు. డ్రగ్స్ సరఫరా చేసే పెద్దర్లను గుర్తించడానికి ప్రత్యేక టీమ్‌లు పని చేస్తున్నాయని, వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యమని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. చిన్న అమ్మకందారుని పట్టుకుని వదిలేయడం కాదు.. మూలాల వరకు వెళ్లి దందాను కూకటివేళ్లతో పెకిలించడమే ప్లాన్ అని సీపీ సంకేతాలు ఇచ్చారు.

***మొబైల్ స్నాచింగ్ – రోడ్డుపై వెళ్తే భయం..***

పాతబస్తీలో రెండో పెద్ద సమస్య మొబైల్ స్నాచింగ్. రోడ్డుపై మాట్లాడుతూ వెళ్తుంటే ఫోన్ లాక్కొని పారిపోవడం.. బైక్‌పై వచ్చి ఒక్కసారిగా లాగేసుకుని వెళ్లిపోవడం.. ఇలాంటి ఘటనలు రోజూ ఏదో ఒక చోట జరుగుతున్నాయని సీపీ అన్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళ, రద్దీ లేని సందుల్లో, ఒంటరిగా వెళ్లే వారినే స్నాచర్లు టార్గెట్ చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. దీంతో ఆ సమయంలో పెట్రోలింగ్ పెంచామని, సీసీ కెమెరాల ద్వారా స్నాచర్ల కదలికలను ట్రాక్ చేస్తున్నామని సీపీ వెల్లడించారు. “ఫోన్ పోతే కేవలం ఫోన్ పోవడం కాదు.. అందులో ఉండే ఫొటోలు, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు – అన్నీ ప్రమాదంలో పడతాయి. అందుకే స్నాచింగ్‌ను చాలా సీరియస్ నేరంగా చూస్తున్నాం” అని ఆయన అన్నారు.

***హత్యలు తక్కువే – ఇదే షాకింగ్ నిజం!***

పాతబస్తీ గురించి బయట చాలా మంది అనుకునే దానికి, నిజానికి చాలా తేడా ఉందని సీపీ చెప్పిన మాట అందరినీ ఆశ్చర్యపరిచింది. పాతబస్తీలో హత్యల సంఖ్య ఇతర ప్రాంతాల కంటే తక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అంటే పాతబస్తీలో పెద్ద పెద్ద హత్యలు, దారుణాలు తక్కువే కానీ.. ప్రజల రోజువారీ జీవితాన్ని ఇబ్బంది పెట్టే చిన్న నేరాలే ఎక్కువ అని అర్థం. డ్రగ్స్, స్నాచింగ్, గొడవలు, బెదిరింపులు – ఇవే ప్రజలను భయపెడుతున్నాయి. అందుకే పోలీసులు ఇప్పుడు పెద్ద నేరాలతో పాటు ఈ చిన్న నేరాలపై కూడా అదే స్థాయిలో ఫోకస్ పెట్టారని సీపీ చెప్పారు.

***రౌడీలకు ఉచ్చు.. సాక్షులకు రక్షణ..***

సీపీ చెప్పిన మరో కీలక విషయం – రౌడీలపై నిఘా. పాతబస్తీలో రౌడీ షీట్లు ఉన్న వారిని, పాత నేరస్తులను నిరంతరం గమనిస్తున్నామని, వారు ఏ చిన్న తప్పు చేసినా వెంటనే చర్య ఉంటుందని ఆయన హెచ్చరించారు. కానీ అన్నింటికంటే ముఖ్యమైనది – సాక్షులకు రక్షణ. చాలా కేసుల్లో సాక్షులు భయంతో వెనక్కి తగ్గుతారు. “రౌడీలు తర్వాత మమ్మల్ని ఏమైనా చేస్తారేమో” అనే భయంతో కోర్టుకు రారు. దాని వల్ల నేరస్తులు సాక్ష్యం లేక బయటపడతారు. ఈ చక్రాన్ని బద్దలు కొట్టాలని సీపీ నిర్ణయించారు.

“సాక్షిని కాపాడితేనే నేరస్తుడికి శిక్ష పడుతుంది. సాక్షి భయపడితే నేరస్తుడు మళ్లీ నేరం చేస్తాడు. అందుకే సాక్షులకు పూర్తి రక్షణ ఇస్తాం. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం” అని సీపీ భరోసా ఇచ్చారు.

***“భయపడకండి.. 112కు ఫోన్ చేయండి” – సీపీ పిలుపు***

చివరగా సీపీ ప్రజలకు ఇచ్చిన పిలుపు ఇప్పుడు వైరల్ అవుతోంది. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 112కు ఫోన్ చేయాలని, లేదా సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. “మీ వీధిలో ఎవరైనా అనుమానంగా తిరుగుతున్నారా? డ్రగ్స్ అమ్ముతున్నారా? ఎవరినైనా బెదిరిస్తున్నారా? వెంటనే చెప్పండి. మీ పేరు ఎవరికీ చెప్పం. మీ ఫిర్యాదుపై నిమిషాల్లో స్పందిస్తాం. మీరు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. మేం పది అడుగులు వేస్తాం” అని సీపీ అన్నారు.

***పాతబస్తీకి ఇది కొత్త ఆరంభమా?***

సీపీ వ్యాఖ్యల తర్వాత పాతబస్తీ ప్రజల్లో ఒక కొత్త ఆశ కనిపిస్తోంది. పోలీసులు కేవలం మాటలతో ఆగకుండా.. చేతలతో చూపిస్తే పాతబస్తీ రూపురేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. డ్రగ్స్ నుంచి యువతను కాపాడటానికి తల్లిదండ్రులు, మసీదు కమిటీలు, స్థానిక పెద్దలు, యువజన సంఘాలు కూడా ముందుకు రావాలని సీపీ చేసిన సూచనకు మంచి స్పందన వస్తోంది. డ్రగ్స్ అనేది కేవలం పోలీసు సమస్య కాదు.. ఇది మొత్తం సమాజ సమస్య. అందరూ కలిసి పోరాడితేనే దీన్ని ఓడించగలం. ఇక ముందు పాతబస్తీలో డ్రగ్స్ పెడ్లర్లపై దాడులు, స్నాచర్లపై స్పెషల్ డ్రైవ్‌లు, రౌడీలపై నిఘా మరింత ముమ్మరం కానున్నాయి. పాతబస్తీలో మార్పు మొదలైందని చెప్పడానికి ఇదే తొలి అడుగు కావచ్చు.

# ఒకే ఇంట్లో ముగ్గురు రైతులు.. నేటి కాంగ్రెస్ హయాంలో బీమా మాత్రం ఒక్కరికేనా..?

**- రైతు ప్రాణానికి రేషన్ కార్డుతో ముడిపెట్టడమేంటి..?**

**- భూమి ఉన్న ప్రతి రైతుకు బీమా అందించాలి..!**

**- కొండాపూర్ మండలంలో 17 మంది రైతుల మృతి..**

**- రూ.85 లక్షల బీమా పరిహారం పెండింగ్!**

**- మూడు నెలలైనా అందని రైతు బీమా..**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల రవి ఆగ్రహం**

**- పాత రైతు బీమా విధానాన్ని కొనసాగించాలి..**

**- అర్హులైన ప్రతి రైతుకు రూ.5 లక్షల భరోసా కల్పించాలి..**

కొండాపూర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బీమా పథకాలు ఇప్పుడు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు రైతులు వ్యవసాయం చేస్తూ భూములు కలిగి ఉన్నప్పటికీ బీమా మాత్రం ఒక్కరికే పరిమితం చేస్తారా? రైతు ప్రాణానికి రేషన్ కార్డుతో ముడిపెట్టడమేంటని బీఆర్ఎస్ తొగర్పల్లి



ఇతను చనిపోయి మూడు నెలలు అవుతుంది ఇంతవరకు భీమా రాలేదు

గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన రైతు బీమా పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతుకు వ్యక్తిగతంగా రూ.5 లక్షల బీమా రక్షణ ఉండేదని గుర్తుచేశారు. ఒకే కుటుంబంలో ఎంతమంది రైతులు ఉన్నప్పటికీ అర్హత కలిగిన ప్రతి రైతుకు బీమా వర్తించేదని తెలిపారు. ప్రస్తుతం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో ఒక రేషన్ కార్డుకు ఒక్కరికే బీమా వర్తించే విధానం వల్ల మిగతా రైతుల కుటుంబాలకు భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రేషన్ కార్డులో ముగ్గురు రైతులు ఉండి, ముగ్గురికీ వ్యవసాయ



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి

భూములు ఉన్నప్పుడు ఒక్కరికే బీమా వర్తిస్తే మిగతా ఇద్దరి కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

**మూడు నెలలైనా అందని రైతు బీమా పరిహారం!**

తన తండ్రి తొగర్పల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మయ్య మరణించి మూడు నెలలు పూర్తయినా ఇప్పటివరకు రూ.5 లక్షల రైతు బీమా సొమ్ము ఖాతాలో జమ కాలేదని రవి తెలిపారు. వ్యవసాయ అధికారులకు అవసరమైన డాక్యుమెంట్లు అందించినప్పటికీ పరిహారం అందకపోవడం బాధాకరమన్నారు. రైతు కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవాల్సిన బీమా సొమ్ము కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

***కొండాపూర్ మండలంలో రూ.85 లక్షలు పెండింగ్!***

ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి గణేష్ వివరణ ఇస్తూ.. కొండాపూర్ మండలంలో ఆగస్టు 15 నుంచి ఇప్పటివరకు 17 మంది రైతులు మరణించారని, ఒక్కో రైతుకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.85 లక్షల రైతు బీమా పరిహారం పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు.

***రైతులకు బీమా భరోసా ఎక్కడ?***

ఒకవైపు కుటుంబంలో ఒక్కరికే బీమా పరిమితం అవుతుందనే ఆందోళన, మరోవైపు రైతులు మరణించినా నెలల తరబడి పరిహారం అందని పరిస్థితి రైతు కుటుంబాలను కలవరపెడుతోందని రవి అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.85 లక్షల బీమా పరిహారాన్ని విడుదల చేయాలని, ఒకే కుటుంబంలో వ్యవసాయ భూములు కలిగి సాగుపై ఆధారపడుతున్న అర్హులైన ప్రతి రైతుకు వ్యక్తిగతంగా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కుటుంబ బీమా విధానాన్ని పునఃపరిశీలించి పాత రైతు బీమా విధానాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

**- షిఫ్టెడ్, ఆబ్సెంట్ ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, షిఫ్టెడ్ (నివాసం మారిన), అబ్సెంట్ (అందుబాటులో లేని) ఓటర్ల విషయంలో బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు మరోసారి క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు పునరుద్ధరణకు లభించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, మీడియా, బూత్ స్థాయి



ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రచారం చేసినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు. ఎ.ఎస్.డి.డి. జాబితాలో ఉన్నప్పటికీ నివాసం మారని ఓటర్లు నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించవలసిన అవసరం లేదని, నివాసం మారిన వారు మాత్రం ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనాక్సర్-సి సమర్పించాలని వివరించారు. ఈ ప్రక్రియపై సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1 లక్ష 14 వేల 468 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని సింగరేణి ప్రాంతాలలో ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడం, ప్రజలు నివాసాలు మారడం వంటి కారణాలతో షిఫ్టెడ్ ఓటర్ల సంఖ్య అధికంగా ఉందని, మరణించిన ఓటర్లకు సంబంధించిన కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ వివరాలను అనుబంధ జాబితాతో సహా ముద్రించి మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వాస్తవ వివరాలను నిర్ధారిస్తామని తెలిపారు. ముసాయిదా జాబితా అనంతరం క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ సమయంలో పేర్లు తొలగించబడిన కొందరు ఓటర్లు ఫారం-6 సమర్పించారని, వాటికి సంబంధించిన వివరాలను మరోసారి పరిశీలించి అర్హులైన వారి పేర్లను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా బెల్లంపల్లి, మంచిర్యాల, క్యాతనపల్లి, మందమర్రి పట్టణ ప్రాంతాలలో సింగరేణి ఉద్యోగుల బదిలీలు, నివాస మార్పుల కారణంగా ఓటర్ల వివరాలలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశి శనివారం సందర్భంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం



అల్వాల్, నవంబర్ 21 , విజన్ ఆంధ్ర: అల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వాదశి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ రాజ సంజయ్ గోపాల్ సైన్చర్ ప్రారంభించారు. మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. ఈ వ్రతంలో పాల్గొనే భక్తులు ముందుగా దేవాలయంలో సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**- విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులే లక్ష్యం..- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 21 విజన్ ఆంధ్ర మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లో లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈరోజు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, వాటి అవసరాలు మరియు సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే ఎమ్మెల్యే గారు విద్యార్థులకు 75 బెంచీలు డిసెంబర్ లో ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే వచ్చే సంవత్సరం పాఠశాల ప్రారంభ నాటికి నూతన భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు..మంచిర్యాల నియోజకవర్గంలో ఉన్న అవసరమైన ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కూడ బెంచీలు అందిస్తానని తెలిపారు..ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య.. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మెరుగైన వసతులు.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ఎంఈఓ మాలతి, మంచిర్యాల జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు పూదరి తిరుపతి, స్థానిక కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# గ్రామస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలే కీలకం: మంత్రి సీతక్క

**- ఇంచెర్లలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ**

**- కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ముసినిపల్లి కుమార్ గౌడ్**

ములుగు నవంబర్ 21, విజన్ ఆంధ్ర ప్రతినిధి : శనివారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసినిపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంత్రి దనసరి అనసూయ సీతక్క జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీ చరిత్ర త్యాగాలకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. నాయకులు, కార్యక

## కళానుభూతిని కలిగించిన ఎఐఆర్ "రైజింగ్ స్టార్స్ సీజన్ 1"




హైదరాబాద్ నవంబర్ 2026 విజయన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : యువ సంగీత ప్రతిభను ప్రోత్సహించాలానే ప్రయత్నంలో భాగంగా, వివిధ సంగీత సంప్రదాయాలను ప్రేక్షకులకు పరిచయం చేసే ఉద్దేశంతో ఆకాశవాణి హైదరాబాద్ తెలంగాణ క్లస్టర్ హెడ్, హెడ్ ఆఫ్ ది ఆఫీస్, బానోత్ హరిసింగ్, ప్రోగ్రాం హెడ్ ఎస్. రమేష్ సుంకసారి నేతృత్వంలో రూపొందించిన "ఎఐఆర్ రైజింగ్ స్టార్స్ సీజన్ 1" యువ సంగీత కచేరీ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నాంపల్లి లోని సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ కళామందిరం, హైదరాబాద్ లో సంగీతాభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎఐఆర్ రైజింగ్ స్టార్స్ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు, పద్మశ్రీ, ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం. కీరవాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సంగీతం యొక్క ప్రయోజనాలు ఎన్నో ఉన్నప్పటికీ సంగీతాన్ని చెవుల ద్వారానే ఆస్వాదిస్తామని పేర్కొన్నారు. కళ్ళకు ఎలాంటి శ్రమ కలిగించకుండా వినడంలో ఉన్న మాధుర్యాన్ని, గొప్పదనాన్ని అందించేది ఆకాశవాణి మాత్రమేనని చెప్పారు. సుభాషితమైన, వార్తలైనా, నాటకమైన ఏ ప్రక్రియ అయినా కానీ అన్నింటిని ఆకాశవాణి అందిస్తోందని చెప్తూ, ప్రతి రోజు తాను నిద్ర లేవగానే రేడియో కార్యక్రమాలను వింటానని తెలిపారు. ఆకాశవాణి కార్యక్రమాలను యువ కళాకారులు ఈ కార్యక్రమాలను తప్పక విని వాటిలోని సౌలభ్యం, గొప్పతనాన్ని తెలుసుకుని, నేర్చుకొని, తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. యువ కళాకారులు ఆకాశంలోని నక్షత్రాల వలె ప్రకాశిస్తూ రాణించాలని ఎం.ఎం కీరవాణి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది యువ సంగీత కళాకారులు పాల్గొని అద్భుతంగా తమ సంగీతంతో అందరిని అలరించారు. ముఖ్యంగా హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్ ఓకల్, ఫోక్ మ్యూజిక్ ఒగ్గు కత , సుగం సంగీత్ గజల్, కర్ణాటక క్లాసికల్ మ్యూజిక్ లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రత్యేకించి యువ కళాకారిణి కుమారి, సమిత నిఖిల్ ఘడియాలపాటి తన సుమధురమైన స్వరంతో అద్భుతంగా హిందుస్థానీ క్లాసికల్ గాత్రాలను మనోహరంగా, వినసొంపుగా ఆలపించి ప్రేక్షకులు, సంగీత ప్రియుల హృదయాలను దోచుకున్నారు. ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేషంగా హాజరై యువ సంగీత కళాకారులను ప్రోత్సహించన అధికారులను,అతిధులను ముఖ్యఅతిథి ఎం.ఎం. కీరవాణి, ఆకాశవాణి కి క్లస్టర్ హెడ్, హెడ్ ఆఫ్ ది ఆఫీస్, బానోత్ హరిసింగ్ అలాగే ప్రోగ్రాం హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, ఆకాశవాణి అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. రైజింగ్ స్టార్స్ కళాకారులను ప్రశంసించి, అభినందించి సత్కరించారు.

## ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ ఎక్స్‌పో "ఫాబ్‌ఎక్స్‌పో 2026" ప్రారంభం

హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ నవనిర్మాణ్ ఫౌండేషన్, ట్రూ కనెక్ట్ ఈవెంట్స్ అండ్ ఎక్స్‌పోస్ సంయుక్త నిర్వహణలో హైదరాబాద్ లోని ప్రసాద్ ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఫాబ్‌ఎక్స్‌పో 2026 -- ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ ఎక్స్‌పో తొలి రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ అతిథుల సమక్షంలో ఘనంగా ఉదయం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చడమే లక్ష్యం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు, ఎగుమతులకు అవసరమైన అనుమతులు, నాణ్యతా ప్రమాణాలు, సర్టిఫికేషన్లు, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలపై రైతులు, వ్యాపారవేత్తలకు విలువైన అవగాహనను ఈ ఫాబ్‌ఎక్స్‌పో కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా నవనిర్మాణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాంబాబు పొన్నాల మాట్లాడుతూ,"రైతు కేవలం పంట పండించే వ్యక్తిగా మాత్రమే మిగిలిపోకూడదని అన్నారు. తాము పండించిన ఉత్పత్తికి సరైన మార్కెట్‌ను గుర్తించి, విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వ్యాపారవేత్తగా ఎదగాలి అన్నారు. వ్యవసాయం అంటే కేవలం సాగు మాత్రమే కాదు. విత్తనం నుంచి వినియోగదారుడి వరకు ప్రతి దశలోనూ అపారమైన వ్యాపార అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ అవకాశాలను రైతులకు, యువతకు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకురావడమే ఫాబ్‌ఎక్స్‌పో ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయారెడ్డి, హెచ్‌ఎండీఏ ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దొనేపూడి చక్రపాణి, ప్రగతి రిసార్ట్స్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గద్దిపాటి బాల కోటేశ్వరరావు, మాజీ సైనిక అధికారి మేజర్ ఎస్.పి.ఎస్. ఒబెరాయ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఏ. హుస్సేన్, పోలీస్ డిప్యూటీ కమిషనర్ కె. శిల్పవల్లి, ఐపీఎస్, ఇన్‌ఏకర్స్ వ్యవస్థాపకులు కంద్లగుంట శ్రీనివాసరావు, నామార్ట్, నాక్రో బయోటెక్ లిమిటెడ్ వ్యవస్థాపక చైర్మన్ బత్తినేని సుధాకర్ చౌదరి తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి తమ అభిప్రాయాలు తెలియజేస్తూఆ అవకాశాలను రైతులకు, యువతకు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకురావడమే ఫాబ్‌ఎక్స్‌పో ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. రైతులు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు, ఆహార ఉత్పత్తిదారులు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, యువత వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొబైల్ అంగన్వాడి వాహనాలను ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. నవంబర్ 21:( విజన్ ఆంధ్ర) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ప్రధాన కార్యాలయంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొబైల్ అంగన్వాడీ వాహనాలను జవీజ కమిషనర్ సృజన అదనపు కమిషనర్ (ఖజణ) సుభద్ర ,మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతీ , యూనిసెఫ్ ప్రతినిధులు ఖ్యాతి ఫిలిప్ వీజూ వెంకటయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు, గర్భిణీలకు మరియు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించడమే మొబైల్ అంగన్వాడీ వాహనాల ముఖ్య ఉద్దేశ్యం అని, బస్తీ లలో తిరుగుతూ పిల్లలకు పోషక ఆహారం అందించడం జరుగుతుంది అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని మొబైల్ అంగన్వాడీ లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధిస్తారు అని, పిల్లలు మరియు తల్లులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు.టీకాలు పిల్లలకు అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో సహకరిస్తారు. పోషకాహారం మరియు ఆరోగ్యంపై తల్లులకు అవగాహన కల్పిస్తారు అని పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సమగ్రంగా అందిస్తూ చిన్నారుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు పోషకాహారం అందించేందుకు విద్యా, ఆట వస్తువులు, ఎర్లీ చైల్డ్ కేర్ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. నర్సరీ విద్య పూర్తి చేసిన చిన్నారులకు ప్రత్యేక సర్టిఫికెట్లు కూడా అందిస్తామన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని పిల్లలను లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే బదులు అంగన్‌వాడీల్లో చేర్పించాలని సూచించారు. అత్యుత్తమ వాతావరణంలో వారిని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయగల సామర్థ్యం అంగన్‌వాడీ వ్యవస్థకు మాత్రమే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 59వ గ్రంథాలయ వారోత్సవాల్లో బిట్స్ జయకేతనం



ములుగు, నవంబర్ 21: జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వ్యాసరచనలో 9వ తరగతి విద్యార్థిని బి. అక్షిత ప్రథమ బహుమతి, ముగ్గుల పోటీలో అక్షయ, సమీక్ష, నందిత, శ్రీ తన్వీత ద్వితీయ బహుమతి, బి. హర్షిత, అక్షిత, సాన్వీత, భార్గవ తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు ప్రిన్సిపాల్ మహమ్మద్ ముజీబ్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, మంచి పుస్తకం ఉత్తమ మిత్రుడితో సమానమని, చరవాణులకు దూరంగా ఉండి పుస్తక పఠనం చేయాలని ఆయన సూచించారు.

# ప్రశ్నించే తత్వమే విజ్ఞానానికి పునాది..!

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు రజనీ
- విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్
- ఎం.ఈ.ఓ. వెంకట్‌రామ్‌రెడ్డి..!
- ఘనంగా కీసర మండల స్థాయి చేకుముఖి టాలెంట్ టెస్ట్..!






కాప్రా/ఓ.యూ. నవంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : విద్యార్థులు ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ, సమాధానాలు తెలుసుకునే అలవాటు పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు రజనీ పిలుపునిచ్చారు. ప్రశ్నించే తత్వమే శాస్త్రీయ ఆలోచనలకు పునాది అని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాల్లో భాగంగా కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్రశ్నాపత్రాన్ని కీసర మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రామ్ రెడ్డి విడుదల చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షురాలు రజనీ మాట్లాడుతూ.. పుస్తకాల్లోని అంశాలను కంఠస్థం చేయకుండా, వాటి వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవాలన్నారు. ప్రతి విషయంపై సందేహాలు వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను ప్రశ్నించి సమాధానాలు తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి పరీక్షలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కీసర మండల విద్యాశాఖ అధికారి వెంకట్‌రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. సైన్స్ పోటీలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతోపాటు నిత్యజీవితంలో ఎదురయ్యే అంశాలను పరిశీలించి, అవగాహన పెంచుకోవాలని సూచించారు. నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభ, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని, ప్రతి అంశాన్ని పరిశీలించి శాస్త్రీయ కారణాలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ విద్యార్థులకు విజ్ఞానాన్ని చేరువ చేయడంలో చెకుముకి పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయి పరీక్షకు ప్రైవేట్ పాఠశాలల నుండి నుండి పుడిమి, లోటస్, విజ్ఞాన జ్యోతి పాఠశాలలో అర్హత సాధించాయి. ప్రభుత్వ పాఠశాల నుండి నాగారం, కీసర, చీర్యాల, రెసిడెన్షియల్ పాఠశాల నుండి బోగారం, కీసర, అంకిరెడ్డి పల్లి జిల్లాస్థాయి పరీక్షలకు అర్హత సాధించాయి.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాస్, కోశాధికారి జెన్నీ, కీసర మండల కమిటీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు, సీనియర్ నాయకులు ఎం.ఎల్.చౌదరి, రాజూన్ సింగ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రామచంద్రయ్య, వందన అనిత, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు: పీసీసీ చీఫ్.



నిజామాబాద్ నవంబర్21:( విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

***బీఆర్ఎస్ హయాంలోనే జలదోపిడీ..***

సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హరీష్ రావు మంత్రిగా ఉన్నపుడు నీటి దోపిడి చేసింది నిజం కాదా అని పీసీసీ చీఫ్? ప్రశ్నించారు. కాళేశ్వరం పేరిట రూ.లక్షల కోట్ల నీటి పాలు చేశారన్నారు. బీఆర్ఎస్ హయంలో విచ్చలవిడిగా భూదోపిడి చేసి అమాయక ప్రజల నుంచి అడ్డగోలుగా దోచుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతి చిట్టా పెద్దదన్నారు. మహనీయుల బిడ్డ రాహుల్ గాంధీ అని.. సంపన్న కుటుంబంలో పుట్టిన ఆయన కోసం తెలంగాణ నుంచి మూటలు మోసే అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా విషయంలో చుక్క నీటిని సైతం వదులుకోమని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కమిట్మెంట్‌తో అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు.

***కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువైంది..***

కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువైందని పీసీసీ చీఫ్ అన్నారు. రాజగోపాల్ రెడ్డి, అనిరుద్ రెడ్డిపై వ్యాఖ్యలను ఏఐసీసీ పరిశీలిస్తోందన్నారు. కొండా సురేఖ విషయంలోనూ మొదటి సారే చర్యలు తీసుకోలేదన్నారు. రెండుమూడు సార్లు పరిశీలించి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఫార్ములా ఈ కార్?రేసు, కాళేశ్వరం, భూ కుంభ కోణాలకు పాల్పడి అడ్డంగా దొరికిన అవినీతి పరుడు కేటీఆర్ అని దుయ్యబట్టారు.

***నగరంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో..***

నగరంలోని ఆరో డివిజన్‌లో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నూతనంగా నిర్మించనున్న వంటశాల షెడ్డు నిర్మాణ పనులకు మహేష్ కుమార్ గౌడ్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, రాజిరెడ్డి, రామ్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ టవర్స్'లో గృహయోగం..

- ఇందూరులో జోరుగా దరఖాస్తుల సమర్పణ




నిజామాబాద్ నవంబర్21:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ : నగరంలో సొంత ఇల్లు లేని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత గూడు సమకూర్చుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. 'ఇందిరమ్మ టవర్స్' పథకంలో భాగంగా నిజామాబాద్ నగరంలోని నాగారం ఆర్‌జీకే కాలనీలో 480 ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

***అర్హులైన కుటుంబాల నుంచి దరఖాస్తులు..***

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో అధికారులు అర్హులైన కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇప్పటికే ఈ పథకంపై ఆసక్తి చూపుతున్నవారు అర్హతలు, చెల్లింపుల వివరాలు తెలుసుకునే పనిలో ఉన్నారు. ఈ మేరకు 'ఇందిరమ్మ టవర్స్'కు డిసెంబర్? 5లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్? ఇలా త్రిపాఠి సూచించారు.

***రూ.8.50 లక్షలతో ఫ్లాట్..***

ఒక్కో ఫ్లాట్‌ను 512 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. దీని కోసం ప్రభుత్వం రూ.5 లక్షల రాయితీ అందించనుండగా, లబ్ధిదారుడు రూ.3.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ఉచితంగా సమకూర్చనుంది. దీంతో సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నగర పేద కుటుంబాలకు కొంత ఊరట లభించనుంది.

***అర్హతలివే.. దరఖాస్తు ఇలా..***

కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలి. సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా స్థలం ఉండకూడదు. అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము రూ.100 కాగా, రూ.10 వేల టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలి. దరఖాస్తుల స్వీకరణకు డిసెంబరు 5ను చివరి తేదీగా నిర్ణయించారు.

***పరిశీలన తర్వాతే కేటాయింపు***

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఫ్లాట్లు లభిస్తాయని భావించరాదని అధికారులు పేర్కొంటున్నారు. అర్హతలను పరిశీలించిన అనంతరం లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. క్షేత్రస్థాయిలో వివరాల ధ్రువీకరణ కూడా చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులు ఆదాయ ధ్రువీకరణ, నివాసం, కుటుంబ వివరాలకు సంబంధించిన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. గడువులోగా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్? ఇలా త్రిపాఠి కోరారు.


## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును నిశితంగా పరిశీలించాలి

- ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశం



నిజామాబాద్, నవంబర్ 21 :(విజన్ ఆంధ్ర) ఆలిండియా సర్వీసెస్ అధికారులు తమ శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిశితంగా పరిశీలన జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. 14 మందితో కూడిన ఆలిండియా సర్వీసెస్ అధికారులు శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం శనివారం నిజామాబాద్ జిల్లాకు చేరుకున్నారు. ఈ నెల 21 నుండి 28 వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరుపనున్నారు. సమీకృత జిల్లా కార్యాలయంలో వారు కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అలోక్ సింగ్, లోకేష్ మనోహర్ పాటిల్, మనిష్ పరిహార్, ప్రవీణ్ కుమార్, సచిన్ గోయెల్, శివం, రోమేల్ బిజల్వాన్, అభిషేక్ పరిహార్, దీపక్ శర్మ, నిహాల్ చంద్, పూజా మీనా, శుభం శుఖ్, వికాస్ యాదవ్, నిధి కరన్వాల్ లను జిల్లా పాలనాధికారి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. వీరిని రెండు బృందాలుగా విభజిస్తూ, ఒక్కో బృందానికి ఒక్కో గ్రామాన్ని క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేటాయించారు. ఆర్మూర్ డివిజన్ లోని అంకాపూర్ కు ఒక బృందాన్ని, బోధన్ డివిజన్ లోని భూలక్ష్మిక్యాంపు నకు మరో బృందాన్ని కేటాయించారు. క్షేత్రస్థాయి సందర్శనకు బయలుదేరి వెళ్ళడానికి ముందు కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. వారికి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. నిజామాబాద్ ప్రధానంగా వ్యవసాయాధారిత జిల్లా అయినందున సాగు రంగంపై ఆధారపడి 70 శాతం మంది జీవనాలు వెళ్లదీస్తున్నారని వివరించారు. జిల్లాలో భారీ నీటి పారుదల ప్రాజెక్టు అయిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంలో ఎంతో కీలకంగా నిలుస్తోందని, అవకాశం మేరకు ఈ ప్రాజెక్టును సందర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించాలని, భూ వివాదాల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమాన్ని, ప్రజల జీవన స్థితిగతులను గమనించాలని అన్నారు. అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరిపి ఆకళింపు చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఇంచార్జి డీపీఓ నాగరాజు, సీ.పీ.ఓ రతన్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, ఆర్మూర్, బోధన్ తహసిల్దార్లు సత్యనారాయణ, విట్టల్ తదితరులు ఉన్నారు.

## ఎస్సై ప్రిలిమినరీ రాత పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు: సీపీ సాయిచైతన్య



నిజామాబాద్ నవంబర్21:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్: నగరంలో ఈనెల 29న జరగనున్న ఎస్సై ప్రాథమిక రాత పరీక్షను పక్కాగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు.

***నిజామాబాద్ నగరంలో 20 కేంద్రాలు..***

నగరంలోని 20 పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (పాత 144 సెక్షన్) ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈనెల 29వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్సై (SI) ప్రాథమిక రాత పరీక్ష జరగనుందన్నారు. పరీక్షను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు నగరంలోని 20 పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

***పరీక్ష కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో..***

?పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఇద్దరికంటే ఎక్కువ మంది గుమికూడటం నిషేధమని పోలీస్ కమిషనర్ తెలిపారు.?ఆదివారం ఉదయం 6:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. ?పరిసర ప్రాంతాల్లో ఎవరూ సౌండ్ సిస్టమ్స్ (లౌడ్ స్పీకర్లు) వినియోగించకూడదన్నారు. ప్రతి కేంద్రం వద్ద పోలీసు అధికారులతో ప్రత్యేక బందోబస్తు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేశామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

***నగరంలోని 20 పరీక్షా కేంద్రాలు..***

ఎస్ఆర్. జూనియర్ కళాశాల (గంగస్థాన్ ఫేజ్-1), ఎస్ఆర్. జూనియర్ కళాశాల (బ్యాంక్ కాలనీ, కంఠేశ్వర్), సీఎస్ఐ డిగ్రీ కళాశాల (కంఠేశ్వర్), సీఎస్ఐ జూనియర్ కళాశాల (కంఠేశ్వర్), ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (కంఠేశ్వర్?), నారాయణ జూనియర్ కళాశాల (సుభాష్‌నగర్), ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (నీలకంఠేశ్వర ఆలయ సమీపంలో), రవి ఉన్నత పాఠశాల, (సుభాష్‌నగర్), ఎస్ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాల (సు

# ఆకలి తీర్చడమే లక్ష్యం!

**- షాద్‌నగర్ ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇబ్రహీం**

**- పది రూపాయలకే కడుపునిండా భోజనం..**

**- రూ.50 వేల విలువైన సోనా మసూరి బియ్యం అందజేసిన సయ్యద్ ఇబ్రహీం**

**- షాద్‌నగర్‌లో రూ.10 భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన సయ్యద్ ఇబ్రహీం**



షాద్ నగర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర ): ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో షాద్‌నగర్ పట్టణంలో పది రూపాయలకే కడుపునిండా భోజనం అందించే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. షాద్ నగర్ ప్రముఖ రియల్టర్, వ్యాపారవేత్త సయ్యద్ ఇబ్రహీం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలు, నిరుపేదలు, కూలీలు, చిరు వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే సామాన్య ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో నిర్వాహకులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో పది రూపాయలకే భోజనం అందించడం ఎంతోమందికి ఊరటనిచ్చే విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి తన వంతు సహకారంగా సయ్యద్ ఇబ్రహీం రూ.50 వేల విలువైన సోనా మసూరి బియ్యాన్ని నిర్వాహకులకు అందజేశారు. సమాజంలో సంపాదించిన దానిలో కొంత భాగాన్ని తిరిగి సమాజానికి ఉపయోగపడేలా ఖర్చు చేయాలనే సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. భారతీయ సంస్కృతిలో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉందని, ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం ద్వారా కేవలం ఆకలిని తీర్చడమే కాకుండా ఆప్యాయత, మానవత్వం, సేవాభావాన్ని పంచినట్లవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కులమతాలు, పేదధనిక తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికీ అన్నం అందించడం అన్నదానం గొప్పతనమని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తే మరింతమంది పేదల ఆకలి తీర్చవచ్చని అభిప్రాయపడ్డారు. ఆకలితో ఎవరూ ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బద్య, శ్రీశైలం గౌడ్, గణేష్ కుమార్, పాతూరి బ్రహ్మయ్య, క్రాంతి కుమార్, రాజేందర్, నందిగామ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బసిరెడ్డి నరేందర్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుక

**- గృహప్రవేశ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**





షాద్ నగర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర ): షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు న్యూ సిటీ కాలనీలో ఫరూఖ్‌నగర్ మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి పద్మ నరేందర్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బసిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆ ఇంట్లో సిరిసంపదలు, ఆనందం ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం , సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా (కె.పి), మాజీ ఎంపీపీ మంచనపల్లి శివ శంకర్ గౌడ్ , సీనియర్ నాయకుడు రఘు నాయక్, కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్ ,కాశీనాథ్ రెడ్డి, మురళీ మోహన్ (అప్పి)జాం గారి రవి, ఏరోళ్ల శ్రీధర్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, బాలరాజు గౌడ్,కట్ట వెంకటేష్ గౌడ్,బాబు నాయక్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం, మహేందర్, తదితరులు పాలపాల్గొన్నారు.

# మాదిగ హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి

**- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగరేగుంట సునీల్ మాదిగ**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర )నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మాదిగ హక్కులసాధన కోసం మరో పోరాటానికి జాతి సిద్ధం కావాలని, పార్టీలకతీతంగా మాదిగ నాయకులంతా ఉద్యమంలో ముందుండాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, అంబేద్కర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించిన ఇందిరమ్మ బీమా పథకాన్ని స్వాగతిస్తూ, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకాన్ని తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలను పటిష్టంగా నిర్మించి, గ్రామస్థాయి వరకు సంఘాన్ని విస్తరించి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. మాదిగ హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సమాయత్తమవుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుకటి జనార్ధన్ మాదిగ, కవ్వంపల్లి రవి మాదిగ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాతరి రోజా రాణి మాదిగ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఆదరి సరిత మాదిగ, జిల్లా నాయకులు నల్ల నరేందర్ మాదిగ, సప్పిడి పోచయ్య మాదిగ, బండారీ అశోక్ మాదిగ, తాటిపల్లి బాబు మాదిగ, ప్రభాకర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కే. జి. బి. వి చిట్యాలలో న్యాయ అవగాహనా సదస్సు పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్.




భూపాలపల్లి జిల్లా 21 నవంబర్ (విజన్ ఆంధ్ర) : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో చిట్యాల కె. జి. బి. వి. పాఠశాల లో శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. మాట్లాడుతూ :- బాల్య వివాహాలు చేసుకోవద్దని, బాల కార్మికులగ ఎవ్వరు పనిచేయవద్దని పేర్కొన్నారు. ఆపదలో వున్న ఎవరైనా సరే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని వారు సూచించారు. పొక్సో నేరలకు దూరంగా వుండాలని, సైబర్ నేరల బారిన పడవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అభివృద్ధి

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**







కొత్తగూడెం బ్యూరో నవంబర్ 22(విజన్ ఆంధ్ర) : డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌గా 1976లో ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్‌తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ , 1976లో అప్పటి ప్రభుత్వం ఖనిజ సంపదకు నిలయమైన కొత్తగూడెం ప్రాంతంలో మైనింగ్ విద్య అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఐదు దశాబ్దాలుగా ఈ విద్యాసంస్థ మైనింగ్ రంగానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందిస్తోందని అన్నారు . ఇక్కడ విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు సింగరేణి, కోల్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతో పాటు దేశ విదేశాల్లో ఉన్నత పదవులు చేపట్టి సంస్థకు, ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని కొనియాడారు. పూర్వ విద్యార్థుల అనుభవం, సూచనలు, సహకారం విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అపారమైన ఖనిజ సంపద, సహజ వనరులు ఉన్నందున వాటి అన్వేషణ, వెలికితీత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలతో పాటు భూగర్భ, భూ విజ్ఞాన శాస్త్రాలపై సమగ్ర పరిశోధనలు జరిగేలా ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి విశ్వవిద్యాలయ ఏర్పాటుకు సహకరించారని తెలిపారు. దేశ ఆర్థిక అభివృద్ధికి విశేష సేవలందించిన మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వవిద్యాలయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఈ విశ్వవిద్యాలయం ద్వారా ఖనిజ వనరుల అన్వేషణ, ఆధునిక మైనింగ్ విధానాలు, సాంకేతిక పరిశోధనలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి అవసరమైన పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్, బోధనా సిబ్బంది నియామకాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. పూర్వ విద్యార్థులు సూచించిన అర్హులైన నిపుణుల పేర్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే వైస్ ఛాన్సలర్ నియామకం చేపడతామని వెల్లడించారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న పోస్టులను ఈ విశ్వవిద్యాలయానికి బదిలీ చేయడంతో పాటు అవసరమైన అదనపు పోస్టులను మంజూరు చేసి పూర్తిస్థాయి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.విశ్వవిద్యాలయానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను త్వరలో ఆమోదింపజేసి, అవసరమైన భవనాలు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, విద్యార్థులు, అధ్యాపకుల నివాస సముదాయాలు తదితర మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇందుకోసం సింగరేణి, కోల్ ఇండియా తదితర సంస్థల సహకారంతో అవసరమైన నిధులు సమీకరిస్తామని తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి, ఎన్ఎండీసీ వంటి సంస్థలు, ఐఐటీలు, ఇతర విద్యా, పరిశోధనా సంస్థల ప్రతినిధులతో హైదరాబాద్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి సమగ్ర అభివృద్ధి రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా సంస్థల సహకారంతో విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా అవకాశాలను సమకూర్చేందుకు కృషి చేస్తామని అన్నారు . పూర్వ విద్యార్థులు తమ అనుభవం, పరిచయాలను ఉపయోగించి విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహకారంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సేవలు అందించాలని మంత్రి కోరారు. మైనింగ్ రంగంలో వారు సంపాదించిన అనుభవాన్ని విద్యార్థులకు అందించడం ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయవచ్చన్నారు. పూర్వ విద్యార్థులు, జాతీయ స్థాయి సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ , కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ 50 సంవత్సరాల ప్రస్థానం ఎంతో గర్వకారణమన్నారు. ఈ విద్యాసంస్థలో చదువుకున్న పలువురు సింగరేణి, కోల్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ విద్యాసంస్థ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడం అభినందనీయమన్నారు. విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయి ఫ్యాకల్టీ, బోధనా సిబ్బంది నియామకాలు, అన్ని విభాగాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.విశ్వవిద్యాలయ పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన భారీ క్రీడా స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయని, సుమారు 50 నుంచి 60 ఎకరాల విస్తీర్ణంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తే అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు అవకాశం ఉంటుందని అన్నారు . విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.250 కోట్ల నిధుల కేటాయింపు ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, ఆ నిధులతో విశ్వవిద్యాలయ అభివృద్ధి, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడంతో పాటు సంస్థ అభివృద్ధికి సమష్టిగా కృషి చేసే వేదికగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మైనింగ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్టూడెంట్ చాప్టర్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు అసోసియేషన్ తరఫున ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ ధారా ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి అనూష, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు బిక్కి రమేష్ కుమార్, సీనియర్ పూర్వ విద్యార్థులు, మైనింగ్ రంగ నిపుణులు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజనర్సు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదు**

**- మూడుసార్లు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి హోదాకు తగినట్లు మాట్లాడాలి.. బహిరంగ క్షమాపణ చెప్పాలి**


**- మున్సిపల్ చైర్మన్ గానువ్వు చేసిన భూకబ్జాలను బాగోతంబయటకు పెడతాం**




సిద్దిపేట జిల్లా (ప్రతినిధి విజన్ )ఆంధ్రనవంబర్ 21, సిద్దిపేట రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసినకాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కడవెరుగు రాజనర్సు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, ప్రజాప్రతినిధుల స్థాయిని దిగజార్చే విధంగా బూతు పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరి కొండల్ రెడ్డి, నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరిలు మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా మూడు సార్లు బాధ్యతలు నిర్వహించిన రాజనర్సు తన హోదా, అనుభవాన్ని గుర్తుంచుకుని మాట్లాడాలని హితవు పలికారు. గతంలో ఉన్నత పదవిలో పనిచేసిన వ్యక్తి అయి ఉండి, రాజకీయంగా విభేదించే నాయకులపై అసభ్య పదజాలంతో దూషించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై రాజనర్సు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమన్నారు. సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే తొలగించి, తన తప్పును అంగీకరిస్తూ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. హరీశ్ రావుకు నిజంగా ప్రజాబలం ఉందని భావిస్తే రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్లి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. చిన్నకోడూరు ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ మాట్లాడుతూ.. 59 జీవో కింద ఉన్న భూములు, దళితులు, పేదలకు సంబంధించిన భూముల ఆక్రమణల ఆరోపణలపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట మండలం ఎన్సాన్‌పల్లి భూకబ్జాలకు సంబంధించిన అంశాలను బయటపెడతామని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ సహకారంతోనే హరీశ్ రావుకు రాజకీయంగా బలం చేకూరిందని, ఇప్పుడు ప్రజాబలం ఉందనినిరూపించుకోవాలంటే రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు.అదేవిధంగా సిద్దిపేట డివైడర్ల నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్ల జాప్యంపై కూడా కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. సమస్యలపై ప్రశ్నిస్తే సంబంధిత అధికారులు, టెండర్లు వేసిన వారిపై నిందలు మోపుతూ అసలు విషయాన్ని పక్కదారి పట్టించడం సరికాదన్నారు బి ఆర్ ఎస్ నాయకులు మూడుసార్లు మున్సిపల్ చైర్మన్‌గా పనిచేసిన రాజనర్సు తన హోదా, గౌరవాన్నికాపాడుకోవాలని,ఇకనైనాబాధ్యతాయుతంగా మాట్లాడాలని కాంగ్రెస్నాయకులుసూచించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చిన్నకోడూరు ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్, రియాజ్, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి,చిన్నకోడూరుఎఎంసి డైరెక్టర్ పాకాల భూపతి రెడ్డి, పెద్దమాతరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య పురోగతి పై సమీక్ష


**తల్లికి ఆరోగ్య పరిరక్షణకు సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి కలెక్టర్ రాహుల్ శర్మ.**



భూపాలపల్లి జిల్లా 21 నవంబర్ (విజన్ ఆంధ్ర) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యపరంగా అత్యవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ ప్రసవాలు నిర్వహించాలని, అనవసర సిజేరియన్లను నియంత్రించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, సాధారణ ప్రసవాలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ప్రభుత్వ ఆరోగ్య సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గర్భిణులు, చిన్నపిల్లలు, కౌమార బాలబాలికలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు అందించాలని సూచించారు.అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన తాజా గణాంకాలు, నెలవారీ పురోగతి, పనితీరు సూచికలతో కూడిన నివేదికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నివేదికల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వాస్తవ గణాంకాలను నిర్దీత సమయంలో సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు.అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ జిల్లాలో అమలవుతున్న మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు, హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, సంపూర్ణ టీకాల కార్యక్రమం, కుటుంబ నియంత్రణ సేవలు, క్షయ, కుష్టు వ్యాధుల నివారణ, మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రమిత వ్యాధుల పరీక్షలు, రక్తహీనత నివారణ, పోషకాహార కార్యక్రమాల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా వెంకటరత్నం, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, గైనకాలజిస్టులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హత కుటుంబానికి జీవిత బీమా పథకం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 21 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని అమరవాదిలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని, భీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామిని వివరాలను తెలియపరిచి స్వయంగా అందించాలని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 27వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్

# చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థుల ప్రతిభ... జిల్లా స్థాయికి ఎంపిక





నాంపల్లి,నవంబర్, 21(విజన్ ఆంధ్ర): విజ్ఞాన వేదిక తెలంగాణ, సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'చెకుముకి సైన్స్ సంబరాలు -- సైన్స్ ఫెస్ట్ 2026'లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో నాంపల్లి మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జెడ్పీహెచ్ఎస్ పస్నూర్, టీజీ మోడల్ స్కూల్ పెద్దపురం, గాంధీజీ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.8, 9, 10వ తరగతుల విద్యార్థులకు సైన్స్, గణితం, సామాజిక శాస్త్రం, సమకాలీన విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత వంటి అంశాలపై ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడం, ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఇప్పటికే నవంబర్ 12న పాఠశాల స్థాయి పోటీలు, నవంబర్ 21న మండల స్థాయి పోటీలు నిర్వహించగా, తదుపరి నవంబర్ 28న జిల్లా స్థాయి పోటీలు జరగనున్నాయి. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 11 నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్‌లోని కండ్లకోయ, మేడ్చల్ రోడ్డులో గల సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందనున్నారు.రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాల్లో సైన్స్ ప్రయోగాలు, సైన్స్ మిరాకిల్ షో, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, సైన్స్ పుస్తక ప్రదర్శన, సైన్స్ కార్నివాల్ వంటి పలు విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. రాబోయే జిల్లా స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలతో మమేకమైన ప్రభుత్వ సలహా దారు..సుదర్శన్ రెడ్డి

**- పార్టీ బలోపేతం, సంస్థాగత అంశాలపై చర్చలు**



ఆదిలాబాద్, బ్యూరో నవంబర్ 21( విజన్ ఆంధ్ర )చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు, భైంసా నియోజకవర్గ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డికి కూడా నాయకులు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. జిల్లాలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకులు, కార్యకర్తల సమన్వయంపై అభిప్రాయాలు పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ డీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజీవ్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ముదిరాజులంటే అంత చులకనా?

**- బూరుగుపల్లి ప్రతాపరెడ్డిపై టీఆర్ఎస్ నేత కంకణాల మల్లేష్ ఆగ్రహం**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర )నవంబర్ 21 : ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన నాయకులను కించపరిచే విధంగా మాట్లాడటం తగదని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కంకణాల మల్లేష్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన బూరుగుపల్లి ప్రతాపరెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ మూడుసార్లు గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సమయంలో కొట్టాల యాదగిరి ఆయనకు అండగా నిలిచి, పార్టీ విజయానికి కృషి చేశారని గుర్తుచేశారు. అలాంటి నాయకుడిని విమర్శించే ముందు బూరుగుపల్లి ప్రతాపరెడ్డి గత రాజకీయ పరిస్థితులను ఒకసారిఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. అప్పట్లో కొట్టాల యాదగిరి పార్టీకి చేసిన సేవలను గుర్తించకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీ మారిన వ్యక్తి, పార్టీకి విధేయంగా ఉంటూ పనిచేసిన నాయకులపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొట్టాల యాదగిరి నిబద్ధత, నీతి, నిజాయితీతో రాజకీయాల్లోకొనసాగారని, కేసీఆర్‌కు వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడిని విమర్శించడంప్రతాపరెడ్డికి తగదన్నారు. ముదిరాజు సామాజిక వర్గాన్ని తక్కువగా చూసే ధోరణిని విడనాడాలని, రాజకీయ విమర్శలు చేసేటప్పుడు వ్యక్తుల స్థాయిని, గత సేవలను గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆకాశం వైపు ఉమ్మివేస్తే తిరిగి మన ముఖంపైనే పడుతుందనే విషయాన్ని ప్రతాపరెడ్డి గుర్తుంచుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఇకనైనా వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి, హుందాగా రాజకీయాలు చేయాలని సూచించారు. ఇలాంటి వ్యాఖ్యలు, విమర్శలుపునరావృతమైతేగజ్వేల్నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రక్షణ సేన కార్యకర్తలు, ముదిరాజు సంఘం కార్యకర్తలు తగిన రీతిలో నిరసన వ్యక్తం చేస్తారని కంకణాల మల్లేష్ హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ఫోటోగ్రాఫర్ కుడుతాల రమేష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని టి ఎస్ పి జే ఏ రాష్ట్ర ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించగా రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో మన తెలంగాణ ఫోటో గ్రాఫర్ కుడుతాల రమేష్ కు రాష్ట్ర కన్సోలేషన్ అవార్డు లభించింది.శనివారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు జాతీయ నాయకులు దేవులపల్లి అమర్ చేతుల మీదుగా రమేష్ అవార్డును అందుకున్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- : ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి**

**- ఆదిలాబాద్ పట్టణంలో సుమారు 3 వేల మందికి కొత్త చేయూత పింఛన్లు..**

**- జిల్లావ్యాప్తంగా 14,549 మంది అర్హుల గుర్తింపు**

**- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తొలిరోజే 5,536 కుటుంబాల నమోదు**



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. గతంలో వివిధ కారణాలతో పింఛన్లు పొందలేక ఇబ్బందులు పడుతున్న అర్హులను గుర్తించి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్‌టీయూ భవన్ హాల్‌లో గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలతో పింఛన్లు అందక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించినట్లు తెలిపారు. పింఛన్ల కోసం దరఖాస్తులను పరిష్కరించి అర్హులకు పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏ శాఖలోనైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే వాటిని గుర్తించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం కార్డులు మంజూరు చేస్తోందన్నారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ వినియోగానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయ వివక్షకు తావులేకుండా అర్హులందరికీ ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, డ్వాక్రా మహిళలు కుట్టే పాఠశాల యూనిఫాంలకు గతంలో మీటరుకు రూ.50 చెల్లించగా ప్రస్తుతం రూ.75కు పెంచినట్లు తెలిపారు. భవిష్యత్తులో మహిళలకు నాణ్యమైన చీరలు, పిల్లలకు దుస్తులు అందించే చర్యలు చేపడతామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, విద్య ద్వారానే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో కొత్త పింఛన్ల కోసం సుమారు 15 వేల దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి 14,549 మంది అర్హులను గుర్తించినట్లు వెల్లడించారు. దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 28 ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. కొన్ని ధ్రువపత్రాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి మరో వారం నుంచి 15 రోజుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులందరికీ ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. పెండింగ్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చే నెల నుంచి అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 80 నమోదు శిబిరాలు ఏర్పాటు చేయగా, తొలిరోజే 5,536 కుటుంబాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో నామినీలకు రూ.5 లక్షల బీమా పరిహారం అందేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వివరించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనూ నాలుగు శిబిరాలను ప్రారంభించి విడతలవారీగా అన్ని వార్డులు, కాలనీల్లో నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వార్డు అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వార్డు కౌన్సిలర్లు, సూపర్‌వైజర్ల సమక్షంలో నమోదు చేపడుతున్నామన్నారు. అర్హులైన కుటుంబాలు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబరుతో పాటు కుటుంబ యజమాని, నామినీ వివరాలను నమోదు కోసం తీసుకురావాలని సూచించారు. బీమా మొత్తంలో నామినీలకు కేటాయించాల్సిన వాటాలను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. నమోదు పూర్తయిన అనంతరం సంబంధిత మొబైల్ నంబరుకు ట్రాన్సాక్షన్ ఐడీ సందేశం వస్తుందని వివరించారు. ఎన్నికల తర్వాత ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం ప్రజలందరిదని, ఓటు వేసిన వారితో పాటు ఓటు వేయని వారికి కూడా సమానంగా సేవ చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు, తలసేమియా బాధితులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ చేయించుకుంటున్న నిరుపేదలు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్య సమస్యలు ఎంతో బాధాకరమన్నారు. ఇలాంటి వారికి పింఛన్ ఎంతో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ఏడెనిమిదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న సుమారు నాలుగున్నర లక్షల మంది అర్హులకు పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. పింఛన్ కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, అభాగ్యులు ఆత్మగౌరవంతో జీవించేందుకు కల్పించే భరోసా అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పటికీ, పేదల కష్టాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరాన్ని సభలో ప్రస్తావించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి, మంత్రులు, కేంద్ర ప్రభుత్వ పెద్దలు, ప్రధానమంత్రిని కలిసి నియోజకవర్గానికి అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తున్నట్లు పాయల్ శంకర్ తెలిపారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు, పారిశ్రామిక పార్కు అభివృద్ధి వంటి కీలక అంశాల సాధనకు నిరంతరం ప్రయత్నిస్తున్నానన్నారు. జిల్లాకు పరిశ్రమలు వస్తే యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఆర్థికాభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. తనపై ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని, ఆదిలాబాద్ అభివృద్ధి చెందడం, ప్రజల జీవితాల్లో మార్పు రావడమే తనకు ముఖ్యమన్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపవచ్చన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యాలుగా నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. భర్తలను కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులతో ఏళ్లుగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న నిరుపేద మహిళలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో సుమారు మూడు వేల మందికి కొత్త పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. పట్టణంలో ఇంకా అనేక నిరుపేద కుటుంబాలు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటివరకు ఇళ్లు పొందని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు అతిథులు పథకం బ్రోచర్లను అందజేశారు. చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నరసయ్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్‌సిన్ అందన్, ఆత్మ చైర్మన్ సంతోష్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్ర, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డీఆర్‌డీఏ పీడీ రాథోడ్ రవీందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా!

**- పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం**



షాద్ నగర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర ): ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకువచ్చింది. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా ప్రయోజనం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కరపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ పథకం వర్తిస్తుంది. ప్రతి పేద కుటుంబానికి భరోసా... ప్రతి ఇంటికి ఆర్థిక రక్షణ... ప్రతి కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కల్పించడమే ఈ పథకం లక్ష్యం.

***షాద్‌నగర్‌లోని 18, 2వ వార్డుల్లో పథకం ప్రారంభం***

ఈరోజు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు, 2వ వార్డుల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్, 2వ వార్డు కౌన్సిలర్ బచ్చలి నరేష్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు పెంటయ్య ఖాన్, తంగడపల్లి శంకర్, చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, పాపిరెడ్డి, షర్ఫుద్దీన్, వాసు, శ్యాంసుందర్, అడ్వకేట్ కత్తి చంద్రశేఖర అప్ప, భూషణం, నరేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

***ఈప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా!***

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకువచ్చింది. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా ప్రయోజనం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కరపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ పథకం వర్తిస్తుంది. ప్రతి పేద కుటుంబానికి భరోసా... ప్రతి ఇంటికి ఆర్థిక రక్షణ... ప్రతి కుటుంబానికి భవిష్యత్తుపై నమ్మకం కల్పించడమే ఈ పథకం లక్ష్యం.

***షాద్‌నగర్‌లోని 18, 2వ వార్డుల్లో పథకం ప్రారంభం***

ఈరోజు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు, 2వ వార్డుల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్, 2వ వార్డు కౌన్సిలర్ బచ్చలి నరేష్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖదీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు పెంటయ్య ఖాన్, తంగడపల్లి శంకర్, చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, పాపిరెడ్డి, షర్ఫుద్దీన్, వాసు, శ్యాంసుందర్, కత్తి చంద్రశేఖర అప్ప, భూషణం, నరేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పథకంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు.

# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన సుదర్శన్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. శనివారం ఎస్టీయూ భవన్ లో కార్యక్రమం అనంతరం సుదర్శన్ రెడ్డి తో పాటు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయయాన్ని సందర్శించారు. వారికి కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులతో కలిసి పుష్పగుచ్ఛమందించి ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు , పార్టీ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి...

**- ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి**

**- రిజర్వాయర్ల నిర్మాణంలో మరింత వేగం పెంచాలి..**

**- అదనపు కార్మికులను నియమించాలి**



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు అమృత్ పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డికి పలువురు చై

# ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా రక్షణ

**- పులుమద్దిలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం**
**- 18 నుండి 59 సంవత్సరాల లోపు వారు అర్హులు**
**- ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వ్యక్తి యొక్క ఆధార్ ఫోన్ నెంబర్ కు లింక్ తప్పనిసరి**
**- పులుమద్ది గ్రామ సర్పంచ్ బోయిని శ్వేత శివయ్య ముదిరాజ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం రక్షణ కల్పిస్తుందని పులుమద్ది గ్రామ సర్పంచ్ బోయిని శ్వేత శివయ్య ముదిరాజ్ అన్నారు. ఐదు లక్షల జీవిత బీమా కుటుంబానికి ఎంతో అండగా ఉంటుందని ఆమె తెలిపారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల పులుమద్ది గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభమయ్యింది. ఉప సర్పంచ్ రాజు పంచాయతీ సెక్రెటరీ దోనేపూడి శిల్ప వార్డు మెంబర్లు అనిత శ్రీనివాస్ పిఏసిఎస్ డైరెక్టర్ భుజంగం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు దరఖాస్తులు తీసుకొని, ఆన్లైన్ ఎంట్రీ కోసం క్యాంప్ ఏర్పాటు చేశామని ఆమె స్పష్టం చేశారు. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వ్యక్తి 18 సంవత్సరాలకు పైబడి 59 సంవత్సరాలకు లోబడి కచ్చితంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి ఆధార్ కార్డు జిరాక్స్ లు రేషన్ కార్డులో ఉన్న వారందరివి రేషన్ కార్డు జిరాక్స్ ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తప్పనిసరి తీసుకొని రావాలని ఆమె సూచించారు. నామినీలుగా మీ రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల నుండి ఎవరిని ఎంచుకోవాలి(18-59 సం) అనేది ముందే నిర్ణయించుకొని రావాలని ఆమె చెప్పారు. ఇన్సూరెన్స్ చేయించుకోదల్చుకున్న వ్యక్తి యొక్క లిఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్లి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు. ఒకవేళ ఫోన్ నెంబర్ ఆధార్ కు కాకపోయినా, ఆ ఫోన్ నంబర్ పని చేయకపోయినా వీలైనంత త్వరగా సర్దుబాటు చేసుకోవాలని ఆమె హితవు పలికారు.

# పెట్ ఫెడ్ హైదరాబాద్‌కు జిగ్లీ పెట్ కేర్ 'పవర్డ్ బై' భాగస్వామ్యం




హైదరాబాద్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : హైటెక్ సిటీలోని నోవోటెల్ గార్డెన్స్‌లో నవంబర్ 21, 22 తేదీల్లో జరుగుతున్న తొలి పెట్ ఫెడ్ హైదరాబాద్ 2026కు భారతదేశపు తొలి ఓమ్నిచానల్ పెట్ కేర్ బ్రాండ్ జిగ్లీ పెట్ కేర్ 'పవర్డ్ బై' భాగస్వామిగా వ్యవహరిస్తోందని జిగ్లీ పెట్ కేర్ సీఈఓ సౌరభ్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు జంతువుల కోసం గ్రూమింగ్ సేవలు, పశువైద్యుల సంప్రదింపులు, పోషకాహారం, ట్రీట్స్, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితరాలను పరిచయం చేస్తోందని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పెట్ పేరెంటింగ్, జంతువుల ఆరోగ్యం, సమగ్ర సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. పెట్ పేరెంట్స్‌తో నేరుగా అనుసంధానమవుతూ నాణ్యమైన పోషకాహారం, నిపుణుల వైద్య సేవలు, ప్రొఫెషనల్ గ్రూమింగ్‌ను మరింత మందికి చేరువ చేయనున్నట్లు తెలిపారు.

# దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాలు తప్పనిసరిగా అధికారికంగా నమోదు చేసుకోవాలి.

**- నవంబర్ 23లోపు సంఘాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు సమర్పించాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



గద్వాల నవంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంఘాలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాలు తమ సంస్థలను మహిళా, శిశు ,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో అధికారికంగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న సంబంధిత సంఘాలు తమ సంస్థల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల ప్రతులు, సంఘం కార్యవర్గ సభ్యుల వివరాలు,ఇతర సభ్యుల జాబితా తదితర అవసరమైన సమాచారాన్ని సమర్పించాలని సూచించారు. ఈ వివరాలను జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమాధికారి కార్యాలయంలోని రూమ్ నంబర్ జి-33లో 2026 నవంబర్ 23వ తేదీలోపు అందజేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించే సమన్వయ సమావేశాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాల్లో అధికారికంగా నమోదు చేసుకున్న సంఘాలకు భాగస్వామ్యం కల్పించడంతో పాటు,దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల్లో సంఘాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని సంబంధిత సంఘాల ప్రతినిధులు నిర్ణీత గడువులోగా తమ సంస్థల వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మరిన్ని వివరాల కోసం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# అదనపు కలెక్టర్ గా పి.కృష్ణ బాధ్యతలు స్వీకరణ

**- ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం..**



గద్వాల నవంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా పి.కృష్ణ పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అప్పగించిన బాధ్యతలను పూర్తి అంకితభావంతో, నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి స్థానిక సంస్థలు ఎంతో కీలకమని, ఈ దిశగా మరింత సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ పంచాయతీలు,మండల పరిషత్‌లు,మున్సిపాలిటీల పరిధిలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు.గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ సేవలను మెరుగుపరచడం,పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారులు,డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని చెప్పారు.గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానిక సంస్థల పనితీరును పరిశీలించడంతో పాటు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనలో తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని పి.కృష్ణ ఈ సందర్భంగా వెల్లడించారు.

# పవిత్రోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్



శేరిలింగంపల్లి.నవంబర్ 21:(విజన్ ఆంధ్ర) : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ పఅలివేలు మంగా, పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన పవిత్రోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ సుబ్బారావు, సంజీవయ్య, రాంబాబు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగ రమేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలతో ప్రశ్నిస్తే అక్రమ కేసులా ?

**- జిల్లా కలెక్టర్ స్పందిస్తారా? లేదా?**
**- ఎమ్మెల్యేకు ప్రత్యేక రాజ్యాంగాలు ఏమైనాఉన్నాయా ?**
**- ఎన్ని అక్రమ కేసులైన ఎదుర్కోవడానికి సిద్ధం ఎస్ పీ కే సాగర్.**
**- ఆధారాలతో అక్రమాలను బయటపెట్టినా నేటి వరకు మున్సిపల్ కమిషనర్‌పై, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ పీడీపై చర్యలేవి ?**



భూపాలపల్లి జిల్లా 21 నవంబర్ (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యలపై, ప్రభుత్వ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాలపై ఆధారాలతో ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కు. కానీ అక్రమాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులకు గురిచేయడం ఏ విధమైన పాలనకు నిదర్శనం? భూపాల్లిలో రాజ్యాంగం, చట్టాలు అందరికీ సమానంగా అమలవుతున్నాయా? లేక ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక రాజ్యాంగాలు ఏమైనా ఉన్నాయా? అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.పీ.కే. సాగర్ ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ :- భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై తాను ఆధారాలతో పలు అంశాలను ప్రజల ముందుకు తీసుకువచ్చానని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక, వార్డు స్థాయిలో అధికారిక విధుల నిర్వహణ, వార్డ్ ఆఫీసర్ లాగిన్ ఐడీ వినియోగం, మొబైల్ నంబర్ అనుసంధానం, లబ్ధిదారుల ఫొటోల అప్‌లోడింగ్, క్షేత్రస్థాయి పరిశీలన, బిల్లుల మంజూరు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ అంశాలపై ఆధారాలతో ప్రశ్నించినప్పటికీ ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్‌పై, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ పీడీపై ఎలాంటి చర్యలు జిల్లా కలెక్టర్ తీసుకున్నారో ప్రజలకు స్పష్టత లేదని అన్నారు. ఫిర్యాదులపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని, విచారణ ప్రారంభమైందా లేదా, బాధ్యులపై చర్యలు తీసుకున్నారా లేదా అనే విషయాలను జిల్లా యంత్రాంగం వెల్లడించాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు ఈ అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలి. పేదలకు అందాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శకంగా అమలవుతోందా? అర్హులైన పేదలకు న్యాయం జరుగుతోందా? వార్డు స్థాయిలో అధికారిక బాధ్యతలు ఎవరు నిర్వహిస్తున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం లేదా బెదిరింపులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వార్డ్ ఆఫీసర్ లాగిన్ వివరాలు, మొబైల్ నంబర్ అనుసంధానం, ఫొటో అప్‌లోడ్లు, ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు, లబ్ధిదారుల ఎంపిక వివరాలు, బిల్లుల మంజూరు వివరాలను పరిశీలించాలి. మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ పీడీ పాత్రపై విచారణ జరిపి పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవరి వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు, రాజకీయ ప్రభావాలకు లోబడి ఉండకూడదు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని ఎస్.పీ.కే. సాగర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..

**- విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే నాయిని..**
**- కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.20 లక్షలతో నిర్మించిన సెమినార్ హాల్ ప్రారంభం..**
**- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజానికి తిరిగి సేవ చేయాలి: ఎంపీ కడియం కావ్య**



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 21( విజన్ ఆంధ్ర ) : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సెమినార్ హాల్‌ను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య గారు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఐఏఎస్ గారు పాల్గొన్నారు. మొదటగా సెమినార్ హాల్ ఎదుట ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రిబ్బన్ కట్ చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, ఆధునిక సదుపాయాలు కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ఇప్పటికే సిద్ధం చేసి సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, విద్యార్థినుల హాస్టల్ తదితర అవసరాలను గుర్తించి, వాటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించడంతో పాటు కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వరంగల్ విద్యా రంగ అభివృద్ధి కోసం ఎంపీ కడియం కావ్య గారితో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సమష్టిగా పనిచేస్తేనే విద్యాసంస్థలకు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలకు పెట్టుబడి వంటిదని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య ఎంత ఉందనే దానికంటే, కళాశాలలకు ఎంతమంది విద్యార్థులను రప్పించి నాణ్యమైన విద్య అందించగలుగుతున్నామనేదే ముఖ్యమని అన్నారు. కళాశాల విద్యార్థులే కాకుండా, బయట ఉండి వివిధ కారణాలతో చదువుకునే యువత అవసరాలను కూడా గుర్తించాలని సూచించారు. విద్యార్థులందరినీ మన పిల్లలుగా భావించి వారి భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థల అభివృద్ధి కోసం తాను పార్లమెంట్‌లో నిరంతరం ప్రస్తావిస్తున్నానని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి పీఎం ఉషా, రూసా వంటి పథకాల కింద మరిన్ని నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని చెప్పారు. విద్యాసంస్థలకు అవసరమైన నిధులు, పరిశోధన సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన కోసం విద్యార్థులు, అధ్యాపకులు తమ అవసరాలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు ఎదురైనప్పుడు మొహమాటపడకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా ప్రభావానికి లోనై విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు సమాజానికి తిరిగి తమ వంతు సేవ చేయాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా సమాజం మనకు చేసిన మేలును తిరిగి సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు. డబ్బుతోనే సాయం చేయాల్సిన అవసరం లేదని, తమ అనుభవాన్ని, సమయాన్ని పేద విద్యార్థులకు అందించడం కూడా గొప్ప సేవ అని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను మరింత అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలి

**- ఇసుకను ఉచితంగా సరఫరా చేయనున్న ప్రభుత్వం.**
**- కంపెనీలతో మాట్లాడి తక్కువ ధరకే సిమెంట్ సరఫరాకు కృషి**
**- తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్**



ఎర్రవల్లి నవంబర్ 21( విజన్ ఆంధ్ర బ్యూరో) : ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని తిమ్మాపూర్, ఏక్తాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఎండి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇప్పటికే ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా రెండో విడతలో 2000 చొప్పున ఇండ్ల మంజూరుకు అవకాశం కల్పించిందన్నారు. మొదటి విడతలో మంజూరై కప్పు స్థాయిలో కొన్ని ఇండ్ల నిర్మాణాలు ఆగిపోవడానికి గల కారణాలను లబ్ధిదారులతో తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వివిధ దశల్లో కలిపి మొత్తం రూ.5 లక్షలను ఇస్తుండడంతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు ఎండి గౌతమ్ తెలిపారు. ప్రభుత్వం తరఫున ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని లబ్ధిదారులు కేవలం రవాణా చార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. పలు సిమెంట్ కంపెనీలతో ప్రభుత్వం మాట్లాడి రూ.230కే బస్తా సిమెంటును లబ్ధిదారులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కొంతమంది కలిసి బెనిఫిషర్ యాప్ లో ఒక్కొక్కరు కనీసం 50 బస్తాల చొప్పున సిమెంట్ బుక్ చేసుకుంటే కంపెనీలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మేస్త్రీల కొరత, ఇతరాత్ర ఏమైనా సమస్యలుంటే వాటిని అధిగమించి లబ్ధిదారులు ఇండ్లను పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకునేలా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ ఎండి గౌతమ్ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకున్న పలువురు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.5 లక్షలతోపాటు లబ్ధిదారులు తమ చేతి నుంచి ఇంటి నిర్మాణానికి చేసిన ఖర్చు గురించి ఆరా తీశారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే ఎక్కువ ఖర్చు లేకుండా ఉంటుందన్నారు. కప్పు స్థాయిలో నిర్మించిన పలు ఇండ్లను కూడా ఎండి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, జడ్పీ సీఈవో నాగేంద్రం, ఈడియం శివ, ఇతర అధికారులు, తదితరులున్నారు.

# సహజ సిద్ధమైన ఆహార పదార్థాలపై వినియోగదారుల్లో ఆసక్తి




హైదరాబాద్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : సహజ సిద్ధమైన ఆహార పదార్థాలపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో టాటా సాల్ట్ హిమాలయన్ రాక్ సాల్ట్‌కు ఆదరణ పెరుగుతోందని సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి సహజ ఖనిజాలు స్వల్ప పరిమాణంలో ఉంటాయని పేర్కొన్నారు. ఉప్పులో కనిపించే సహజ రంగులకు ఖనిజ కణాలే కారణమని, ప్రయోగశాల పరీక్షల్లో తమ ఉత్పత్తిలో కృత్రిమ ఆహార రంగులు లేవని నిర్ధారణ అయిందని వెల్లడించారు. సంబంధిత నాణ్యత, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తి ఉందని తెలిపారు. వంటకాల తయారీలో, చివరగా ప్రత్యేక రుచి అందించేందుకు కూడా దీనిని ఉపయోగించవచ్చని పేర్కొన్నారు. వినియోగదారులకు సహజ ఖనిజాలతో కూడిన నాణ్యమైన ఉత్పత్తిని అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పాఠశాలల అభివృద్ధికి యూఎస్‌టీ సంస్థ సహకారం అభినందనీయం..

***విద్యార్థులు చదువుకున్న పాఠశాలలను మర్చిపోకుండా సమాజ సేవలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే నాయిని...***




హనుమకొండ, జిల్లా ప్రతినిధి నవంబర్ 21(విజన్ ఆంధ్ర) : యూఎస్‌టీ సంస్థ సహకారంతో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో , యువ నాయకులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక ప్రోత్సాహంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మార్కజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాయంపేట ప్రభుత్వ పాఠశాలలకు పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సి ఎస్ ఆర్ ద్వారా ఆర్వో వాటర్ ప్లాంట్లు, కంప్యూటర్లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూఎస్‌టీ సంస్థ తరఫున విచ్చేసిన విజయ్ కుమార్ తో పాటు వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తాము చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకొని, అక్కడి విద్యార్థుల అభ్యున్నతి కోసం ముందుకు వచ్చి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. మంచి ఉద్యోగాలు, ఉన్నత స్థాయికి చేరుకున్న ప్రతి ఒక్కరూ తాము చదువుకున్న పాఠశాలలు, కళాశాలలు, సొంత ప్రాంతాలను మర్చిపోకుండా తమకు తోచిన సహాయం చేయాలని సూచించారు.మన జీవితంలో సంపాదించిన ప్రతి రూపాయిలో కొంత భాగాన్ని సమాజ సేవకు కేటాయించాలని, పేదలకు ఉచితంగా సేవలందించినప్పుడే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. వృత్తిపరంగా ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా సమాజం పట్ల బాధ్యతను మరచిపోకూడదని, ముఖ్యంగా పేద విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, తనతో పాటు చదువుకున్న స్నేహితులు ఇప్పటికీ రెండేళ్లకోసారి కలుసుకుంటూ తమకు సాధ్యమైన రీతిలో సమాజానికి, పేదలకు సహాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, క్రీడలకు కూడా ప్రోత్సాహం అందిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. వరంగల్ జిల్లాను విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని, 

# ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి పెద్దపీట.....

**- ఎమ్మెల్యేపాయ ల శంకర్, మున్సిపల్ చైర్మన్బండారి అనూష సతీష్**

**- 49 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు..**

**- రూ.29 కోట్లతో పనులు పురోగతిలో**

**- రూ.43 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయి**

**- మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్**



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈరోజు పట్టణంలోని వార్డు నంబర్ 3, జీఎస్ స్టేట్ తిరుపల్లి ప్రాంతంలో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్థానిక కౌన్సిలర్ ఆదిత్య ఖండేష్కర్ లతో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ,మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం, పారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణంలో సుమారు రూ.29 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మరో రూ.43 కోట్ల విలువైన అభివృద్ధి పనులు టెండర్ దశలో ఉన్నాయని వెల్లడించారు. ఈ పనులు కూడా త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని మొత్తం 49 వార్డుల్లోనూ అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఏ ఒక్క వార్డును నిర్లక్ష్యం చేయకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ధ్యేయమని అన్నారు. ఆదిలాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా సంబంధిత అధికారులకు సూచనలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలే ప్రాధాన్యతగా, ప్రతి వార్డులో అభివృద్ధి కనిపించేలా సమష్టిగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, వార్డు కౌన్సిలర్ ఆదిత్య ఖండేశ్వర్, జీఎస్ స్టేట్ సొసైటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21( విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో నిర్వహించిన సచిన్ రెడ్డి హేమాంజ వివాహ వేడుకకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి తో కలిసి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా అభినందించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. లిఈ వివాహ వేడుకలో జిల్లా ముఖ్య నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రముఖులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిలాబాద్ పట్టణం లోని కేసీబీ గార్డెన్‌లో ఘనంగా వివాహ వేడుక

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి**



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని కేసీబీ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. నేహా వెడ్స్ కళ్యాణి గార్ల వివాహ వేడుకకు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సంతోషంగా, సుఖంగా, అన్యోన్యంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం కంది శ్రీనన్న పెళ్లి కానుకను బహుకరించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి వివాహ వేదికకు చేరుకోగానే బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వధూవరుల కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి వేడుకల్లో అందరితో కలివిడిగా ఉంటూ, ఆప్యాయంగా పలకరించడం కంది శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకత. ఏ శుభకార్యమైనా, కష్టమైనా తమ ఇంటి వ్యక్తిలా అందుబాటులో ఉంటారని స్థానికులు, కార్యకర్తలు అనుకున్నారు. ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేషనల్ హెల్త్ మిషన్‌లో 33 పోస్టుల జాబితా విడుదల

***అభ్యంతరాలు ఉంటే నవంబర్ 25 సాయంత్రం 5 గంటలలోపు తెలియజేయాలి. డి ఎం అండ్ హెచ్ ఓ. ణతీ సిహెచ్. మధుసూదన్.***



భూపాలపల్లి జిల్లా 20 నవంబర్ (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ (చీనవీ) కింద వివిధ క్యాడర్లలో 33 పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీహెచ్. మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు.సదరు ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, ఎఫ్-25, సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాల సముదాయంలోని నోటీస్ బోర్డులో, అలాగే జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.bhoopalpally.telangana.gov.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ మెరిట్ జాబితాను పరిశీలించుకోవాలని, మెరిట్‌కు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 23వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం ఎలాంటి అభ్యంతరాలను స్వీకరించబోమని, గడువు తర్వాత వచ్చిన అభ్యంతరాలను ఎంపిక ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోబోమని డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు.

## గొత్తికోయ గూడానికి 'భీమ్ జి నగర్'గా నామకరణం చేసిన సీఐ శ్రీనివాస్



భూపాలపల్లి జిల్లా 20 నవంబర్ (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి మండలం దూదేకులపల్లి శివారులోని గొత్తికోయ గూడాన్ని సీఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి జీవన స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ గూడానికి ప్రత్యేక పేరు పెట్టాలని గొత్తికోయలు ఎంతో గౌరవంగా కోరగా సీఐ స్పందించి 'భీమ్ జి నగర్'గా నామకరణం చేశారు. మీ ఏ సమస్య వచ్చినా తక్షణ మీరు మమ్ములు సంప్రదించవచ్చు అని వారితో అన్నారు. అక్కడ ఉన్న ప్రజలు వాళ్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి**

**- చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ బీమాతో నిరుపేదలకు ఆర్థిక భరోసా**



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 21 (విజన్ ఆంధ్ర)ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అండగా నిలిచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేయూత ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

***నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడొద్దు***

చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత పరిస్థితి దయనీయంగా ఉందని ఆకాష్ కొల్లూరు అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం, నియామక ప్రక్రియలో సమస్యలు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

***140 కోట్ల జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన ఎక్కడ?***

దేశంలో సుమారు 140 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందని విమర్శించారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువతకు సైతం తగిన ఉద్యోగాలు లభించకపోవడం ఆందోళనకరమన్నారు. ఉద్యోగాల కల్పన ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా యువతకు ఉపాధి భద్రత కల్పించేలా ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

***కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఏది?***

రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడంలో విఫలమయ్యాయని ఆకాష్ కొల్లూరు విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై సరైన జవాబుదారీతనం చూపడం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అసలైన నిర్ణేతలని, పాలకులను ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు.

***జర్నలిస్టులకు పే స్కేల్ అమలు చేయాలి***

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, ప్రభుత్వాల పనితీరును ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవంతో పాటు ఆర్థిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు పే స్కేల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని, అర్హులైన జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక విధానాలు తీసుకురావాలని కోరారు.

***సామాన్యులకూ రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలి***

రాజకీయాలు కొంతమంది చేతుల్లోనే ఉండకూడదని, సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులకు సైతం ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశం కల్పించాలన్నదే తెలంగాణ రక్షణ సేన పార్టీ లక్ష్యమని ఆకాష్ కొల్లూరు వివరించారు. గల్లీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అవసరమైతే ఢిల్లీ వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించడం, పాలకుల నుంచి సమాధానాలు రాబట్టడం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే తమ రాజకీయ విధానమన్నారు.

***నా ఆలోచనలు నచ్చితేనే ఓటు వేయండి!***

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని గుడ్డిగా కోరడం లేదని, ముందుగా తన ఆలోచనలు, ఆశయాలు, ప్రజా సమస్యలపై తనకున్న నిబద్ధతను పరిశీలించాలని పట్టభద్రులకు ఆకాష్ కొల్లూరు విజ్ఞప్తి చేశారు. "నేను సరైన అభ్యర్థినని మీరు భావిస్తేనే మీ విలువైన ఓటును నాకు వేయండి. నా మాటలను మాత్రమే నమ్మకుండా నా ఆలోచనలను పరిశీలించండి. ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడగలననే నమ్మకం మీకు కలిగితేనే నన్ను ఆదరించండి" అని కోరారు. శాసనమండలిలో అవకాశం లభిస్తే నిరుద్యోగుల సమస్యలు, విద్యారంగ సంస్కరణలు, యువతకు ఉపాధి అవకాశాలు, జర్నలిస్టుల ఆర్థిక భద్రత, సామాన్యుల హక్కులపై నిరంతరం గళం విప్పుతానని హామీ ఇచ్చారు.

***పట్టభద్రులు ఆలోచించాల్సిన అంశాలు ఇవే!***

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ముందు పట్టభద్రులు కొన్ని కీలక అంశాలను ఆలోచించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువతకు ఉపాధి అవకాశాలు అందుతున్నాయా? ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య లభిస్తోందా? నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా? జర్నలిస్టులకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారా? పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే నాయకత్వం అవసరమా? అనే ప్రశ్నలను ప్రతి ఓటరు తనకు తాను వేసుకోవాలన్నారు. ఎన్నికలు అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదని, మన భవిష్యత్తును నిర్ణయించే నాయకుడిని ఎన్నుకోవడమని పేర్కొన్నారు. అభ్యర్థుల హామీలను, ఆలోచనలను, ప్రజా సమస్యలపై వారి నిబద్ధతను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన షాద్‌నగర్ ఇన్‌చార్జి సీమల రమేష్, పార్టీ ఇన్‌చార్జి రగన్న, మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు రసియా బేగం, యువజన విభాగం అధ్యక్షుడు ఇమాం, టౌన్ ప్రెసిడెంట్ అంజన, మండల అధ్యక్షుడు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల గొంతుకగా శాసనమండలిలో అడుగుపెడతా!

**- విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యం..**

**- యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తా:**

**- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆకాష్ కొల్లూరు**



షాద్‌నగర్, నవంబర్ 21(విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పించడం, సామాన్యులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆకాష్ కొల్లూరు స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున ప్రజా సమస్యలే ఎజెండాగా ఎన్నికల బరిలో నిలిచానని, శాసనమండలిలో అడుగుపెడితే నిరుద్యోగులు, విద్యార్థులు, జర్నలిస్టులు, సామాన్య ప్రజల గొంతుకగా నిలుస్తానని ప్రకటించారు. షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యావ్యవస్థలో అనేక సమస్యలు పేరుకుపోయాయని, విద్య సామాన్యులకు అందని భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పెరుగుతున్న ఫీజులు తల్లిదండ్రులకు భారంగా మారుతుండగా, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతోందన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

***నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడొద్దు***

చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత పరిస్థితి దయనీయంగా ఉందని ఆకాష్ కొల్లూరు అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం, నియామక ప్రక్రియలో సమస్యలు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. యువతకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

***140 కోట్ల జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన ఎక్కడ?***

దేశంలో సుమారు 140 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనపై చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందని విమర్శించారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువతకు సైతం తగిన ఉద్యోగాలు లభించకపోవడం ఆందోళనకరమన్నారు. ఉద్యోగాల కల్పన ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా యువతకు ఉపాధి భద్రత కల్పించేలా ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

***కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఏది?***

రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడంలో విఫలమయ్యాయని ఆకాష్ కొల్లూరు విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై సరైన జవాబుదారీతనం చూపడం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అసలైన నిర్ణేతలని, పాలకులను ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు.

***జర్నలిస్టులకు పే స్కేల్ అమలు చేయాలి***

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజం రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, ప్రభుత్వాల పనితీరును ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవంతో పాటు ఆర్థిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు పే స్కేల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని, అర్హులైన జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక విధానాలు తీసుకురావాలని కోరారు.

***సామాన్యులకూ రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలి***

రాజకీయాలు కొంతమంది చేతుల్లోనే ఉండకూడదని, సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులకు సైతం ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశం కల్పించాలన్నదే తెలంగాణ రక్షణ సేన పార్టీ లక్ష్యమని ఆకాష్ కొల్లూరు వివరించారు. గల్లీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అవసరమైతే ఢిల్లీ వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల తరఫున ప్రశ్నించడం, పాలకుల నుంచి సమాధానాలు రాబట్టడం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే తమ రాజకీయ విధానమన్నారు.

***నా ఆలోచనలు నచ్చితేనే ఓటు వేయండి!***

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని గుడ్డిగా కోరడం లేదని, ముందుగా తన ఆలోచనలు, ఆశయాలు, ప్రజా సమస్యలపై తనకున్న నిబద్ధతను పరిశీలించాలని పట్టభద్రులకు ఆకాష్ కొల్లూరు విజ్ఞప్తి చేశారు. "నేను సరైన అభ్యర్థినని మీరు భావిస్తేనే మీ విలువైన ఓటును నాకు వేయండి. నా మాటలను మాత్రమే నమ్మకుండా నా ఆలోచనలను పరిశీలించండి. ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడగలననే నమ్మకం మీకు కలిగితేనే నన్ను ఆదరించండి" అని కోరారు. శాసనమండలిలో అవకాశం లభిస్తే నిరుద్యోగుల సమస్యలు, విద్యారంగ సంస్కరణలు, యువతకు ఉపాధి అవకాశాలు, జర్నలిస్టుల ఆర్థిక భద్రత, సామాన్యుల హక్కులపై నిరంతరం గళం విప్పుతానని హామీ ఇచ్చారు.

***పట్టభద్రులు ఆలోచించాల్సిన అంశాలు ఇవే!***

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ముందు పట్టభద్రులు కొన్ని కీలక అంశాలను ఆలోచించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువతకు ఉపాధి అవకాశాలు అందుతున్నాయా? ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య లభిస్తోందా? నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా? జర్నలిస్టులకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారా? పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే నాయకత్వం అవసరమా? అనే ప్రశ్నలను ప్రతి ఓటరు తనకు తాను వేసుకోవాలన్నారు. ఎన్నికలు అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదని, మన భవిష్యత్తును నిర్ణయించే నాయకుడిని ఎన్నుకోవడమని పేర్కొన్నారు. అభ్యర్థుల హామీలను, ఆలోచనలను, ప్రజా సమస్యలపై వారి నిబద్ధతను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన షాద్‌నగర్ ఇన్‌చార్జి సీమల రమేష్, పార్టీ ఇన్‌చార్జి రగన్న, మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు రసియా బేగం, యువజన విభాగం అధ్యక్షుడు ఇమాం, టౌన్ ప్రెసిడెంట్ అంజన, మండల అధ్యక్షుడు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి సీతక్క**





రంగారెడ్డి జిల్లా బ్యూరో చీఫ్, నవంబర్ 22, (విజన్ ఆంధ్ర ) : మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మహేశ్వరం మండలంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క, యం ఎల్ సి ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కొత్తగా మంజూరైన పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ఫేజ్-1 రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్త పింఛన్ల మంజూరు కోసం ప్రభుత్వం దాదాపు రెండు నెలల పాటు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించిందని, పలుమార్లు గడువు పొడిగించిందని తెలిపారు. మొదట సుమారు 4.50 లక్షల దరఖాస్తులు రాగా, అనంతరం మరో 13 వేల మందిని అదనంగా గుర్తించామని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, భర్త లేని మహిళలతో పాటు ఎయిడ్స్, డయాలసిస్, బోధకాలు, తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.75 లక్షలకు పైగా కొత్త పింఛన్ల మొత్తాన్ని ఈ నెల 26వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్ల

# ఒకే బస్సు.. రెండు రకాల దందా! విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**- మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ విద్యాసంస్థ బరితెగింపు**
**- స్కూల్ బస్సుల్లోనే ఇంటర్ విద్యార్థుల తరలింపు..**
**- పరిమితికి మించి కుక్కి ప్రయాణం**
**- ఫిర్యాదు చేసేందుకు వెళితే డిటిఓ పీఏ అడ్డంకులు..**
**- ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?**







మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 21 విజన్ ఆంధ్ర మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యావ్యాపారం శ్రుతిమించుతోంది. నిబంధనలను తుంగలో తొక్కుతూ ఓ ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. ఒకే యాజమాన్యానికి చెందిన పాఠశాల బస్సులనే ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థుల తరలింపుకు ఉపయోగిస్తూ అక్రమాలకు పాల్పడుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల విద్యార్థులను ఇళ్లకు చేరవేసిన వెంటనే, అవే బస్సులను కళాశాల ముందు నిలిపి ఇంటర్ విద్యార్థులను పరిమితికి మించి గొర్రెల మందలా కుక్కి ప్రమాదకర రీతిలో గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు.

**మోటార్ వెహికల్ యాక్ట్ (వీఎాా) నిబంధనలకు తూట్లు:**

రవాణా శాఖ నిబంధనల ప్రకారం పాఠశాల బస్సుల వినియోగంపై కఠిన ఆంక్షలు ఉన్నాయి. కానీ మంచిర్యాలలోని సదరు యాజమాన్యం వీటిని ఏమాత్రం ఖాతరు చేయడం లేదు:




**నిబంధనలకు విరుద్ధంగా వినియోగం:**

పాఠశాల పిల్లల కోసం రిజిస్ట్రేషన్ అయిన బస్సులను ఇతర అవసరాలకు (కళాశాల విద్యార్థులకు) వాడటం మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం నేరం. పన్ను ఎగవేతతో పాటు నిబంధనల ఉల్లంఘన కిందకు ఇది వస్తుంది. ఓవర్ లోడింగ్ (పరిమితికి మించి ప్రయాణం): బస్సు సీటింగ్ సామర్థ్యానికి మించి ఇంటర్ విద్యార్థులను నిలబెట్టి, ఫుట్ బోర్డులపై వేలాడుతూ ప్రయాణించేలా చేస్తున్నారు. ఏదైనా చిన్న అవాంఛనీయ సంఘటన జరిగితే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది.

**ఫిట్‌నెస్, వేగ నియంత్రణ కరువు:**

విరామం లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు స్కూల్, కాలేజీ ట్రిప్పులు తిప్పడం వల్ల బస్సుల కండిషన్ దెబ్బతింటోంది. డ్రైవర్లపై కూడా పని ఒత్తిడి పెరిగి అతివేగంతో నడుపుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

**డి టి ఓ కార్యాలయంలో పీఏల పెత్తనం.. అధికారిని కలవనివ్వరా?**

ఇంతటి తీవ్రమైన సమస్యపై, విద్యార్థుల భద్రతకు పొంచి ఉన్న ముప్పుపై ఫిర్యాదు చేసేందుకు మంచిర్యాల డిటిఓ అధికారిని కలవడానికి వెళితే కార్యాలయ సిబ్బంది, ముఖ్యంగా పీఏ అనుమతి ఇవ్వడం లేదనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు, సామాజిక కార్యకర్తలు లేదా మీడియా ప్రతినిధులు క్షేత్రస్థాయి సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే కనీసం లోపలికి కూడా అనుమతించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. యాజమాన్యాలతో లోపాయికారీ ఒప్పందాల వల్లే అధికారిని కలవకుండా అడ్డుకుంటున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**

అధికారిని కలిసి విన్నవించుకునే పరిస్థితి లేకపోతే సామాన్యులు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలి? కళ్లముందే నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా పట్టించుకోని యంత్రాంగం తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ రేపు ఆ బస్సులకు ఏదైనా ప్రమాదం జరిగి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే దానికి పూర్తి బాధ్యత ఎవరు వహిస్తారో మంచిర్యాల డి టి ఓ సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, రవాణా శాఖ కమిషనర్ స్పందించి మంచిర్యాలలోని సదరు ప్రైవేట్ విద్యాసంస్థ బస్సులను తక్షణమే సీజ్ చేయాలని, ఫిర్యాదుదారులను అడ్డుకుంటున్న డిటిఓ కార్యాలయ సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాణరక్షణే పరమావధిగా ఖాకీ కదలిక..!!

**- ఒకవైపు గ్యాస్ లీకేజీపై పోరు**
**- మరోవైపు గుండె చప్పుడుకు ఊపిరి**
**- ఖాకీ వెనుక మానవత్వం.. ప్రజలకు ప్రాణభరోసా**

*రామగుండంలో ఒకే రోజు రెండు విభిన్న 'జీవన్మరణ' విన్యాసాలు పారిశ్రామిక భద్రతకు మాక్ డ్రిల్.. ఆపదలో ఆదుకునేందుకు సీపీఆర్ శిక్షణ స్వయంగా రంగంలోకి దిగి ఆదర్శంగా నిలిచిన సీపీ అంబర్ కిషోర్ ఝూపై "విజన్ ఆంధ్ర" వార్తా కథనం*








పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 21 (విజన్ ఆంధ్ర): మన కళ్లముందే ఓ ప్రాణం విలవిలలాడుతుంటే.. ఏం చేయాలో తెలియక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోవడం కంటే పెద్ద విషాదం మరొకటి ఉండదు. ఆపద ఎప్పుడు, ఏ రూపంలో ముంచుకొస్తుందో ఎవరికీ తెలియదు. కానీ, ఆ ఆపదను ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉన్నామా? ఒక నిండు ప్రాణాన్ని కాపాడే శక్తి మన చేతుల్లో ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ప్రజల ప్రాణాలే తమకు సర్వస్వమని నిరూపిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ శనివారం ఒక అద్భుతమైన, హృదయాన్ని హత్తుకునే కార్యక్రమానికి వేదికైంది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సారథ్యంలో ఒకే రోజు రెండు విభిన్న కోణాల్లో 'ప్రాణరక్షణ' యజ్ఞం జరిగింది.

***1. విష వాయువుపై సమరశంఖం.. ఎన్టీపీసీ ఆర్ఎఫ్‌సీఎల్‌లో మాక్ డ్రిల్!***

పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి. పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీకైతే పరిస్థితి ఏంటి? ఆ విషవాయువు బారి నుండి కార్మికులను, ప్రజలను ఎలా రక్షించాలి? అనే అంశంపై ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్టీపీసీ, సింగరేణి రెస్క్యూ బృందాలు సంయుక్తంగా భారీ మాక్ డ్రిల్ నిర్వహించాయి. ఈ ఆపరేషన్‌ను సీపీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా పర్యవేక్షించారు. సైరన్ మోగిన క్షణం నుంచి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే వరకు ప్రతి అడుగును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రమాదం జరిగినప్పుడు తడబడితే ప్రాణ, ఆస్తి నష్టం తప్పదు. అన్ని విభాగాలు సమన్వయంతో, మెరుపు వేగంతో స్పందించినప్పుడే మృత్యుంజయులుగా నిలవగలం. లోపాలను ముందే గుర్తించి సరిదిద్దుకోవడానికే ఈ మాక్ డ్రిల్స్" అని స్పష్టం చేశారు.

***2. ఆగిపోతున్న గుండెకు 'చేయూత'.. 1000 మందితో మెగా సీపీఆర్ శిక్షణ!***

ఒకవైపు పారిశ్రామిక ప్రమాదాలపై అప్రమత్తం చేస్తూనే, మరోవైపు సామాన్యుడి గుండె ఆగిపోకుండా కాపాడే మహా యజ్ఞానికి సీపీ శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా రామగుండంలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) వేదికగా గుడ్ విల్ ఫౌండేషన్ తెలంగాణ సహకారంతో సుమారు 1,000 మంది విద్యార్థులు, వైద్య విద్యార్థులు, పోలీస్ సిబ్బందికి 'సీపీఆర్' (హృదయ-శ్వాస పునరుద్ధరణ)పై మెగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శివరంజని సంతోష్ అత్యంత సులభంగా అర్థమయ్యేలా సీపీఆర్ మెళకువలను వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా కేవలం ప్రసంగానికే పరిమితం కాలేదు. డమ్మీపై స్వయంగా మోకాళ్లపై కూర్చుని, విద్యార్థులు, పోలీసులతో కలిసి సీపీఆర్ చేస్తూ అందరిలో స్ఫూర్తి నింపారు.

***సీపీ హృదయ స్పందన!***

"ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు అంబులెన్స్ వచ్చేలోపు ఆ కొన్ని నిమిషాలు అత్యంత కీలకం. ఆ సమయంలో మనం చేసే సీపీఆర్ ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుంది. ఒక కుటుంబానికి పెద్దదిక్కును కాపాడుతుంది. ఇది కేవలం ఉద్యోగ ధర్మం కాదు.. సాటి మనిషికి మనం ఇచ్చే పునర్జన్మ. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి" అని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్, సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ దయాల్ సింగ్, జిజిహెచ్ సూపర్‌ఇంటెండెంట్ డాక్టర్ హిమబిందు, వన్‌టౌన్ సీఐ లింగమూర్తి, ఆర్ఐ శేఖర్, ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్ పాల్గొన్నారు.


***ఆపదలో ఆపన్నహస్తం.. ఖాకీ!***

ఖాకీ అంటే కేవలం శాంతిభద్రతలే కాదు.. ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడని రామగుండం పోలీసులు మరోసారి చాటిచెప్పారు. ఒకే రోజు వేయి చేతులకు ప్రాణం పోసే విద్యను నేర్పించి, విషవాయువుల నుంచి రక్షించే కవచాన్ని సిద్ధం చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# అవినీతి అష్టదిగ్బంధనం..!!

**- మారని వ్యవస్థ.. ఆగని లంచాల పర్వం**
**- లంచాల రాజ్యం.. ప్రజల గుండెల్లో గాయం**
**- శాఖ ఏదైనా.. లంచమే ప్రధానమా?**
**- హక్కు అడిగితే లంచం.. న్యాయం అడిగితే నిరీక్షణ**
**- ఏసీబీ దాడులు షాక్.. అవినీతికి మాత్రం బ్రేక్ లేదా?**
**- లంచం తీసుకుంటే పట్టుబడతారు..**
**- పట్టుబడితే మళ్లీ విధుల్లోకి వస్తారా?**




హైదరాబాద్ ( ఎడిటోరియల్ అండ్ ఒపీనియన్ డెస్క్), నవంబర్ 21: ప్రజాసేవ అనే ముసుగులో అవినీతి తిమింగలాలు రెచ్చిపోతున్నాయి. రెవెన్యూ మొదలుకొని పోలీస్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మైనింగ్.. ఇలా దాదాపు 33 ప్రభుత్వ శాఖల్లో నిత్యం ఎక్కడో ఒకచోట అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడుల్లో అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతూనే ఉన్నారు. అయినా సరే, ప్రభుత్వ యంత్రాంగంలో భయం ఎందుకు కలగడం లేదు? ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టే ఈ 'లంచావతారం' ఎందుకు అంతం కావడం లేదు?

ఒక సామాన్యుడు తన సొంత భూమి పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాలన్నా, ఇంటి అనుమతుల కోసం మున్సిపాలిటీ గడప తొక్కాలన్నా, ఆఖరికి న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కాలన్నా 'చేయి తడపనిదే' ఫైలు కదలని దుస్థితి నేడు నెలకొంది. నిజాయితీగా పన్నులు కట్టే సగటు పౌరుడు, తన హక్కుగా అందాల్సిన సేవల కోసం కూడా అధికారుల ముందు చేతులు కట్టుకుని నిలబడాల్సి వస్తోంది.

**వ్యవస్థ ఎందుకు ఇలా తయారైంది? విశ్లేషకుల అభిప్రాయం ఏమిటి?**

పరిపాలనా నిపుణులు, సామాజిక విశ్లేషకులు మరియు అవినీతి నిరోధక రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ దుస్థితికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి:

**విలాసవంతమైన జీవనశైలి - అత్యాశ:**

మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా కొందరు ఉద్యోగుల్లో పెరిగిన విలాసవంతమైన జీవనశైలి, తక్కువ కాలంలో కోట్లు సంపాదించాలనే అత్యాశ వారిని అవినీతి ఊబిలోకి నెడుతోంది. రాజకీయ జోక్యం – పోస్టింగ్‌ల దందా:లి కీలకమైన స్థానాల్లో పోస్టింగ్‌లు పొందడానికి భారీగా ముడుపులు చెల్లించాల్సి రావడం వల్ల, ఆ మొత్తాన్ని తిరిగి సంపాదించుకోవడానికి అధికారులు లంచాల బాట పడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**సామాన్యుడి నిస్సహాయత:**

తమ పని త్వరగా అయిపోవాలనే ఉద్దేశంతో ప్రజలు కూడా అనివార్యంగా లంచాలు ఇవ్వడానికి సిద్ధపడటం అవినీతిపరులకు వరంగా మారుతోంది.

**ప్రభుత్వాలు మారినా ఎందుకు అరికట్టలేకపోతున్నారు?**

ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ "అవినీతి రహిత పాలన" అందిస్తామని హామీ ఇస్తుంది. కానీ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలో పూర్తిస్థాయి ప్రక్షాళన జరగడం లేదని పౌర హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. పరిపాలనలో పారదర్శకత లోపించడం, పైళ్ల క్లియరెన్స్‌కు నిర్దిష్ట కాలపరిమితి లేకపోవడం అధికారులకు అవకాశంగా మారుతోంది. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కొన్ని చోట్ల వ్యవస్థీకృతమైన అవినీతి గొలుసుకట్టు ఉండటం వల్ల, ఏ ప్రభుత్వం వచ్చినా ఆ వ్యవస్థను పూర్తిగా బద్దలు కొట్టడం సవాలుగా మారుతోంది.

**పట్టుబడిన వారిని శాశ్వతంగా ఎందుకు తొలగించడం లేదు?**

ఏసీబీ దాడుల్లో కోట్ల రూపాయల అక్రమ ఆస్తులతో, లంచం తీసుకుంటూ సాక్ష్యాధారాలతో దొరికిన అధికారులు సైతం కొద్ది నెలల సస్పెన్షన్ తర్వాత మళ్లీ విధుల్లోకి రావడం ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. దీనిపై న్యాయ నిపుణులు మరియు పరిపాలనా వర్గాలు స్పష్టమైన కారణాలను వివరిస్తున్నాయి:

**రాజ్యాంగపరమైన రక్షణ:**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగులను సరైన విచారణ లేకుండా నేరుగా ఉద్యోగం నుండి తొలగించే అధికారం లేదు. వారికి తమ వాదన వినిపించుకునే అవకాశం కల్పించాలి.

**విచారణలో జాప్యం:**

ఏసీబీ కేసులు నమోదైన తర్వాత, ప్రాసిక్యూషన్ అనుమతులు లభించడానికి, కోర్టుల్లో విచారణ పూర్తి కావడానికి ఏళ్ల తరబడి సమయం పడుతోంది. సాక్షులు విచారణ సమయానికి అందుబాటులో లేకపోవడం లేదా సాంకేతిక లోపాల వల్ల చాలా కేసులు వీగిపోతున్నాయి.

శాఖాపరమైన చర్యల్లో ఉదాసీనత:లి క్రిమినల్ కేసులతో సంబంధం లేకుండా శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, కొన్నిసార్లు అధికారుల మధ్య ఉండే పరస్పర సహకారం వల్ల చర్యలు నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి.

**ముగింపు దిశగా ఆలోచన...!**

చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా, వాటిని అమలు చేసే చిత్తశుద్ధి లేనప్పుడు ఫలితం శూన్యం. మానవ ప్రమేయం లేని పూర్తిస్థాయి డిజిటల్ సేవలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వర శిక్షలు, మరియు అక్రమ ఆస్తుల జప్తు వంటి కఠిన నిర్ణయాలు అమలైనప్పుడే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. అప్పటివరకు సామాన్యుడి కన్నీటి కథ ఇలాగే కొనసాగుతూ ఉంటుంది.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# సిద్ధిపేట జిల్లాకు 'సురక్షిత్' గుర్తింపు

**- హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, నియంత్రణలో మరో ముందడుగు**



జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (TGSACS) మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న లిమిటెడ్ ఇంటెన్సిఫికేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష (MAS) కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లా 'సురక్షిత్' హోదాను సాధించింది.ఈ సందర్భంగా, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ కె. విద్యాసాగర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, TGSACS జాయింట్ డైరెక్టర్ (CST) డాక్టర్ అనురాధ తన్నీరు మరియు వారి బృందం సిద్ధిపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి గారిని ఘనంగా సత్కరించి, జిల్లా సాధించిన 'సురక్షిత్' గుర్తింపుపై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ తన్నీరు మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణలో సిద్ధిపేట జిల్లా సాధించిన ఈ గుర్తింపు సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ప్రోగ్రామ్ అధికారులు, ICTC సిబ్బంది, ART సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు (NGOs), కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ (CSC) సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ మైలురాయిని సాధించడం సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నవంబర్ నెలకు సంబంధించిన హెచ్ఐవీ నివారణ కార్యక్రమాల పురోగతి, 95-95-95 లక్ష్యాల సాధన, చికిత్సకు దూరమైన (LFU) కేసులను తిరిగి గుర్తించి చికిత్సలోకి తీసుకురావడం, వైరల్ లోడ్ పరీక్షల నిర్వహణ, 95-95-95 లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న అంతరాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణలో ప్రస్తుత లక్ష్యాలకే పరిమితం కాకుండా, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి 100-100-100 లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స మరియు వైరల్ లోడ్ నియంత్రణ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (A&L) డాక్టర్ నిర్మలా రెడ్డి, సిద్ధిపేట ART వైద్యాధికారి డాక్టర్ నాగార్జున, జిల్లా ఆసుపత్రి డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ మధుబాబు, సహాయోగి అశోక్, ART కౌన్సిలర్, ICTC కౌన్సిలర్లు, TI NGO ప్రతినిధులు, జూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖలో అశాస్త్రీయ బీట్ మెకనైజేషన్‌ను వెంటనే నిలిపివేయాలి.

పోస్టల్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఏ శ్రావణ కుమార్.

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): నవంబర్ 21

తపాలా శాఖ లో అశాస్త్రీయ టార్గెట్స్ వెంటనే ఆపివేయాలని. గ్రామీణ డాక్ సేవకులను 8వ వేతన సంఘంలో చేర్చాలని.

తపాలా శాఖలో అమలు చేస్తున్న బీట్ మెకనైజేషన్, అశాస్త్రీయ టార్గెట్లను వెంటనే నిలిపివేయాలని, గ్రామీణ డాక్ సేవకులను (GDS) 8వ కేంద్ర వేతన సంఘం పరిధిలోకి తీసుకురావాలని పోస్టల్ కోర్డినేషన్ సర్కిల్ కన్వీనర్ ఏ శ్రావణ కుమార్. పోస్టు మెన్ యంటిఎస్ సర్కిల్ కార్యదర్శి మధుసూదన్ .సహాయ కార్యదర్శి మహిముద్ .ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సర్కిల్ అధ్యక్షుడు శంకరయ్య డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశ ఎన్ ఎఫ్ పి ఇ డివిజన్ అధ్యక్షుడు షరీఫ్ పోస్ట్ మేన్ గ్రూప్ డి అధ్యక్షుడు పి రవీందర్ ఏఐజిడిఎస్ డివిజన్ కార్యదర్శి ఆర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్




నాయకులు మాట్లాడుతూ, గ్రామాల మధ్య దూరం, భౌగోళిక పరిస్థితులు, రవాణా సౌకర్యం, ఐపిపిబి, పిఎల్ఐ. ఆర్ పిఎల్ఐ, సేవింగ్స్, ఆధార్ వంటి అదనపు పనిభారాన్ని పరిగణనలోకి తీసుకోకుండా బీట్లను కుదించడం, టార్గెట్లు విధించడం వల్ల జిడిస్ ఉద్యోగులపై భరించలేని ఒత్తిడి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కాగితాలపై 4-5 గంటల పని అని చెబుతున్నా, వాస్తవంలో 8 నుంచి 12 గంటలు పని చేయాల్సి వస్తోందని, దానికి తగ్గ వేతనం, అలవెన్సులు లేవని వారు తెలిపారు. బీట్ మెకనైజేషన్ పేరుతో ఏబిపియం పోస్టులు తగ్గిపోయి, ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా సుమారు 2.75 లక్షల మంది GDS ఉద్యోగులు గ్రామీణ ప్రజలకు తపాలా సేవలు అందిస్తున్నా, వారిని ఇప్పటి వరకు ఏ వేతన సంఘం పరిధిలోకి తీసుకురాలేదని, ప్రతిసారీ ప్రత్యేక కమిటీ పేరుతో న్యాయం జరగకుండా చేస్తున్నారని నాయకులు విమర్శించారు.

1. అశాస్త్రీయ బీట్ మెకనైజేషన్‌ను వెంటనే నిలిపివేసి, యూనియన్లతో చర్చించి శాస్త్రీయంగా బీట్లను నిర్ణయించాలి.
2. గ్రామీణ డాక్ సేవకులను 8వ వేతన సంఘంలో చేర్చాలి.
3. +ణూ లకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలి.
4. పెన్షన్, గ్రాట్యుటీ, వైద్య సౌకర్యం కల్పించాలి.
5. పెట్రోల్, ఇంటర్నెట్, సైకిల్ / మోటార్ సైకిల్ అలవెన్సు పెంచాలి.
6. ఐపిపిబి పనిభారాన్ని బీట్ లెక్కలో చేర్చాలి.

డిమాండ్లు నెరవేర్చకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శులు యండి ఖలీల్. తిరుపతయ్య.ముఖ్యనాయకులు సునిత.నఫీస్ బేగం గోవిందు మొగులాజీ సురేష్.రాముడు.శ్రీను. కార్తిక్.శ్రావణకుమార్ . తిరుపతయ్య.రవింద్రనాథ్. నర్సింహ.తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.